www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY

# వెలుతురు

శనివారం 16 నవంబర్ 2024
సంపుటి :06 సంచిక : 167 , పేజీలు : 12 వెల:రూ.5/-
తెలుగు దినపత్రిక
TELANGANA, ANDHRA PRADESH



## సహాయక సంఘాల సభ్యులను పారిశ్రామిక వేత్తలను చేయాలి

◆ ఉప ముఖ్యమంత్రి భట్టి

( రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు. హైదరాబాద్ బ్యూరో, నవంబర్ 15:**
ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని స్వయం సహాయక సంఘాల సభ్యులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. గ్రామీణ మహిళలు ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం అయ్యేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. శుక్రవారం ప్రజాభవన్ లో అధికారులతో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు, స్వయం సహాయక సంఘాలకు ఫెడరేషన్ల ద్వారా రాష్ట్రంలో పెద్ద ఎత్తున సోలార్ పవర్ ఉత్పత్తికి త్వరితగతిన చర్యలు ప్రారంభించాలని ఈ సందర్భంగా భట్టి అధికారులను ఆదేశించారు, అందుకు అవసరమైన స్థలాలను సేకరించి స్వయం సహాయక సంఘాలకు లీజుకు ఇవ్వడం. సోలార్ పవర్ ఉత్పత్తికి అవసరమైన ఆర్థిక నిధులకు గాను బ్యాంకర్లతో సమావేశం మరియు రుణాలు ఇప్పించే ఏర్పాటు అధికారులు చేయాలని భట్టి విక్రమార్క కోరారు.




## మైనర్ భార్యతో లైంగిక సంబంధం అత్యాచారమే

- సమ్మతి వయస్సు 18 ఏళ్లు పైబడి ఉంది
- అలాంటివాటికి రక్షణ చట్టం అంగీకరించదు
- బాంబే హైకోర్టు నాగ్‌పూర్ బెంచ్ సంచలన తీర్పు



**బాంబే, నవంబర్ 15 వెలుతురు:**
ఏకాభిప్రాయంతో మైనర్ భార్యతో సెక్స్ చేసిన అది అత్యాచారంగానే పరిగణించబడుతుందని బాంబే హైకోర్టు తీర్పు చెప్పింది. అలాంటి చర్యలకు సంబంధించిన చట్టపరమైన రక్షణ చట్టం 2 లో..

## ఆదివాసీ మహిళ ముర్మును రాష్ట్రపతిని చేశాం

- గిరిజనులకు అత్యున్నత గౌరవం ఇచ్చిన ఘనత మాదే
- పీఎం జన్‌మన్ యోజన పథకం ఘనత ముర్ముదే
- బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా నివాళి
- బిర్సాముండా పేరిట పోస్టల్ స్టాంపు ఆవిష్కరణ
- ఆదివాసీలను గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశాయన్న మోడీ

**పట్నా,నవంబర్15 వెలుతురు:**
దేశ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఓ ఆదివాసీ మహిళకు తమ ప్రభుత్వం అత్యున్నత రాష్ట్రపతి పదవిని ఇచ్చి గౌరవించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఆదివాసీ బిడ్డ ద్రౌపదీ ముర్మును రాష్ట్రపతిని చేయడం ఎన్డీఏ 2 లో..

## కాంగ్రెస్, బిఆర్ఎస్ రెండూ ఒక్కటే



*మాజీ సిఎం కెసిఆర్ బాటలోనే.. రేవంత్‌రెడ్డి ప్రయాణిస్తున్నారని కిషన్‌రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ ల డిఎన్ఎ ఒక్కటేనని.. రెండు పార్టీలు డ్రామాలు ఆడుతున్నాయని మండిపడ్డారు. మాటలు, విమర్శలతో రాజకీయాలు చేస్తున్న కాంగ్రెస్, బిఆర్ఎస్ లతో తెలంగాణకు ఒరిగిందేమి లేదని కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ రాష్ట్రం ఏటిఎంగా మారిందని ఆరోపించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మరోసారి ఫైరయ్యారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే బస్తీ దావఖానాలు నడుస్తున్నాయని ఆయన చెప్పారు. శుక్రవారం మీడియాతో మాట్లాడిన ఆయన రాష్ట్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు.*

- కాంగ్రెస్ పార్టీకి ఏటిఎంగా తెలంగాణ రాష్ట్రం
- కెసిఆర్ బాటలోనే సిఎం రేవంత్ రెడ్డి
- తిట్ల పురాణంతో తెలంగాణ పరువు తీస్తున్నారు
- పోలీస్ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- చర్చల వ్యవహారం..కలెక్టర్‌పై దాడి వరకు వెళ్లింది
- మూసీ ప్రక్షాళనకు వ్యతిరేకం కాదు...
- పేదల ఇళ్లు కూల్చివేతకే తాము వ్యతిరేకం
- మూసీ పరివాహక ఇళ్లల్లో నేడు బిజెపి నేతల నిద్ర
- రైతులకు బోనస్ ఇస్తామని..బోగస్ చేశారు
- శిల్పకళావేదికలో 21 నుంచి 24 వరకు లోక్ మంథన్
- మీడియా సమావేశంలో బిజెపి నేత, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్,నవంబర్15 వెలుతురు:**
ఆలయాలపై దాడులు జరుగుతుంటే.. ప్రభుత్వం, పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పోలీస్ వ్యవస్థను నిర్వీర్యం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. చర్చల ద్వారా పరిష్కరించాల్సిన వ్యవహారం.. కలెక్టర్ పై దాడి వరకు వెళ్లింది. సిఎం సొంత నియోజకవర్గంలో దాడి జరగడం, రైతుల అరెస్టులు.. అసలు ఏం జరుగుతుందని సర్కార్‌ను నిలదీశారు. రైతులకు బోనస్ ఇస్తామని..బోగస్ చేశారని మండిపడ్డారు. ఇచ్చిన హామీ మేరకు బోనస్ ఇచ్చే సత్తా ఈ సర్కార్ కు లేదన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఏ హామీని నెరవేర్చడం లేదని విమర్శించారు. తెలంగాణలో అభివృద్ధి కుంటుపడిందని.. రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చే పరిస్థితి లేదన్నారు. మూసీ ప్రక్షాళనకు బిజెపి వ్యతిరేకం కాదని.. పేదల ఇండ్లు కూలగొట్టకుండానే ప్రక్షాళన చేయొచ్చని చెప్పారు. తెలంగాణ సమాజాన్ని అవమానించేలా రేవంత్‌రెడ్డి మాటలున్నాయని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చురకలు అంటించారు. పేద ప్రజలకు అన్యాయం 2 లో..

## సమగ్ర సర్వేపై తప్పుడు ప్రచారం చేస్తే సహించం

- సొంత ప్రయోజనాల కోసం కొందరు తప్పుడు ప్రచారాలు
- ఇప్పటికే 30శాతం సర్వే పూర్తి
- విధుల్లో 87వేల ఎన్యుమరేటర్లు



ధాన్యం కొనుగోళ్లలో పారదర్శకత
రైతులకు ఇబ్బంది రాకుండా చర్యలు
మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి 2 లో..

**సిద్దిపేట, నవంబర్ 15 వెలుతురు:**
కొందరు కావాలనే వారి ప్రయోజనాల కోసం సమగ్ర సర్వేపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని అలా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ

## 21కోట్లు విడుదలకు డాక్టర్ మురహరి బుద్దారం కృషి....!

- రేవంత్ రెడ్డి పాలనపై హర్షం వ్యక్తం...!
- ఔట్ సోర్సింగ్ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులు...!
- ఐఎన్టియుసి ఫెడరేషన్ కు ధన్యవాదములు..ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు
- ఔట్ సోర్సింగ్ ఉపాధ్యాయుల ఆనందం వ్యక్తం...!
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపిన డాక్టర్ మురహరి బుద్దారం...!
- విద్యా కమిషనర్ కు ధన్యవాదములు తెలిపిన ఐఎన్టియుసి (ఎఫ్)
- కమీషనర్ ఆదేశాలపై వెల్లువెత్తిన ప్రశంసల వర్షం...!



హైదరాబాద్ వెలుతురు నవంబర్ 15, 2024:
తెలంగాణ రాష్ట్ర గతపాలనలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీవితంతో ఆటలాడుతూ అస్తవ్యస్త నిర్ణయంతో వారి బ్రతులను చిన్నభిన్నం చేస్తూ గల్లీకి ఒక ఏజెన్సీని సృష్టించి కుప్పలు తెప్పలుగా ఏజెన్సీలను వారికి నచ్చిన మెచ్చిన చోట మోట వారికి అప్పజెప్పి నిరుద్యోగుల బ్రతుకులతో ఆటలాడినట్టుగా సుస్పష్టం అవుతుంది. ఎందుకంటే పెద్ద జిల్లా ఉంటే లేదా రెండు చిన్న జిల్లా అయితే ఒక్క ఏజెన్సీని ఏర్పాటు చేసి ప్రభుత్వం నుండి నిధులు సమయానికి సమకూరినా సమకూరక పోయినా ఉద్యోగం చేసే వారికి నెల మొదటి రోజు జీతం పడేలా చేయకుండా మితిమీరిన కమీషన్లు ఇచ్చి ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల కష్టం దోచుకునేలా ఓ దరిద్రపు విధానం అమలు చేయటం జరిగింది. ఇట్టి విషయంపై మోడల్ స్కూల్ ఉద్యోగులు ఐఎన్టియుసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మురహరి బుద్దారం ద్రుష్టికి తీసుకొని రాగ ఈ అంశంపై విద్యా కమీషనర్ నర్సింహా రెడ్డిని కలిసి గత శుక్రవారం తెలియజేయటం జరిగింది. వెంటనే స్పందించిన 2 లో..



## సోయాబీన్‌కు రూ.7000 ఎంఎస్ ప్లస్ బోనస్ ఇస్తాం

- ఉల్లికి సరైన మద్దతు ధర నిర్ణయించేందుకు కమిటీ
- పత్తికి మద్దతు ధర ఇచ్చి రైతులను ఆదుకుంటాం
- మహా రైతులతో వీడియో కాల్‌లో' రాహుల్ గాంధీ


2 లో..

## భూములు లేని నిరుపేదలను రెచ్చగొట్టారు


- బీఆర్ఎస్ నేతల కనుసైగల్లో లగచర్లలో దాడులు
- ఉద్యోగులను భయభ్రాంతలకు గురిచేశారు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆగ్రహం


2 లో..

## చట్టానికి పదును పెడుతున్నాం

- సోషల్ మీడియా ద్వారా సైకోలను తయారు చేశారు
- గడిచిన ఐదేళ్లలో వివిధ కార్పొరేషన్ల ద్వారా వారికి జీతాలు
- ఇలాంటివాళ్లు రాష్ట్రంలో ఉండటానికి వీల్లేదు
- సొంత పార్టీ నేతలపైనా కఠినంగా వ్యవహరిస్తాం
- ఆడ బిడ్డల జోలికొస్తే ఉక్కుపాదంతో అనిచివేస్తాం
- సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు

**అమరావతి, నవంబర్1 వెలుతురు:**
జగన్‌పై మరోసారి విరుచుకుపడ్డారు సీఎం చంద్రబాబు. గడిచిన ఐదేళ్ల సోషల్ మీడియా ద్వారా సైకోలను తయారు చేశారని మండిపడ్డారు. వివిధ కార్పొరేషన్ల ద్వారా వారిని జీతాలు చెల్లించారన్నారు. చివరకు కన్నతల్లిపై పోస్టులు



పెట్టారని దుయ్యబట్టారు. ఇదొక ఆర్గనైజ్డ్ క్రైమ్‌గా వర్ణించారు. వీరు మనుషులా.. జంతువులా? అంటూ ప్రశ్నించారు. సొంత పార్టీ నేతలపైనా కఠినంగా వ్యవహరిస్తామని సభ వేదికగా చెప్పారు. చట్టానికి పదును పెడతామన్నారు. ఇలాంటివాళ్లు రాష్ట్రంలో ఉండటానికి వీల్లేదన్నారు. ఆడ బిడ్డల జోలికొచ్చినవారిని ఉక్కుపాదంతో వారిని అణిచివేస్తామన్నారు. ఒక్క ఛాన్స్ అంటూ రాష్ట్రాన్ని జగన్ ప్రభుత్వం సర్వనాశనం చేసిందన్నారు సీఎం చంద్రబాబు. అప్పటి ప్రభుత్వ జీవోలు, కాగ్ రిపోర్టులు సైతం బయట పెట్టలేదన్నారు. సింపుల్‌గా చెప్పాలంటే విభజన కంటే.. ఐదేళ్లలో నాశనం చేసిందే ఎక్కువన్నారు. 2 లో.. శాసనసభలో బడ్జెట్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు

## బీఆర్ఎస్ కార్యకర్తలపై కక్షసాధింపు

- కాంగ్రెస్ కార్యకర్తలను వదిలేసి బీఆర్ఎస్ నాయకులనే జైల్లో వేశారు
- విలువైన భూములను వడ్డీపావుసేరులో గుంజేసుకునే ప్రభుత్వం
- లగచర్ల రైతన్నలతో కేటీఆర్ ములాఖత్
- మామీద కోపంతో పేదలకు నష్టం చేయొద్దు
- రైతులను జైళ్ల నుంచి విడుదల చేయాలి
- రేవంత్‌కు తప్పకుండా పేదోడి ఉసురు తగులుతుంది : కేటీఆర్

7 లో..



**సంగారెడ్డి, నవంబర్ 15 వెలుతురు:**
కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ కార్యకర్తలపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతుందని కావాలనే జైల్లో పెడుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. లగచర్లలో అధికారులపై దాడికి పాల్పడ్డ వారిలో కాంగ్రెస్ కార్యకర్తలు

## వారిది ఔరంగజేబ్ ఫ్యాన్స్ క్లబ్

- మహారాష్ట్ర ప్రచారంలో అమిత్ షా విమర్శలు
- హెలికాప్టర్‌ను తనిఖీ చేసిన ఎన్నికల అధికారులు


2 లో..

(మొదటి పేజీ తరువాయి..)

# 9కోట్లు విడుదలకు డాక్టర్ మురహరి బుద్దారం కృషి ....!

కమీషనర్ సీఎం రేవంత్ రెడ్డి విద్య అంశంపై చాలా సీరియస్ గా పనిచేస్తున్నారు. ఈ ప్రభుత్వం మాకు అడ్వాన్స్ గానే నిధులు సమకూర్చింది. ఎక్కడ లోపం ఉందో తెలుసుకుంటానని వెంటనే కొందరు జిల్లాల కలెక్టర్ లతో మాట్లాడి గత ఆరు నుండి ఎనిమిది నెలలుగా వీరికి జీతాలు ఇవ్వకపోతే ఎలా పనిచేస్తారు. ఎక్కడ లోపంఉంది రెండు రోజుల్లో క్లియర్ చేయాలని ఆదేశించారు. ఆ తదుపరి గత సోమ మంగళవారంలలో తొమ్మిది కోట్ల రూపాయలు ఈ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ఖాతాల్లో జమ కావటంతో వారు సీఎం రేవంత్ రెడ్డి కి, కమీషనర్ నరసింహ రెడ్డి కి, ఐఎన్టియుసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మురహరి బుద్దారం కి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆంజనేయులు, మాజీ అధ్యక్షులు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, అదేవిధంగా ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజు, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## సోయాబీన్‌కు రూ.7000 ఎంఎస్ ప్లస్ బోనస్ ఇస్తాం

న్యూఢిల్లీ, నవంబర్ 15 : మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ దూసుకుపోతుంది. అన్ని వర్గాల వారికి ఉపయోగపడేలా పథకాలు రచిస్తూ ముందుకు వెళుతోంది. ఆ పార్టీ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ సైతం మహారాష్ట్ర ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలో రాహుల్ గాంధీ మహారాష్ట్ర రైతులతో వీడియో కాల్ మాట్లాడారు. ఈ సందర్భంగా రైతులు తమ బాధలను రాహుల్ గాంధీకి చెప్పుకుని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో రాహుల్ ఎన్నికల్లో గెలిపిస్తే పలు హామీలు అమలు చేస్తామని వారికి చెప్పారు. వచ్చే డబ్బులతో తమ బిడ్డలను ఏం చదివిస్తామో.. ఏం తిండి పెడతామో అర్థం కావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో మహారాష్ట్ర రైతుల కోసం మహావికాస్ అఘాడీ కూటమి చారిత్రాత్మక అడుగులు వేస్తామని హామీ ఇచ్చారు. సోయాబీన్ కు క్వింటాలుకు రూ.7000 ఎంఎస్ ప్లస్ బోనస్ ఇస్తామని చెప్పారు. ఉల్లికి కూడా సరైన మద్దతు ధర నిర్ణయించేందుకు కమిటీ వేస్తామని హామీ ఇచ్చారు. అదే విధంగా పత్తికి కూడా మద్దతు ధర ఇచ్చి ఆ రైతులను సైతం ఆదుకుంటామని చెప్పారు. గత మూడు ఎన్నికలలో సోయాబీన్ కు రూ.6వేల రూపాయలు ఎంఎస్పీ ఇస్తామని బీజేపీ వాగ్దానం చేసిందని చెప్పారు. కానీ నేటికీ రైతులు తమ రక్తం, చెమటతో పండించిన సోయాబీన్ కు రూ.3వేల నుండి రూ.4వేల రూపాయలకు అమ్ముతున్నారని చెప్పారు.

## భూములు లేని నిరుపేదలను రెచ్చగొట్టారు

భైంసా, నవంబర్ 15 : నిర్మల్ జిల్లా భైంసాలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నేతల కనుసైగల్లో వారి స్వార్థం కోసం నిస్వార్థంతో పనిచేసే ఉద్యోగులను భయభ్రాంతలకు గురిచేశారని మండిపడ్డారు. వారి ఫోన్లో ఏమాట్లాడారో చూసామని, భూములు లేని నిరుపేదలను రెచ్చగొట్టారు.. కలెక్టర్‌ను చంపాలని రెచ్చగొట్టారని ఆయన ఆరోపించారు. పింక్ కలర్ అసలు నాయకుల పాత్ర ఉందో దాన్నంతా ప్రభుత్వం ఎక్స్ రే తీసినట్ట అంతా బయకు తీస్తదని ఆయన అన్నారు. తప్పు చేసిన వారిని వదిలిపెట్టదని, గత ప్రభుత్వ నాయకుల్లా కాదు.. ప్రతి పేదవాడికి ఇళ్లు ఇవ్వాలనేది మా ప్రభుత్వ చిత్తశుద్ధి అని ఆయన అన్నారు.సగం కట్టి వదిలేసిన ఇండ్లపై రివ్యూ చేస్తామని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి తీరుతామన్నారు మంత్రి పొంగులేటి. జనవరి నెల నుంచి తెల్ల రేషన్ కార్డు ఉన్న వారికి సన్న బియ్యం అందిస్తామని, రాష్ట్ర వ్యాప్తంగా రైతు పండించిన ప్రతీ గింజ కొంటామన్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. అంతేకాకుండా.. రైతుల కోసం అని కల్లాల బాట, మరో బాట అంటూ ఎవ్వరు పాదయాత్ర చేసి మోకాళ్లు అరగగొట్టుకోవాల్సిన పనిలేదని, డిసెంబర్ లోపు పక్కగా మిగిలిన రైతులకు రుణ మాఫీ చేస్తామని మంత్రి పోగులేటి హామీ ఇచ్చారు. మిగిలిన 13 వేల కోట్లు చెల్లిస్తామని, త్వరలో రైతు భరోసా ఒక కిస్తి చెల్లిస్తామని మంత్రి పొంగులేటి వెల్లడించారు.

## వారిది ఔరంగజేబ్ ఫ్యాన్స్ క్లబ్




ముంబై,నవంబర్15 :
మహారాష్ట్రలోని మహా వికాస్ అఘాడి(ఎంవిఏ)ని 'ఔరంగ్ జేబ్ ఫ్యాన్ క్లబ్' అని కేంద్ర మంత్రి అమిత్ షా వ్యాఖ్యానించారు. అంతేకాక వీర్ సావర్కర్, శివసేన వ్యవస్థాపకుడు బాల్ థాకరేను దమ్ముంటే ప్రశంసించాలని రాహుల్ గాంధీకి సవాలు విసిరారు. 'ఉద్ధవ్ గారు, ఒకవేళ మీకు దమ్ముంటే వీర్ సావర్కర్, బాలాసాహెబ్ మీద రెండు మంచి మాటలు రాహులు గాంధీతో అనిపించండి' అన్నారు. మహారాష్ట్రలోని హింగోలిలో జరిగిన ర్యాలీలో ఆయన ప్రసంగిస్తూ ఈ విషయం చెప్పారు. నవంబర్ 20 మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరగడానికి ముందు ఆయన ఈ విషయం చెప్పారు.'రాహుల్ బాబా కాంగ్రెస్ పార్టీ కశ్మీర్ లో 370 ఆర్టికల్ తిరిగి తీసుకొస్తామని తీర్మానం చేసింది. జాగ్రత్తగా విను, నువ్వే కాదు?నీ నాలుగో తరం కూడా తీసుకురాలేదని షా తెలిపారు. ఇదిలావుంటే మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలవేళ.. ప్రచారంలో పాల్గొనే నేతల బ్యాగులు, హెలికాప్టర్లలో తనిఖీల పరంపర కొనసాగుతోంది. తాజాగా హింగోలి అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రచారం కోసం వచ్చిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా హెలికాప్టర్‌ను అధికారులు తనిఖీ చేశారు. ఈ విషయాన్ని స్వయంగా వెల్లడించిన ఆయన.. ఇందుకు సంబంధించిన వీడియోను ఎక్స్‌లో పోస్టు చేశారు. 'ఎన్నికల ప్రచారం కోసం ఇక్కడకు వచ్చిన క్రమంలో నా హెలికాప్టర్‌ను అధికారులు తనిఖీ చేశారు. నిష్పక్షపాత, ఆరోగ్యకరమైన ఎన్నికల వ్యవస్థను భాజపా విశ్వసిస్తోంది. ఇందుకు మనమంతా సహకరించాలి. ప్రపంచంలో శక్తిమంతమైన ప్రజాస్వామ్య వ్యవస్థగా భారత్‌ను కొనసాగించడంలో మన బాధ్యతలను నిర్వర్తించాలి' అని అమిత్ షా పేర్కొన్నారు. మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రే బ్యాగులను ఎన్నికల అధికారులు పలుమార్లు తనిఖీ చేయడం ఇటీవల చర్చనీయాంశమైంది. విపక్ష నేతలను లక్ష్యంగా చేసుకున్నారంటూ ఎన్నికల అధికారుల తీరుపై ఆయన విమర్శలు గుప్పించారు. దాంతో ఇది సాధారణ పక్రియే అంటూ ఈసీ కూడా క్లారిటీ ఇచ్చింది. అప్పటి నుంచి బ్యాగులు, హెలికాప్టర్ల తనిఖీల పరంపర కొనసాగుతోంది. ఈ క్రమంలోనే ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందే, డిప్యూటీ సీఎం అజిత్ పవార్, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే బ్యాగులను అధికారులు తనిఖీ చేశారు. మహారాష్ట్రలో నవంబర్ 20న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.

# మైనర్ భార్యతో లైంగిక సంబంధం అత్యాచారమే

(మొదటి పేజీ తరువాయి..)

అంగీకరించదని చెప్పింది. తన భార్యపై అత్యాచారం చేసిన వ్యక్తికి 10 ఏళ్ల శిక్షను సమర్థిస్తూ బాంబే హైకోర్ట్ నాగ్‌పూర్ బెంచ్ వ్యాఖ్యానించింది. సమ్మతి వయస్సు 18 ఏళ్లు పైబడి ఉందని పేర్కొంటూ, న్యాయమూర్తి జివి సనప్‌తో కూడిన ధర్మాసనం ఇలా వ్యాఖ్యానించింది. 18 ఏళ్ల కన్నా తక్కువ వయసు ఉన్న అమ్మాయితో లైంగిక సంబంధం పెట్టుకోవడం అత్యాచారంగా పరిగణించాల్సిందే అని, ఆమెని వివాహం చేసుకున్నా, లేకున్నా సంబంధం లేదని చెప్పింది. భార్య లేదా భార్యగా చెప్పబడుతున్న అమ్మాయి వయసు 18 ఏళ్ల కంటే తక్కువ ఉన్నప్పుడు భార్యతో ఏకాభిప్రాయ శృంగారం చేశామంటే రక్షణ చట్టాలు అందుబాటులో ఉండవని హైకోర్టు నొక్కి చెప్పింది. కింది కోర్టు విధించిన 10 ఏళ్ల శిక్షను హైకోర్టు సమర్థించింది. కేసు వివరాల ప్రకారం.. వ్యక్తి బలవంతంగా లైంగిక సంబంధం పెట్టుకున్నాడు, ఫలితంగా బాలిక గర్భం దాల్చింది. అయితే, వీరిద్దరి వివాహ సంబంధం చెడిపోవడంతో భార్య సదరు వ్యక్తిపై ఫిర్యాదు చేసింది. వారిద్దరి మధ్య పెళ్లి జరిగినప్పటికీ.. ఆ వ్యక్తి ఆమె సమ్మతికి వ్యతిరేకంగా లైంగిక సంబంధం పెట్టుకున్నాడని బాధితురాలు చేసిన ఆరోపణల్ని దృష్టిలో పెట్టుకున్న కోర్టు, అది అత్యాచారం అని పేర్కొంది. ప్రస్తుతం బాధితురాలు మహారాష్ట్ర వార్ధాలో ఆమె తండ్రి, సోదరీమణులు, అమ్మమ్మతో కలిసి నివసిస్తోంది. బాధితురాలు ఈ పరిణామం నుంచి బయటకు వచ్చే సమయానికి ఆమెకు 3-4 ఏళ్లు నిందితుడైన వ్యక్తితో శృంగార సంబంధం ఉంది.కుటుంబ పరిస్థితుల కారణంగా సమీపం పట్టణానికి వలస వచ్చిన అమ్మాయిని, నిందితుడు అనుసరించాడు. ఆమెని పికప్ డ్రాప్ చేసేవాడు. చివరకు ఆమెను లైగింకంగా వాడుకున్నాడు. ఫలితంగా ఆమె గర్భం దాల్చింది. మొదట్లో నిందితుడు అమ్మాయిని పెళ్లి చేసుకుంటానని హామీ ఇచ్చాడు. నిందితుడు తన ఇరుగుపొరుగు సమక్షంలో అద్దె ఇంటిలో ఆమెకు శ్రీమంతం చేశాడు. ఆ తర్వాత నుంచి అమ్మాయిపై శారీరక దాడులు చేయడం ప్రారంభించాడు. అబార్షన్ చేయించుకోవాలని ఒత్తిడి చేశాడు. ఆమెకు పుట్టబోయే బిడ్డ వేరే వ్యక్తి వల్ల కలిగిందని ఆరోపించాడు. వేధింపులు తట్టుకోలేక బాధితురాలు 2019లో పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో నిందితుడిని అరెస్ట్ చేశారు. తమ లైంగిక సంబంధం అంగీకారంతోనే జరిగిందని నిందితుడు ఆరోపించాడు. ఈ కేసులో నేరం జరిగిన సమయంలో బాధితురాలి వయసు 18 ఏళ్ల కన్నా తక్కువగా ఉందని కోర్టు నిర్ధారించింది. డీఎన్ఏ నివేదిక కూడా పుట్టిన బిడ్డ వీరిద్దరికే పుట్టినట్లు కోర్టు నిర్ధారించింది. కింది కోర్టు విధించిన శిక్షను సమర్థించింది.


# ఆవివాసీ మహిళ ముర్మును రాష్ట్రపతిని చేశాం

(మొదటి పేజీ తరువాయి..)

అదృష్టంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. మొదట్లో ఆ పదవికి ఆమె పేరును ప్రతిపాదించగానే ముర్మును భారీ మెజారిటీతో గెలిపించాలని బిహార్ సీఎం నితీశ్ కుమార్ దేశం మొత్తానికి పిలుపునిచ్చారని ప్రధాని గుర్తుచేసుకున్నారు. పీఎం జన్‌మన్ యోజన పథకం ద్వారా పనుల ప్రారంభ ఘనత ద్రౌపదీ ముర్ముదే అని కొనియాడారు. ఆదివాసీల కష్టాలను తీర్చేందుకు ఈ పథకం ద్వారా రూ.24వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని ప్రధాని నరేంద్రమోదీ వెల్లడించారు. బిహార్‌లో నిర్వహించిన సభలో ప్రధాని పాల్గొని ప్రసంగించారు. ఆది వాసీలు తమ సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకోవాలని పిలుపు నిచ్చారు. ధర్తీ అబా భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి సంద ర్భంగా బీహార్ లోని జాముయ్‌లో ప్రధాని మోడీ ఆయనకు నివాళులర్పించి, ఆయన పేరిట పోస్టల్ స్టాంపును విడుదల చేశారు. 6000 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులను కూడా ప్రారంభించారు. గిరిజన సమాజాన్ని నిర్లక్ష్యం చేయడానికి గత ప్రభుత్వాలే కారణమని ప్రధాని మోడీ అన్నారు. గత ప్రభుత్వాల వల్ల గిరిజన సమాజం నిర్లక్ష్యానికి గురైంద న్నారు. గిరిజన సమాజం దేశాభివృద్ధి రేసులో వెనుకబడింది. దేశ స్వాతంత్ర్యానికి ఒక పార్టీ లేదా ఒక కుటుంబం సహకరించిందని చేసే ప్రచారం తప్పన్నారు. గిరిజన సమాజంలోని ఎందరో మహానాయకు లు త్యాగాలు చేశారని ప్రధాని మోడీ అన్నారు. గిరిజన సమాజం చేసిన కృషికి చరిత్రలో సముచిత స్థానం దక్కలేదన్నారు. ఏళ్ల తరబడి గిరిజన సంఘం నిర్లక్ష్యానికి గురైంది. గిరిజన సమాజం, సహకారం, త్యాగాన్ని తుడిచిపెట్టే ప్రయత్నం జరిగిందన్నారు. అత్యంత వెనుకబడిన గిరిజనులపై ఎలాంటి శ్రద్ధ తీసుకోలేదన్నారు. వారి జీవితాల్లోని కష్టాలను తగ్గించడానికి, మా ప్రభుత్వం 24 వేల కోట్ల రూపాయలతో ప్రధానమంత్రి జన్మన్ యోజనను ప్రారంభించింది. దేశంలోని అత్యంత వెనుకబడిన గిరిజనుల ఆవాసాల అభివృద్ధికి ఈ పథకం భరోసా ఇస్తోందని అన్నారు. అత్యంత వెనుకబడిన గిరిజనులకు మన ప్రభుత్వం వేల సంఖ్యలో శాశ్వత గృహాలను ఇచ్చిందని ప్రధాని అన్నారు. రాముడిని యువరా జును చేసింది గిరిజన సమాజమేనని ప్రధాని మోడీ అన్నారు. భారత దేశ సంస్కృతిని, స్వాతంత్ర్య పరిరక్షణ కోసం వందల ఏళ్లుగా పోరాటా నికి నాయకత్వం వహించినది గిరిజన సమాజం. భారతదేశ సంస్కృ తి, స్వాతంత్ర్య పరిరక్షణ కోసం గిరిజన సమాజం వందల ఏళ్ల పాటు పోరాటాన్ని నడిపిందన్నారు. గిరిజన సమాజం ప్రకృతిని, ప్రాచీన వైద్య విధానాలను సజీవంగా ఉంచిందన్నారు. గత ప్రభుత్వాలు వెనకబడిన వర్గాల సంక్షేమం గురించి ఎప్పుడూ ఆలోచించలేదని.. వారి అభివృద్ధి కోసం కృషి చేయలేదని ప్రధాని విమర్శించారు. సమాజానికి దూరంగా నివసిస్తున్న ఆదివాసీలకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. వారు పండించే దాదాపు 90 అటవీ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర ఇచ్చామన్నారు. ఆదివాసీ యువత క్రీడలలో ముఖ్యపాత్ర పోషిస్తున్నారని.. వారిని మరింత ప్రోత్సహించ డానికి అనేక క్రీడా సౌకర్యాలను ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఆదీవాసీలకు చదువు, సంపద, వైద్య సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. వారి సంక్షేమానికి ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటుచేశామని.. బడ్జెట్‌ను రూ.25,000 కోట్ల నుంచి రూ.1.25 లక్షల కోట్లకు పెంచామని ప్రధాని వెల్లడించారు.

(మొదటి పేజీ తరువాయి..)

## చట్టానికి పదును పెడుతున్నాం



మాట్లాడారు. అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టు అని చెప్పినా వినలేదన్నారు ముఖ్యమంత్రి. అమరావతి గొప్ప నగరంగా తయారుకాకుండా అడ్డుకున్నారని చెప్పారు. పోలవరం ప్రాజెక్టుని దెబ్బతీశారని, నదులు అనుసంధానం అయితే రాష్ట్రంలో కరువు అనేది ఉండదన్నారు. వచ్చిన పెట్టుబడులను వైసీపీ ప్రభుత్వం తరిమేసిందని ఆందోళన వ్యక్తం చేశారు సీఎం చంద్రబాబు. బడ్జెట్‌పై సభలో సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలపై తనదైన శైలిలో రిప్లై ఇచ్చారు. ఆస్తులు సృష్టి లేదు.. సంపద లేదన్నారు. దీనివల్ల ఆదాయం తగ్గి, ఖర్చులు పెరిగాయన్నారు. అప్పులు తెచ్చి ఆస్తులు తాకట్టు పెట్టారని గుర్తు చేశారు. శాంతి భద్రతల విషయంలో ఏ మాత్రం రాజీ లేదన్నారు. రాజకీయ ముసుగులో నేరాలు చేయాలని భావిస్తే సహించేది లేదన్నారు. ప్రజలకు సెక్యూరిటీ ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అసెంబ్లీకి నేతలు రాకపోవచ్చు.. ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అలాగే ప్రభుత్వం తీసుకొచ్చిన పాలసీల గురించి వివరించారు. కేంద్రం సహకారంతో అమరావతి, పోలవరం ప్రాజెక్టు పనులు మొదలవుతున్నాయని తెలిపారు. నదులు అనుసంధానం అయితే కరువు అనే మాట రాదన్నారు. దక్షిణాదిలో ఇదే ఫస్ట్ రాష్ట్రం అవుతుందన్నారు. రాష్ట్రాన్ని పెట్టుబడులు రప్పించేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నామన్నారు సీఎం. తాను అన్నీ చేశామని చెప్పలేదన్న ముఖ్యమంత్రి, రాబోయే రోజుల్లో ఎలాంటి సమస్య ఉండదని పెట్టుబడుదారులకు భరోసా ఇచ్చామన్నారు. ఎప్పుడూ చూడని విధ్వంసం రాష్ట్రంలో చూశామని, వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయన్నారు సీఎం చంద్రబాబు. అన్నింటినీ గాడిలో పెడుతున్నామని వెల్లడించారు. ఆర్థిక స్థితిని గాడిలో పెట్టేందుకు చేయాల్సిన పనులు వేగంగా చేస్తున్నామని తెలిపారు. ఇది కేవలం ప్రారంభం మాత్రమేనన్నారు. క్లిష్ట పరిస్థితుల్లో ఇదొక బెస్ట్ బడ్జెట్ అని, ఇది కేవలం కేంద్రం ద్వారానే సాధ్యమైందన్నారు. రాష్ట్ర ప్రయోజనాలకు ఎలాంటి విఘాతం కలగకుండా చేసుకుంటూ వెళ్తున్నామని తెలిపారు. ప్రజలు కూడా అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు.మంచి ప్రభుత్వం- చెడు ప్రభుత్వం మధ్య తేడాను ప్రజలు గుర్తించాలన్నారు. సభ్యులు అన్నివిధాలుగా సహరిస్తున్నారని, సభ నిండుగా ఉందన్నారు. అలాగే డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజును చూస్తే.. కుర్చీ కూడా కళకళలాడుతోందని నవ్వుతూ అన్నారు ముఖ్యమంత్రి. ఇదే వాతావరణం నిత్యం ఉండాలన్నారు.

# సమగ్ర సర్వేపై తప్పుడు ప్రచారం చేస్తే సహించం

(మొదటి పేజీ తరువాయి..)

మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. సర్వేలో ఎలాంటి బ్యాంక్ వివరాలు అడగటం లేదని స్పష్టం చేశారు. 87వేల ఎన్యుమరేటర్లను పెట్టీ సర్వే జరిపిస్తున్నామని అన్నారు. ఇప్పటికే 30శాతం సర్వే పూర్తి అయ్యిందని తెలిపారు. సర్వే వల్ల ఎలాంటి నష్టం జరగదని అన్నారు. కొండపాక మండలం దుద్దేడ గ్రామంలో శుక్రవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి, సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ...దేశానికి దిక్సూచిగా సర్వే నిలబడుతుందన్నారు. సర్వే కావాలని కోరిన వారే నేడు కనబడటం లేదని చెప్పారు. సర్వేను అడ్డుకున్న వారిపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా అందరికీ గ్రంథాలయ వారోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పట్టణంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, గ్రంథాలయ చైర్మన్ లింగమూర్తి పాల్గొన్నారు. "గ్రంథాలయాలు నిరుద్యోగ యువతకు చదువుకోవడానికి ఉపయోగపడేలా చేయాలి. ఈరోజు ఎంప్లాయ్‌మెంట్ క్యాలెండర్ విడుదల చేస్తున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం 11 నెలల్లో 45 వేల ఉద్యోగాలు ఇచ్చింది. చదివిన జ్ఞానం జీవితంలో ఏదో చోట ఉపయోగపడుతుంది. ప్రపంచంలో ఏం జరుగుతుంది అనేది తెలుసుకునే వేదిక గ్రంథాలయం. సిద్దిపేట గ్రంథాలయం రాష్ట్ర గ్రంథాలయాలకు దీటుగా అభివృద్ధి చేస్తాం. నెహ్రూ ఐఐటీ, ఎయిమ్స్, విద్యాలయాలు, సాంకేతికత రంగంలో అభివృద్ధి చేయడం వల్లనే నేడు దేశం ముందుకు వెళ్తుంది. నెహ్రూ జీవిత చరిత్రను ప్రతి ఒక్కరూ చదవాలి. బ్రాంచ్ లైబ్రరీల సంఖ్య తక్కువగా ఉంది కావాల్సిన మెటీరియల్ అందించాలి" అని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు ఉన్న రైతులు అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. సన్న వడ్లు పండించిన రైతులకు గిట్టుబాటు ధరతో పాటు రూ.500 బోనస్ ఇవ్వడం జరుగుతుంది.. కానీ ప్రతిపక్ష పార్టీల నాయకులు రాద్ధాతం చేయకుండా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. జిల్లాకో సీనియర్ అధికారిని నియమించి ధాన్యం కొనుగోలును పర్యవేక్షిస్తున్నామన్నారు. కాళేశ్వరం లేకున్నా కాళేశ్వరం ద్వారా పంటలు బాగా పండాయని బీఆర్ఎస్ నేతలు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. రైస్ మిల్లర్ల విషయంలో ఎక్కడ ఇబ్బంది లేదని చెప్పారు. 20 మంది డిఫల్టర్‌లు ఉన్నారు.. ప్రభుత్వ బకాయిలు చెల్లించి మీరు కొనుగోలులో పాల్గొనాలని కోరారు. 101 మంది రైస్ మిల్లర్లు ఉన్నారు..వారు బ్యాంక్ గ్యారంటీ ఇచ్చారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

### - ధాన్యం కొనుగోళ్లలో పారదర్శకత

వికారాబాద్ కలెక్టర్‌ను కొట్టడం తప్పే అంటున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అరెస్టులు చేయొద్దంటున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఓ కేంద్రమంత్రి మాట్లాడే మాటలేనా అని ప్రశ్నించారు. శు క్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కలెక్టర్‌ను కొట్టినా అరెస్టులు వద్దంటున్న కిషన్ రెడ్డి కేంద్ర మంత్రి పదవికి అర్హుడా అని ప్రశ్నించారు. బాధితులు నిరసన తెలపడంలో తప్పులేదని.. కానీ అధికారులపై దాడి చేయడం తప్పన్నారు. కలెక్టర్‌ను కొట్టే ధైర్యం వీరికి ఎక్కడి నుంచి వచ్చిందని అడిగారు. పైనున్న నాయకుల ప్రోత్సాహం వల్లనే కదా అని ప్రశ్నించారు. కొండపాక మండలం దుద్దెడ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి పొన్నం సందర్శించి, సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించిన ఎలాంటి ఇబ్బందులు ఉన్న రైతులు అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు.ః

సన్న వడ్లు పండించిన రైతులకు గిట్టుబాటు ధరతో పాటు 500 బోనస్ ఇవ్వడం జరుగుతుందని.. కానీ ప్రతిపక్ష పార్టీల నాయకులు రాద్ధతం చేయకుండా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. జిల్లా కో సీనియర్ అధికారి నియమించి ధాన్యం కొనుగోలను పర్యవేక్షణ చేస్తున్నామన్నారు. కాళేశ్వరం లేకున్నా కాళేశ్వరం ద్వారా పంటలు పండాయి అంటున్నారు బీఆర్ఎస్ నాయకులు.. కానీ రాష్ట్రంలో అత్యధికంగా పంటలు పండాయని తెలిపారు. రైస్ మిల్లర్ల విషయంలో ఎక్కడ ఇబ్బంది లేదన్నారు. 20 మంది డిఫల్టర్‌లు ప్రభుత్వ బకాయిలు చెల్లించి కొనుగోలులో పాల్గొనాలని తెలిపారు. 101 మంది రైస్ మిల్లర్లు ఉన్నారని.. వారు బ్యాంక్ గ్యారంటీ ఇచ్చారని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 35 శాతం కుటుంబ సర్వే పూర్తయిందని తెలిపారు. కోటి 16 లక్షల ఇండ్లను 87 వేల మంది ఎన్యుమరేటర్లతో సర్వే చేయిస్తున్నామన్నారు. ఎన్యుమరేటర్లు తమ ఐడీ కార్డుతో పరిచయం చేసుకోవాలని.. దురుసుగా ప్రవర్తిస్తే చర్యలు ఉంటాయని తెలిపారు. మేడ్చల్ వద్ద రోడ్డుపై సర్వే పెపర్లపై సమాచారం లేదని.. అలాంటిది జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సర్వేపై ప్రభుత్వాన్ని అప్రదిష్టపాలు చేయడానికి సోషల్ మీడియా వేదికగా విపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్, బిఆర్ఎస్ రెండూ ఒక్కటే

(మొదటి పేజీ తరువాయి..)

చేయొద్దని అంటే బుల్డోజర్‌లతో తొక్కిస్తా అంటావా.. తొక్కించు మేము కూడా చూస్తామని సవాల్ విసిరారు. 'సిస్టం మీకు మాత్రమే ఉందా.. మాకు లేదా.. చట్టం లేదా' అని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నామని ఏది పడితే అది మాట్లాడితే ఎలా అని ప్రశ్నించారు. రేవంత్ ఇలా మాట్లాడితే పేదల కోసం తాము చావడానికి కూడా సిద్ధమని అన్నారు. ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి సవాల్‌ను తాము స్వీకరిస్తున్నామన్నారు. వారి కోసం తమ పదవులు త్యాగం చేసేందుకు తాము రెడీగా ఉన్నామని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. 'మా ఎమ్మెల్యే , ఎంపీ పదవులు వదులుకునేందుకు రెడీ. శనివారం రాత్రి బీజేపీ అధ్వర్యంలో మూసీ బాధితుల ఇంట్లోనే ఉంటాం, అక్కడే పడుకుంటాం. మా పార్టీ ఎంపీలు , ఎమ్మెల్యేలు మూసీ , హైడ్రా బాధితుల ఇళ్లలో ఉండాలని నిర్ణయించాం. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలన్ని నెరవేరుస్తే మేము మూడు నెలలు అక్కడే ఉండేందుకు సిద్ధం. వచ్చే రోజులన్నీ బీజేపీవే. రాబోయే రోజుల్లో మీమే అధికారంలోకి రాబోతున్నం. కేటీఆర్ అరెస్ట్ అంటూ కాంగ్రెస్ డ్రామా ఆడుతుందని కిషన్‌రెడ్డి విమర్శించారు. మహారాష్ట్రలో రేవంత్‌రెడ్డి ఏ మొఖం పెట్టుకుని ప్రచారం చేస్తున్నారని కిషన్‌రెడ్డి నిప్పులు చెరిగారు. తెలంగాణలో ఆరు గ్యారంటీలు అమలు చేశామని, మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్‌రెడ్డి అబద్దాలు చెబుతున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన చర్యల వల్ల ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. మాటలు ప్రజలకు.. మూటలు పార్టీకి అన్నట్లుగా.. కేసీఆర్ బాటలోనే రేవంత్‌రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని దుయ్యబట్టారు. సీఎం రేవంత్‌రెడ్డి మహారాష్ట్రలో ఏ ముఖం పెట్టుకుని ప్రచారం చేస్తున్నారని ప్రశ్నించారు. అశోక్‌నగర్ లైబ్రరీ వద్ద నిరుద్యోగులు నోటిఫికేషన్ల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ఇంకా జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించలేదు. మరోవైపు ధాన్యం కొనుగోళ్లలో వైఫల్యం చెందిందన్నారు. రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలుచేయలేదని విమర్శించారు. హైదరాబాద్ శిల్పకళావేదికలో ఈనెల 21 నుంచి 24 వరకు లోక్ మంథన్ నిర్వహించనున్నట్లు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. బేగంపేట పర్యాటక భవన్‌లో లోక్ మంథన్‌పై కేంద్రమంత్రి మీడియా సమావేశం నిర్వహించారు. హైదరాబాద్‌లో ఈ ఏడాదిలో అంతర్జాతీయ సాంస్కృతిక మహోత్సవంగా లోక్‌మంథన్‌ను నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఈనెల 21న స్టాళ్లు, సాంస్కృతిక కార్యక్రమాలను మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, 22న లోక్‌మంథన్‌ను రాష్ట్రపతి ద్రౌపదిముర్ము ప్రారంభిస్తారని కిషన్‌రెడ్డి వెల్లడించారు. అదేవిధంగా 24న జరిగే ముగింపు కార్యక్రమానికి ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్, కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, గజేంద్ర సింగ్ షేకావత్ హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి కవులు, కళాకారులు, విదేశీ అతిథులు హాజరుకానున్నట్లు కేంద్రమంత్రి పేర్కొన్నారు. 'రేవంత్ రెడ్డి తెలంగాణలో ఏం చేశారో చెప్పి మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో పాల్గొనాలి. నువ్వు సీఎం అయ్యాక చేసింది ఏంటంటే రెచ్చగొట్టే ప్రసంగాలు , విద్వేష పూరిత వ్యాఖ్యలు తప్ప ఏం ఉంది. మాజీ సీఎం కేసీఆర్ తిట్టినా తిట్ల పురాణాన్ని రేవంత్ రెడ్డి , కేటీఆర్‌లకు అందించినట్లు ఉంది. కేసీఆర్ , రేవంత్ రెడ్డిలు నిరుద్యోగులకు ఏం చేశారు. ధాన్యం కొనుగోళ్లలో ఫెయిల్ అయ్యారు. ఏ మొహం పెట్టుకుని మహారాష్ట్ర రైతులకు హామీ ఇస్తున్నారు. కౌలు రైతులు , రైతు కూలీల హామీలు ఏమయ్యాయి. 11నెలల్లో ఎంతమందికి రుణామాఫీ చేశారు. పోలీసులు గతంలో ఫామ్‌హౌస్‌ల కోసం పని చేశారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి కోసం పనిచేస్తున్నారు. హైదరాబాద్‌లో దేవాలయాలపై దాడులు జరుగుతుంటే ఏం చేస్తున్నారు.మజ్లిస్ ఆదేశాలకు తలొగ్గి రాహుల్ గాంధీ ద్వారా అసదుద్దీన్ ఓవైసీ హైదరాబాద్ నగర కమిషనర్‌ను ట్రాన్స్‌ఫర్ చేశారు. ఇక్కడ ఇవన్నీ చాలవన్నట్లు మహారాష్ట్ర ప్రచారానికి రేవంత్ వెళ్తున్నారు. కలెక్టర్ల మీద దాడులు, రైతుల మీద కేసులు తప్పా రేవంత్ రెడ్డి సర్కార్ ఏం చేస్తుంది. జీహెచ్ఎంసీ కాంట్రాక్టర్లకు కోట్ల రూపాయాలు పెండింగ్‌లో ఉన్నాయి. కేసీఆర్ పుణ్యమా అని రూ. 8లక్షల కోట్లు అప్పు ఏర్పడింది. కేసీఆర్ , రేవంత్ రెడ్డి వైఖరీ ఓటు బ్యాంకు రాజకీయం చుట్టూ తిరుగుతుంది' అని కిషన్ రెడ్డి విమర్శించారు.

# కలెక్టర్ తో మాట్లాడి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పిస్తా..

### పట్టణ శివారులో నివాస స్థలాలు పరిశీలించిన ఎమ్మెల్యే..



**ఆదిలాబాద్ వెలుతురు నవంబర్ 15:**
ఆదిలాబాద్ పట్టణంలో అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించేందుకు ప్రత్యేకంగా దృష్టి సారిస్తానని ఎమ్మెల్యే పాయల్ శంకర్ హామీ ఇచ్చారు. శుక్రవారం ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులతో కలిసి దుబ్బగూడ, కొమరం భీమ్ కాలనీ పరిసర ప్రాంతాల్లో ప్రభుత్వ ఆధీనంలో ఉన్న భూములను పరిశీలించారు. గత పాలకులు జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వకపోవడం దురదృష్టకరమని, తాను అసెంబ్లీకి వెళ్ళిన వెంటనే తొలిసారిగా జర్నలిస్టుల ఇళ్ల స్థలాల విషయం మాట్లాడిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు తప్పనిసరిగా నివాస స్థలాలు ఇవ్వాలని, ఇందుకోసం తాను ముందుండి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ తో ఎమ్మెల్యే మాట్లాడి సాధ్యమైనంత త్వరలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాల విషయం తేల్చాలని కోరారు. ఎమ్మెల్యే వెంట మావల ఎమ్మార్వో వేణుగోపాల్, సర్వే ల్యాండ్ రికార్డ్స్ సర్వేయర్ శ్రీనివాస్, బిజెపి నాయకులు ఆకుల ప్రవీణ్. గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# భగువాన్ బీర్సా ముండా యుక్త వయసులోనే ఆదివాసీల హక్కుల కోసం పోరాటాలు చేశారు.

### ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్



**ఆదిలాబాద్ వెలుతురు నవంబర్ 15:**
భగువాన్ బీర్సా ముండా యుక్త వయసులోనే ఆదివాసీల హక్కుల కోసం పోరాటాలు చేశారని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ గారు అన్నారు. శుక్రవారం బీర్సా ముండా జయంతిని పురస్కరించుకొని హీరాసుక ఆదివాసి జాగృతి సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని బీర్సా ముండా విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. బీర్సా ముండా పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని తమ హక్కుల కోసం ఉద్యమించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఆదివాసి పోరాటయోధుల విగ్రహాలను రాష్ట్ర ప్రభుత్వం గ్రామ గ్రామాన ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హీరాసుక జాగృతి సమితి అధ్యక్షుడు సిడం రామ్ కిషన్, సమితి సభ్యులు, బిజెపి నాయకులు అకుల ప్రవీణ్.రఘుపతి. శివా.తదితరులు పాల్గొన్నారు.

# ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల వల్ల నష్టపోతున్న బీసీలు.

### జాజుల లింగంగౌడ్

### బీసీల జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచాలి




**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 15:**
6 శాతం జనాభా లేని అగ్రవర్ణాలకు 10శాతం రిజర్వేషన్లు కేటాయించి బీసీల నోటి కాడి ముద్ద లాక్కున్న బీజేపీ ప్రభుత్వం యొక్క తీరును బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తీవ్రంగా దుయ్యబట్టారు. బీజేపీ, ప్రధాని నరేంద్ర మోదీ బీసీల ద్రోహులని బీసీ సంక్షేమ సంఘం గుర్తిస్తుంది . బీసీ అభ్యర్థుల కన్నా తక్కువ మార్కులకు ఈడబ్ల్యూఎస్ కోటాలో అగ్రవర్ణాలు ఉద్యోగాలు పొందటం ఏంటని మేము బీసీలుగా ప్రశ్నిస్తున్నాం. పేరుకే ఎస్సీ ఎస్టీ బీసీ లకు రిజర్వేషన్లు, నిజానికి అత్యధిక రిజర్వేషన్ లు పొందుతున్న అగ్రవర్ణాలు ఉదాహరణకు మొన్న విడుదలైన అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ పోస్టుల ఫలితాలలో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల వారికి- 627 ర్యాంక్ కి జాబ్ వస్తే బీసీ.బీ 387 ర్యాంక్ కి జాబ్ రాలేదు.. మొత్తం అగ్ర కులాల జనాభాలో 6% మంది ఉద్యోగాలకు పోటీ పడితే మొత్తం ఉద్యోగాలలో 17% ఉద్యోగాలు పొందారు..గ్రూప్ - 4 ఉద్యోగాలలో ఈడబ్ల్యూఎస్ లో 365 ర్యాంక్ కి జాబ్ వస్తే బీసీ బీ కి 120 ర్యాంక్ కి జాబ్ రాలేదు బీసీ డీ కి 160 ర్యాంక్ కి జాబ్ రాలేదు టీచర్ ఉద్యోగాలలో కూడా ఇదే మాదిరిగా జరిగిన విషయం విధితమే..

# కరీంనగర్ జిల్లా వాసులకు తీరనున్న రవాణా కష్టాలు

- రాష్ట్ర ప్రభుత్వం నిర్మించనున్న కారిడార్లు
- ప్యారడైజ్ జంక్షన్ నుంచి శామీర్ పేట్ ఔటర్ రింగ్ రోడ్డు వరకు
- ఈ ఎలిమిలేటెడ్ కారిడార్ రాజీవ్ రహదారికి అనుసంధానం
- కంటోన్మెంట్ కు 303,62 కోట్లను కేంద్రానికి ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం







(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, నవంబర్ 15:**
ఎన్నో ఏండ్లుగా ఉత్తర తెలంగాణ కరీంనగర్ ప్రజలు పడుతున్న కష్టాలు త్వరలో తీరనున్నాయి. అందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోంది,రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించతలపెట్టిన ఈ ఎలివేటెడ్ కారిడార్లు ప్యారడైజ్ జంక్షన్ నుండి శామీర్ పేట్ ఔటర్ రింగ్ రోడ్డు వరకు ఎలివేటర్ కారిడార్ రాజీవ్ రహదారితో అనుసంధానం కానుంది, అలాగే ప్యారడైజ్ జంక్షన్ నుండి డైరీ ఫార్మ్ రోడ్డు (ఎన్,హెచ్ 44) త్వరలోనే ప్రారంభం కానుంది. ఈ మార్గం కు కంటోన్మెంట్ లో భూమి సేకరించిన నేపథ్యంలో ఈక్వాల్ వాల్యూ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కింద కంటోన్మెంట్ అభివృద్ధి లో భాగంగా 303.62 కోట్లు కేంద్ర ప్రభుత్వానికి ఎలాంటి ఆలస్యం లేకుండా నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. దీంతో ఏట్టకేలకు ఉత్తర తెలంగాణ కు ముఖ్యంగా కరీంనగర్ జిల్లా వాసులకు ఈ రోడ్డు అందుబాటులోకి రావడం ద్వారా ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్గనున్నాయి,

# భగవాన్ బిర్సాముండా గొప్ప ఉద్యమ వీరుడు ఏమ్మెల్యే పాయల్ శంకర్




**ఆదిలాబాద్ వెలుతురు నవంబర్ 15:**
వనవాసీ కళ్యాణ పరిషత్ లి జనజాతి గౌరవ దివస్ (భగవాన్ బీరాముండా జయంత్) ఆదిలాబాద్ జిల్లా గత ప్రభుత్వాలు ఆదివాసి ఉద్యమ వీటలని చిన్నచూపు చూశారని నా మోడే ప్రభుత్వం బ్రిటిష్ వారిపైన వీడి నవిప్లవ కెరటం చర్చముండా గారి అనేకర్యాన్ని గుర్తించి వారి జయంతి సందర్భంగా జనజాతి గౌరవ దివస్ పేరిట దేశవ్యాప్తంగా అనేక రకాల కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు. బిర్సాముండా గారు ఆదివాసిల కోసమే కాకుండా దేశ ప్రజలందరి పక్షాన బ్రిటీష్ వారితో పోరాడి చిన్నవయస్సులకే ప్రాణ త్యాగం చేశారని అన్నారు - ద్రౌపది ముర్మ లాంటి గిరిజన మహిళకి దేశ ప్రథమ పౌరురాలిగా రాష్ట్రపతిగా చేసిన ఘనత మోడీ గారికీ దక్కుతుందని, ఆదివాస్ విద్యార్థులు సాం సంక్షేమం కోసం వనవాసే కళ్యాణ పరిషత్ అనేక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని, గిరిజన విద్యార్థుల సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తానని తెలపడం జరిగింది .

**దేశ్ పాండీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వనవాస కళ్యాణ ఏరిష్తతే ( ప్రాంత కార్యదర్శి)**

దేశం మొత్తం ఆదివాసి విద్యార్థుల సంక్షేమంకోసం పనిచేస్తోందని, ఆదిలాబాదలు ఇప్పటి వరకు 300 కి పైగా విద్యార్థులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ వనవాసి కళ్యాణ పరిషత్ లో ఇచ్చామని తెలిపారు. సగ్ర వెంకట శివకుమార్ (ఇందూర్' విభాగ ప్రచారక్) మాట్లాడుతూ వనవాసీల్లో చైతన్యం నింప దేశం కోసం ప్రాణత్సారం చేసిన భగవాన్ బిర్సామిండా గారి జయంతిని కేంద్ర ద్రప్రభుత్వం 'జన జాతి గౌరవ దివస్ పీరిట" జరపడం సంతోషమని, బిర్సాముండా గారు అతిచిన్న వయస్సలో 25సం11 లక్ బ్రిటిష్ వారిపై పొరాడి అమరుడయ్యారని అందుకే భగవాన్' గా కీర్తించబడ్డారనీ తెలిపారు. ఆనాత కాలింలో మత సూర్పెడికి పుతిరేకంగా గిరిజనుల్ని ఐక్యం చేసి పోరాడారని, మన దేశం ధర్మం సంస్కృతి కాపాడాటానికై ముందుండి నిలిచారన అన్నారు . జల్- జంగల్-జమీన్ అని కొమురం భీం, రాంజీగోండ్ నిజింపాలన పై పోరాటం చేశారని ఆదివాసి యువకులు తమ సంస్కృతిని కాపాడుకుంటూ, వేశం కేస్రం పని చేయలని పిలుపునిచ్చాయి. ఈ కార్యక్ర మంలో ఆదిలాబాద్ ఏమ్మెల్యే పాయల్ శంకర్, ఆర్ఎస్ఎస్ ఇందూర విభాగ్ ప్రచారక డీవీ ఎన్ వి శివకుమార్, వనవాసి కళ్యాణ ఏరిషత్ తెలంగాణ కార్యదర్శి , ఆత్రం సతీష్ ( జిల్లా సహకార్యదర్శి) నావ, మేస్రం జంగు (తెలంగాణ ఉపాధ్యక్షులు), ఆత వర్నింగ్ రావు (జిల్లా కార్యదర్శి), ది తోడసం అజయ్ లేదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా బిర్స ముండ జయంతి

### సమాజం కొరకు తన జీవితాన్ని త్యాగం చేసిన మహానీయుడు బిర్స ముండ - ఎమ్మెల్యే పాయాల్ శంకర్



**ఆదిలాబాద్ వెలుతురు నవంబర్ 15:**
సమాజం కొరకు తన జీవితాన్ని త్యాగం చేసిన మహానీయుడు బిర్స ముండ అని ఎమ్మెల్యే పాయాల్ శంకర్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మావాల మండలంలోని కొమరం కాలనీలో బిర్సా ముండా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంనికి ఎమ్మెల్యే పాయల్ శంకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. బ్రిస్సా ముండ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మనిషి ఎన్ని సంవత్సరాలు బతికిండు అనే అది ముఖ్యం కాదని బతికినంత కాలం సమాజం ఏ విధంగా మంచి సేవ చేశారని చరిత్రలో ఎప్పటికీ మర్చిపోలేఅన్నారు. పోరాట యోధులు స్ఫూర్తి తో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కొమరం భీం కాలనీ సమస్యలు పరిష్కరించేందుకు ముందు వరుసలో ఉండి పోరాటం చేస్తానని హామీ ఇచ్చారు. ఆదివాసులు ఉంటున్న కాలనీకి పట్టాలు ఇచ్చి వసతులు కల్పించాలన్నారు. ఈ విషయంలో కలెక్టర్ సుముఖంగా ఉన్నారని తెలిపారు. ఈ విషయం లో కోర్టులో కేసు



ఉందని తెలిపారు. వచ్చేటువంటి చలికాలం సమావేశాలలో మొట్టమొదటిగా కొమరం భీం కాలనీ సమస్యలపైనే మాట్లాడుతానన్నారు. అదిలాబాదులో ఆదివాసులు పడుతున్న కష్టాలను దూరం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం కాలనీ పర్యటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలు పరిష్కరించే దిశగా తన వంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో కొమరం భీం కాలనీవాసులు గణేష్ మనోజ్ తదితరులు. బిజెపి నాయకులు. ఆకుల ప్రవీణ్.రఘుపతి. జోగు రవి. బెమ్సెన్ రెడ్డీ.. స్వామి రెడ్డి సాయి శివ అశోక్ రెడ్డి జైపాల్ అడెల్లు తదితరులు పాల్గొన్నారు...



# సిరిసిల్ల జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గా సత్యనారాయణ గౌడ్

### -ప్రమాణ స్వీకారోత్సవం లో పాల్గొన్న మంత్రి ప్రభాకర్. ఎమ్మెల్యే లు

### -రాష్ట్ర గ్రంధాలయ సంస్థ చైర్మన్ రియాజ్



**వెలుతురు, కరీంనగర్ ప్రతినిధి, నవంబర్ 15:**
సిరిసిల్ల జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నాగుల సత్యనారాయణ గౌడ్ నియమితులైన్నారు. ఆయన శుక్ర వారం నాడు ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్, కవ్వంపల్లి సత్యనారాయణ , రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ డా,,రియాజ్ , కరీంనగర్ పార్లమెంటు ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు , సిరిసిల్ల కాంగ్రెస్ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి గార్లతో కలిసి హాజరు కాగా మంత్రి ప్రభాకర్ సమక్షంలో నాగుల సత్యనారాయణ గౌడ్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ పదవి బాధ్యతలు స్వీకరించారు. సిరిసిల్ల లోని లహరి ఫంక్షన్ హాల్ లో నాగుల సత్యనారాయణ గౌడ్ చేత జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా ప్రమాణ స్వీకారంను రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ డా,,రియాజ్ చేయించారు, ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ అధికారులు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు ,తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. అంతకు ముందు సిరిసిల్ల పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు.

# బడి పిల్లలకు ఒంటి పరీక్షలు, కంటి పరీక్షలు నిర్వహించాలి

### బాలల హక్కుల సంక్షేమ సంఘం విజ్ఞప్తి

**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 15:**
ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులు అందరికీ కంటి పరీక్షలు, ఒంటి పరీక్షలు నిర్వహించాలని ఆన్లైన్లో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గారికి విజ్ఞప్తి చేసినట్లు బాలల హక్కుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డా గుండు కిష్టయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇ. రఘునందన్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ పాఠశాలల్లో చదువుచున్న పిల్లలు ప్రత్యేకంగా కంటి చూపు, రక్తహీనత, థైరాయిడ్, డెంటల్, విటమిన్ డి లోపం, హృదయ సంబంధమైన సమస్యలతో బాధపడుతున్నారని పిల్లల్లో ఉన్న ఇలాంటి ఆరోగ్య సంబంధమైన సమస్యలు ముందుగానే గుర్తిస్తే వాటి నివారణ సులభతరం అవుతుందని వారు ప్రభుత్వానికి సూచించారు. ఆరోగ్య తెలంగాణ సాకారం అవ్వాలంటే బడి పిల్లల ఆరోగ్యం కూడా ముఖ్యమైనదని వారన్నారు. అందుకు ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులందరికీ మెడికల్ టెస్టులు చేయించి ఆయా విభాగాల వైద్యులచే చికిత్సలు అందించేలా చర్యలు తీసుకోవాలని, దీనికి కొనసాగింపుగా ప్రతి మూడు నెలలకు ఓ సారి సాధారణ చెకప్ చేయాలనీ వారు కోరారు.



**ఇ. రఘునందన్,**
(9866102962)
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
బాలల హక్కుల సంక్షేమ సంఘం

# కన్నడ రాష్ట్రంలో లిక్కర్‌షాప్స్ ఓనర్స్ ఆందోళన బాట

### ఈనెల 20న వైన్‌షాపుల మూసివేత

**కర్ణాటక, నవంబర్ 15( వెలుతురు):**
మద్యం ప్రియులకు బ్యాడ్ న్యూస్. ఎక్సైజ్ అధికారుల దోపిడిని ఆరికట్టాలంటూ కన్నడ రాష్ట్రంలో లిక్కర్ షాప్స్ ఓనర్స్ ఆందోళన బాట పట్టబోతున్నారు. ఈ సందర్భంగా కర్ణాటకలోని మద్యం దుకాణాలు నవంబరు 20వ తేదీన మూత పడబోతున్నాయి. ఎక్సైజ్ శాఖలోని అవినీతి, రాష్ట్ర సర్కార్ పట్టించుకోకపోవడంతో.. 20వ తారీఖున మద్యం అమ్మకాలను పూర్తిగా నిలిపివేస్తామని కర్ణాటక మద్యం వ్యాపారుల సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి బి.గోవిందరాజ హెగ్డే తెలిపారు. తమ ఒక్క రోజు నిరసన వల్ల రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు దాదాపు 120 కోట్ల రూపాయల నష్టం కలుతుందని వెల్లడించారు.అలాగే, నవంబరు 20వ తేదీన బెంగళూరులోని ఫ్రీడం పార్కు దగ్గర మద్యం వ్యాపారుల సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహిస్తామని ప్రధాన కార్యదర్శి గోవిందరాజ హెగ్డే వెల్లడించారు. లంచాల కోసం ఎక్సైజ్ అధికారుల తమపై వేధింపులు, యథేచ్ఛగా సాగుతున్న కల్తీ లిక్కర్ అమ్మకాలతో తాము విసిగి వేసారి పోయామని ఆయన చెప్పుకొచ్చారు. తమ డిమాండ్లపై చర్చించేందుకు ఎక్సైజ్, పోలీసు విభాగాల ఉన్నతాధికారులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను ఈ సందర్భంగా కోరారు. రాష్ట్ర ఆర్థిక శాఖలో ఎక్సైజ్ విభాగాన్ని విలీనం చేయాలని డిమాండ్ చేశారు.

# సంపాదకీయం..

## బిఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ భూసేకరణ తీరు!

భూసేకరణ విషయంలో గత బిఆర్ఎస్ అనుపరించిన నిరంకుశ విధానాలనే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తోంది. రైతులను భూములు లేకుండా చేయడం సరికాదు. ఆరార్ ప్యాకేజీ ఇవ్వండ కాదు..భూమికి భూమి ఇవాలన్న నిబంధనలతో ముందుకు సాగాలి. అలాగే ప్రభుత్వ భూములు ఉన్న దగ్గర మాత్రమే పరిశ్రమలు పెట్టాలి. గతంలో మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్, రంగనాయక సాగర్ భూసేకరణ అంతా బలవంతంగా సాగింది. రైతులను రోడ్డున పడేశారు. వారికి భూమి లేకుండా చేశారు. దీంతో రెండు నష్టాలు ప్రధానంగా జరుగనున్నాయి. ఒకటి వ్యవసాయం దెబ్బతినడంతో పాటు..రైతులు వారి కుటుంబాలు దిక్కుదివాణం లేకుండా పోతున్నాయి. బిఆర్ఎస్ హయాంలో ఇదే జరిగింది. రైతుల భూములు గుంజుకుని వారికి అరకొరగా ప్యాకేజీ ఇచ్చి రోడ్డున పడేశారు. అధికారులు బాగుపడ్డారు. లీడర్లు బాగుపడ్డారు. ఇళ్లూ, భూములు ఇచ్చిన రైతులు మాత్రం దిక్కులేని వారు అయ్యారు. పరిశ్రమలు, ప్రాజెక్టుల కోసం భూ సేకరణ జరిగిన ప్రతి ప్రాంతంలో ఇదే జరిగింది. వైఎస్ హయాంలో గంగవరం పోర్టు కోసం జాలర్లను బలవంతంగా ఖాళీ చేయించారు. పోర్టు వచ్చింది. వారి కుటుబాల్లో మాత్రం ఉద్యోగాలు రాలేదు. వారికి సక్రమమైన రీతిలో ఆర్ఆర్ ప్యాకేజీ రాలేదు. చివరకు గంగవరం పోర్టును ఆదానీ ఎగురేసుకు పోయారు. మచిలీపట్నం పోర్టు కావచ్చు..పోలవరం పరాజెక్టు కావచ్చు...మరే ఇతర ప్రాజెక్టు అయినా కావచ్చు..అలాగే జరిగింది. పోలవరం నిర్వాసితులకు ఇప్పటికీ కనీసం ఇల్లు కూడా సక్రమంగా కట్టి ఇవ్వలేదు. గుంజుకున్న భూములకు భూములు ఇవ్వలేదు. మల్లన్నసాగర్ రైతుల గతి కూడా అంతే అయ్యింది. ప్రజెక్టు వచ్చాక భూములు ఉన్నవారు, కొనుక్కున్న వారు బాగుపడ్డారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టు, ఔటర్ రింగ్ రోడ్డు...ఇలా చెప్పుకుంటూ పోతే... అనేక ఉదాహరణలు మన కళ్లకు కనబడుతున్నాయి. ఎక్కడా భూములు ఇచ్చిన వారు బాగపడలేదు. భూములు తీసుకున్న వారు, ఆ చుట్టుపక్కల కొనుక్కున్న వారు మాత్రమే బాగుపడ్డారు. ఇప్పుడు కూడా లగచర్లలో ఏర్పాటయ్యే ఫార్మా కంపెనీ ద్వారా కూడా అదే జరుగుతుంది. అందువల్ల భూసేకరణ పద్ధతి మారాలి. అవసరం కోసం భూములు ఫార్మా పరిశ్రమలు పెట్టే వారే కొనుక్కోవాలి. ఫార్మకంపెనీలకు భూసేకరణ ద్వారా భూములు ఇవ్వడం కాకుండా వేలం పాట ద్వారా కావాల్సిన భూములు కొనుగోలు చేసుకునేలా చేయాలి. కంపెనీలు పెట్టాలనుకునే వారు భూములు కొనుక్కునేలా చేయాలి. ఇకపోతే భూములన్నీ పరిశ్రమలకు కేటాయిస్తూ పోతే వ్యవసాయం దెబ్బతింటుందని గుర్తించాలి. రైతులను వ్యవసాయం చేసి, మనకు అసవరమైన ఆహారధాన్యలు పండించేలా ప్రోత్సహించాలి. మనదేశం నూనెల కోసం ఇతర దేశాలపై ఆధారపడుతోంది. దానినుండి బయటపడేందుకు మన భూమల్లో నూనెగింజలు పండించేలా రైతులను ప్రోత్సహిస్తే బంగారం పండుతుంది. వేరుశనగ, నువ్వులు, పొద్దు తిరుగుడు పంటలు పుష్కలంగా మన నేలల్లో పండుతాయి. ఈ పంటలను ప్రోత్సహిస్తే..అవసరాలు తీరడంతో పాటు, రైతులు ఆర్థికంగా బలోపేతం అవుతారు. వ్యవసాయాధారిత కుటీర పరిశ్రమలతో నిరుద్యోగులకు ఉపాధి కల్పించ వచ్చు. ఉపాధి, ఉద్యోగాలకు పరిశ్రమలే రావాల్సిన అవసరం లేదు. వ్యవసాయం, అనుబంధ రంగాలను ప్రోత్సహిస్తే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కాగలదు. నిరుద్యోగ సమస్య తీరగలదు. లగచర్ల విషయానికి వస్తే రైతులను సంప్రదించాలి. అఖిలపక్షంలో చర్చించాలి. అసలు ఫార్మా అవసరమా లేదా అన్నది కూడా విస్తృతంగా చర్చించాలి. ఇప్పటికే కాలుష్యంతో చస్తున్నాం. ఈ ఫార్మా కంపెనీతో కాలుష్యం పెరుగుతుంది. అందువల్ల బిఆర్ఎస్ అనుసరించిన నిరంకుశ విధానాలను రేవంత్ సర్కార్ విడనాడాలి. రైతులను రోడ్డున పడేసే కార్యక్రమాలను పక్కన పెట్టాలి. జీవనాధారమైన భూములు లాక్కొని అభివృద్ధి చేస్తామంటే... నమ్మడానికి లేదు. భూములు ఇచ్చిన రైతులు కుటుంబంతో ఎక్కడికి పోవాలి? ఎలా బతకాలి? అన్నది కూడా ఆలోచన చేయాలి. మమ్మల్ని చంపినా మా భూములివ్వం... ఇంచుభూమిని కూడా వదులుకోం అని లగచర్లతోపాటు సమీపంలోని పెచ్చెర్లగడ్డ తండా, ఆర్బీ తండా బాధిత రైతు కుటుంబాలు మొత్తుకుంటున్న వేళ, పాలకులు వారి గురించి ముందు ఆలోచించాలి. మీడియా ముందుకు వచ్చిన వారి గోడును వినాలి. వారి భూములు తీసుకోవాల్సి వస్తే..భూమికి భూమి ఇవ్వాలి. అలాగే ఇల్లుకు ఇల్లు ఇవ్వాలి. దాంతో పాటే పరిహారం కూడా ఇవ్వాలి. అల ఇవ్వడానికి వారిని ఒప్పించాలి. అంతేగాని బలవంతంగా భూసేకరణ సరికాదు. మా ఇండ్ల వద్దకొచ్చి.. మీ భూములు ఇచ్చేయండి, ఫార్మా కంపెనీ పెడుతున్నమని చెప్తున్నారు. సర్వేల పేరుతో రోజూ మా ఇండ్ల చుట్టూ తిరుగుతున్నరు. అధికారులు కూడా మా భూములు తీసుకుంటా మని బెదిరిస్తున్నరు. మాకు ఫార్మా కంపెనీ అక్కర్లేదు.. కంపెనీ పెడితే మా భూములు నాశమవుతాయని ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతుల బాధలను ఆలోచించాలి. ఉన్న భూములను సర్కారు లాక్కుంటే తామెలా బతకాలని బాధితులంతా గోడు వెళ్లబోసుకున్నారు. తమ ప్రాణాలు పోయినా భూములు ఇవ్వబోమని తేల్చి చెప్పారు. నోటీసులు కూడా ఇవ్వలేదని స్పష్టంగా చెప్తున్నారు.. ఫార్మా ఎందుకు పెడుతున్నారో చెప్పలేదని వారు తెలిపారు. 9 నెలలుగా ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోలేదని బాధితులే అంటున్నారు. ఈ ఫార్మా సిటీ వల్ల మాకున్న భూమి, ఇల్లుతో సహా సర్వం పోతుందని వాపోతున్నారు. పుట్టిన నాటి నుంచి ఈ భూములతో మాకు అనుబంధం ఉంది. ఒక్కసారిగా భూములు ప్రభుత్వానికి అప్పజెప్పాలని అంటే మేం ఎక్కడికి వెళ్లాలి, ఎలా బతకాలని వారు వేస్తున్న ప్రశ్నలకు నేరుగా సిఎం రేవంత్ రెడ్డి, అధికారులు సమాధానం ఇవ్వాలి. మాకున్న పొలమే మాకు జీవనాధారం. ఫార్మా కంపెనీ కోసం మా పొలాలు కావాలని అడగడం సరికాదు. నోటికాడి కూడును లాక్కునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఉన్న భూమి పోతే ఎలా బతకాలి? అధికారులొచ్చి ఫార్మా కంపెనీకి భూములియ్యమంటున్నారు. మీకు మా భూములే దొరికాయా. ఉన్న భూములు ఇచ్చేసి మేమెలా బతకాలి? అలాగని మా భూములు తీసుకుంటామంటే అస్సలు ఊరుకునేది లేదు. జానెడు భూమికి కొట్టుకుసచ్చే రోజులివి. నాకున్న భూమి మొత్తం ఇవ్వమంటే ఎలా? అంటూ ఒక్కో కుటుంబం ఒక్కో గాథ వినిపిస్తోంది. నిజంగానే ఇది కన్నీటి వ్యథ. దీనిని అంతా ఆలోచించాలి. ప్రభుత్వమే తన విధానాలను మార్చుకోవాలి. రైతులను వేధించి భూములు తీసుకోవడం సిరికాదు. ఆర్ఆర్ ప్యాకేజీలు భూమికి భూమి, ఇంటికి ఇల్లు అన్న పద్ధతిలో ముందుకు రావాలి. లేదా భూములను అమ్ముకునే రైతుల నుంచి మాత్రమే సేకరించాలి. లేదా ప్రభుత్వ భూముల్లో మాత్రమే పరిశ్రమలు పెట్టాలి. అలా కాకుండా రైతుల భూములను గుంజుకుని పరిశ్రమలు పెడతామంటే కుదరదు. ప్రభుత్వ భూములను అమ్ముకుంటూ పోవడం వల్లనే ఇప్పుడీ దుస్థితి వచ్చిందన్నది కూడా గుర్తించాలి.

# హైదరాబాద్‌ను వేధిస్తున్న ట్రాఫిక్

### వర్షాకాలంలో వరదల్లా మారుతున్న రోడ్లు

### ఈ రెండు ప్రధాన సమస్యలపై ఫోకస్

### పక్కా ప్రణాళికకు సిద్ధం అవుతున్న సర్కార్

**హైదరాబాద్,నవంబర్15( వెలుతురు):**
విశ్వ నగరంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ ప్రధానంగా ట్రాఫిక్, వరదల సమస్యలను ఎదుర్కొంటోంది. నిత్యం ట్రాఫిక్ సమస్యలు తీవ్రంగా మారాయి. అలాగే వర్షాకాలంలో చిన్నపాటి వర్షానికే రోడ్లు నదులను తలపిస్తున్నాయి. ఈ రెండు అంశాలపై రేవంత్ సర్కార్ తీవ్రంగా ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. ట్రాఫిక్‌పై ఇప్పటికే చర్చ నడుస్తోంది. రోడ్లపైకి రోజూ వందలాదిగా కొత్త వాహనాలు రావడం కూడా తలనొప్పిగా మారింది. అలాగే ఇరుకు రోడ్లు కూడా ఇక్కట్ల పాటు చేస్తున్నాయి. ఈ క్రమంలో అవసరమైన చోట అండర్ పాస్‌లో, బ్రిడ్జిలు, రోడ్డు వెడల్పు వంటి కార్యక్రమాలు చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. దీనిని ట్రాఫిక్ పోలీస్ విభాగం పరిశీలిస్తోంది. యూటర్న్‌లు కూడా తీవక్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. తార్నాక యూ టర్న్ తొలగించాలని ఇటీవలే నిర్ణయించారు. అలాగే ఆర్టీసీ క్రాస్ రోడ్డు వద్ద కూడా యూటర్న్ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోంది. దీనిని కూడా తొలగించాలని కోరుతున్నారు. ఇలా నగరంలో అనేక చోట్ల, ప్రధానంగా మెట్రోల వద్ద యూటర్న్‌లు ట్రాఫిక్ కష్టాలను పెంచుతున్నాయి. ఇకపోతే వరదనీరు నేరుగా మూసీలో కలవకుండా నాలాలన్నీ ఆక్రమణలకు గురయ్యాయి. ఇప్పటికే మైడ్రా వీటిని పరిశీలించి నివేదిక సిద్ధంచేసింది. ఈ క్రమంలో ఆక్రమణల తొలగింపు, నాలాల విస్తరణ వంటి చర్యలను తీసుకోవాల్సి ఉంది. ఈ క్రమంలో వరద ముప్పు



నుంచి హైదరాబాద్ మహా నగరాన్ని రక్షించేందుకు మహా ప్రణాళిక సిద్ధమవుతోంది. నగరంలో మూసీకి ఇరువైపులా 15 వరకూ చెరువులు ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. వరద నీటిని తొలుత ఈ చెరువుల్లోకి, అక్కడ నుంచి మూసీలోకి మళ్లించడం ద్వారా వరద ముప్పును ఎదుర్కోవచ్చనే అలోచనతో ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. హైదరాబాద్‌లో ఇప్పటికే అనేక చెరువులు కబ్జాకు గురయ్యాయి. ఉన్నవాటిల్లో పూడిక పేరుకుపోయింది. చెరువుల్లోకి కలిసే నాలాలూ పూడిపోయాయి. అందుకే చెరువుల ప్రస్తుత సామర్థ్యం, వాటి పునరుద్ధరణకు తీసుకోవాల్సిన చర్యలపైనా అధ్యయనం చేస్తున్నారు. చెరువులకు చేరిన నీరు మూసీలో కలిసేలా వ్యూహరచన చేస్తున్నారు. మూసీ సుందరీకరణ పథకానికి ఇది ఊతమిస్తుందని అధికార వర్గాలు తెలిపాయి. నగరపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ కార్యాచరణ ప్రణాళిక రూపొంది స్తోంది. 2050 అవసరాలను దృష్టిలో ఉంచుకొని వివిధ అంశాలపై రూపొందిస్తున్న మహా ప్రణాళికలో వరద మళ్లింపే కీలకమైనది. ఫిబ్రవరి నెలాఖరుకల్లా ఈ ప్రణాళిక సిద్ధం కానుందని సమాచారం. గతంలో ఎన్నడూ లేని విధంగా ఉన్నట్లుండి ఒకేసారి కుండపోత వర్షం కురుస్తుండడంతో నగర రోడ్లు నదులను తలపిస్తు న్నాయి. వరదపోయే మార్గాలు మూసుకుపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. గతంలో హైదారాబాద్,ఇటీవల విజయవాడలో జరిగిన వరద బీభత్సం తెలిసిందే. 2020 సంవత్సరంలో హైదరాబాద్ కూడా ఇలానే వరదలతో వణికిపోయింది. రాబోయే రోజుల్లో ఇలాంటి పరిస్థితులు మరింతగా ఉండే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో వరదల నుంచి హైదరాబాద్‌ను రక్షించేందుకు నగరపాలక పరిపాలన, పట్టణాభివృద్ధిశాఖ ప్రణాళిక సిద్ధం చేస్తోంది. 2050 నాటికి అవుటర్ రింగు రోడ్డు పరిధిలో అభివృద్ధి చెందే నగరం అవసరాలను దృష్టిలో ఉంచుకొని రూపొందిస్తున్న ఈ ప్రణాళికలో వరద మళ్లింపు కీలకమైనది. హైదరాబాద్‌లో ఇప్పుడున్న నాలా వ్యవస్థ రోజుకి 8 సెంటీమీటర్ల వర్షాన్ని మాత్రమే తట్టుకోగలదు. ఒక్క వర్షానికే హైదరాబాద్‌లోని లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం అవుతున్నాయి. రోజుల తరబడి బురదతో జనం అల్లాడిపోయారు.

# చివరిదశకు మహారాష్ట్ర ఎన్నికల పోరు

### నాందేడ్ తదితర ప్రాంతాల్లో పవన్ కళ్యాణ్ ప్రచారం

**అమరావతి,నవంబర్15( వెలుతురు):**
మహారాష్ట్ర ఎన్నికల ప్రచారం చివరి దశకు చేరింది. ప్రచార గడువు పద్దెనిమిదో తేదీన సాయంత్రం ముగియనుంది. సమయం ముగియడంతో పెద్ద ఎత్తున సభలు, సమావేశాలు నిర్వహించడానికి బీజేపీ నేతలు ఏర్పాట్లు చేశారు. మరోమారు అక్కడ అధికారం సాధించేందుకు బిజెపి తనముందున్న అన్ని అస్త్రాలను వినియోగిస్తోంది. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ తరపున ఎన్డీఏ నేతలు రంగంలోకి దిగుతున్నారు. చంద్రబాబుతో పాటు పవన్ కల్యాణ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు మహారాష్ట్ర వెళ్తున్నారు. శని, ఆదివారాల్లో పవన్ కల్యాణ్ నాందేడ్‌తో పాటు ఇతర ప్రాంతాల్లో విస్తృతంగా ప్రచారం చేయనున్నారు. మహారాష్ట్రలో తెలుగు వారు ఉన్న పలు ప్రాంతాల్లో పవన్ కల్యాణ్ ప్రచారం సాగనుంది. నాందెడ్‌లో తెలుగు మూలాలున్న ప్రజలు ఎక్కువగా ఉన్నారు. అందుకే వీరిని ఆకట్టుకునేందుకు పవన్ కల్యాణ్‌తో ప్రచారం చేయించాలని నిర్ణయించారు. పవన్ కల్యాణ్ నాందేడ్ ప్రాంతంలో మొత్తం మూడు బహిరంగసభల్లో పాల్గొంటారు.



ఇతర ప్రాంతాల్లోనూ వారి పర్యటన ఉంటుంది. పవన్ కల్యాణ్‌తో పాటు మంత్రి సత్యకుమార్ కూడా ఈ ప్రచారంలో పాల్గొంటారు. నాందేడ్‌కు బీజేపీ తరపున ఎన్నికల ఇంచార్జ్‌గా ఏపీ బీజేపీ ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి వ్యవహరిస్తున్నారు. పవన్ కల్యాణ్ ప్రచారం అంశాన్ని సోషల్ మీడియాలో ధృవీకరించారు. ఏపీ బీజేపీ ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి గత నెల రోజులుగా నాందేడ్‌లోనే బీజేపీ ఎన్నికల ప్రచారాన్ని సమన్వయం చేసుకుంటున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సహా బీజేపీ ముఖ్య నేతలు అంతా ఇప్పటికే ఒక విడత నాందేడ్‌లో ప్రచారం పూర్తి చేశారు. పవన్ కల్యాణ్, సత్యకుమార్ నాందేడ్ ప్రాంతంలో మూడు సభల్లో పాల్గొంటారు. ఇతర ప్రాంతాల్లోనూ విస్తృతంగా ప్రచారం చేస్తారు. పవన్, సత్యకుమార్ ప్రచారం వల్ల బీజేపీ విజయావకాశాలు మరింత మెరుగుపడి అభ్యర్థుల మెజార్టీలు భారీగా పెరుగుతాయని ఎన్నికల ఇంచార్జ్ విష్ణువర్ధన్ రెడ్డి ధీమా వ్యక్తం చేస్తున్నారు. నాందేడ్ ప్రాంత అభివృద్ధి, అక్కడి ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని బీజేపీ కూటమి చేసిన కృషి ఇక్కడి ప్రజలు మరోసారి బీజేపీ కూటమిని ఆదరిస్తారని నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. నాందేడ్ ఎన్నికల ఇంచార్జిగా బీజేపీ నాయకత్వం బాధ్యతలు అప్పగించిన తర్వాత నెల రోజులుగా అక్కడ ప్రచారాన్ని సమన్వయం చేసుకుంటున్నానని బీజేపీ విజయం ఎలాంటి డౌట్ లేదని ఆయన అంటున్నారు.

# ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కార్తీక పౌర్ణమి శోభ

### భక్తుల రాకతో ఆలయాలు కిటకిట

### వేకవ జామునుంచే నదీ స్నానాలు

### దీపాలు వెలగించి మొక్కులు తీర్చుకున్న మహిళలు

**హైదరాబాద్/విజయవాడ,నవంబర్15( వెలుతురు):**
కార్తీక పౌర్ణమి పర్వదినంతో ప్రముఖ ఆలయాలకు, నదీతీరాలకు భక్తులు పోటెత్తారు. కార్తిక పౌర్ణమి సందర్భంగా శైవ క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాన్నాయి. వేకువజాము నుంచే భక్తులు ఆలయాలకు పోటెత్తారు. సముద్ర, నదీతీరాల్లో పుణ్యస్నానాలు ఆచరించి మొక్కులు తీర్చుకున్నారు. వేకవ జామునే నదీతీర ప్రాంతాల్లో పుణ్యస్నానాలు ఆచరించి ఆలయాల్లో అభిషేకాలు నిర్వహించారు. అటు శైవాలయాలు, ఇటు వైష్ణవాలయాలు కిటకిటలాడాయి. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆధ్యాత్మిక శోభన సంతరించుకుంది, తెల్లవారుజాము నుంచే గోదావరి స్నానాలకు, శివాలయాలకు పోటెత్తారు భక్తులు. రాజమండ్రి పుష్కర్ ఘాట్ వద్ద గోదావరి పుణ్యస్నానా కోసం జల్లు స్నానాలను ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కార్తీక శుద్ధ పౌర్ణమి లేదా కార్తీక పున్నమి గా పిలవబడే కార్తీకమాసంలో శు క్లపక్షంలో పున్నమి తిథి దీపావళి పండగ వెళ్ళిన 15వ రోజు వస్తుంది. హిందువులు అత్యంత పరమ పవిత్రమైన కార్తీక మాసంలోని పౌర్ణమి తిథి కావడంతో శివాలయాలకు , శైవ వక్షేత్రాలైన ద్రాక్షారామం, సామర్లకోట, పిఠాపురం పాదగయ, కోనసీమలో పలు పుణ్యక్షేత్రాలకు చేరుకుని పెద్ద ఎత్తున దీపాలు వెలిగించారు, మహాభారత కథనాన్ని అనుసరించి కార్తికేయుడు తారకరుని సంహరించిన రోజునే కార్తీక పౌర్ణంగా పిలుస్తారని పురాణాలు చెబుతున్నాయి. మహాశివరాత్రి తర్వాత శివుడికి అత్యంత ప్రీతికరమైన రోజుగా కార్తీకమాసం అంటారు. కార్తీక పౌర్ణమి రోజున చేసే నదీ స్నానం దీప దానం, శివాయల దర్శనం, విశేష పూజలు చేస్తే ఎంతో పుణ్యం ఫలమని నమ్మకం. ఈ నెల అంతా కార్తీక మహా పురాణాన్ని పారాయణం చేస్తారు. దేవాలయాలో కార్తీక పురాణ శ్రవణం ఏర్పాటు చేస్తే ఎంతో పుణ్యఫలం అని బ్రాహ్మణులు చెబుతున్నారు, వెయ్యిళ్ల రాక్షసుల పాలన అంతరించిన సందర్భంగా మహాశివుడు తాండవం చేశాడని పురాణాలు కూడా చెబుతున్నాయి. అందుకే కార్తీక పౌర్ణమి రోజు గోదావరి స్నానం నదీ స్నానమాచరించి శివుడికి ప్రత్యేక పూజలు చేయడానికి ఆలయాలకు క్యూ కట్టారు భక్తులు. శివాలయంలో 365 ఒత్తులతో కూడిన దీపాన్ని వెలిగిస్తే పుణ్యఫలం దక్కుతుందని నమ్మకం. దీంతో గోదావరి జిల్లాల్లోని




ఆధ్యాత్మిక కేంద్రాలన్నీ భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ఇకపోతే విజయవాడ కృష్ణాఘాట్, విశాఖ బీచ్, శ్రీశైలం,శ్రీకాళహస్తి, తిరుపతిల్లో లక్షవల్లుతు వెలగించారు. స్వామికి అభిషేకాలు చేయించారు. కాళేశ్వరం, ధర్మపురి, బాసర గోదావరి తీరాల్లో భక్తులు పోటెత్తారు. ఉదయమే భక్తులు నదీస్నానాలు ఆచరించి పూజలు చేశారు. ఉసిరి దీపాలను వెలగించారు. అమరావతిలో కృష్ణమ్మ చెంత మహిళలు తెప్పలు వదిలారు. సూర్యలంక, చీరాల, చినగంజాం, పెదగంజాం సముద్ర తీరాల్లో పెద్ద సంఖ్యలో ప్రజలు స్నానమాచ రించారు. దక్షిణ కాశీగా పేరొందిన శ్రీశైలంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ద్రాక్షారామం, కోటప్పకొండ, శ్రీకాళహస్తి, మహానంది తదితర పుణ్యక్షేత్రాల్లో భక్తుల రద్దీ నెలకొంది.

## కాంగ్రెస్ విజయోత్సవ వేడుకలకురంగం సిద్ధం

### ఏడాది పాలనపై ఫోకస్ పెట్టేలా కార్యక్రమాలు

**హైదరాబాద్,నవంబర్15( వెలుతురు):**
తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి చేసుకుంటున్న క్రమంలో విజయోత్సవాలు ఘనంగా నిర్వహించబోతున్నారు. ఏడాలిలో ప్రభుత్వం సాధించిన విజయాలు, చేపట్టిన కార్యక్రమాలు తదితరాలను ఫోకస్ చేస్తూ కార్యక్రమాలను రూపొందిస్తున్నారు. డిసెంబర్ 7వ తేదీకి రేవంత్ సర్కారు ఏర్పడి ఏడాది కావొస్తున్న నేపథ్యంలో.. ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణంలో ప్రజా పాలన విజయోత్సవాలు నిర్వహించాలని నిర్ణయించింది ప్రభుత్వం. ఈమేరకు ప్రజాపాలన- విజయోత్సవాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష చేశారు. ప్రజాపాలన-విజయోత్సవాల్లో శాఖలవారీగా, విభాగాల వారీగా ప్రభుత్వం తొలి ఏడాదిలో సాధించిన విజయాలను, చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎం ఆదేశించారు. ఈసందర్భంగా డిసెంబర్ 9 వరకు ప్రజాపాలన విజయోత్సవాలపై చేపట్టే కార్యక్రమాలను సీఎంకు అధికారులు వివరించారు. ఈ నెల 19న వరంగల్ వేదికగా.. 22 జిల్లాల్లో ఇందిరా మహిళాశక్తి భవనాలకు శంకుస్థాపన చేస్తారు. విజయోత్సవాల్లో భాగంగా వరంగల్, కరీంనగర్.. మహబూబ్‌నగర్ జిల్లాల్లో



సీఎం రేవంత్ బహిరంగ సభలు నిర్వహిస్తున్నారు. ఇక డిసెంబర్ 7,8,9 తేదీల్లో విజయోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేలా ప్లాన్ చేసింది. డిసెంబర్ 7న ట్యాంక్‌బండ్‌పై , 8న సచివాలయంలో .. 9న నెక్లెస్ రోడ్‌లో విజయోత్సవ వేడుకలు జరపనున్నారు. విజయోత్సవాల్లో భాగంగా డిసెంబర్ 9న సచివాలయంలో తెలంగాణతల్లి విగ్రహావిష్కరణ చేయనున్నారు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు రాష్ట్రవ్యాప్తంగా మహిళలను ఆహ్వానించాలని నిర్ణయించారు. మహిళా సాధికారత, రైతుల సంక్షేమాన్ని సభల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రభుత్వం భావిస్తోంది. అలాగే నియోజకవర్గాల వారీగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించింది. దీంతో రాష్ట్రమంతా పండుగ వాతావరణం నెలకొననుంది.

## సెకండ్ హ్యాండ్ ద్విచక్ర వాహనాలు అమ్మే మార్కెట్ ను సందర్శించిన శాసనసభ్యులు దానం నాగేందర్, జి.రామన్ గౌడ్



**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 15:**
శుక్రవారం రోజున ఖైరతాబాద్ శాసనసభ్యులు దానం నాగేందర్ మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి.రామన్ గౌడ్ మరియు ఇతరు నాయకులు కలిసి హిమాయత్ నగర్ డివిజన్లోని కింగ్ కోటి లో ఉన్న సెకండ్ హ్యాండ్ ద్విచక్ర వాహనాలు అమ్మే మార్కెట్ను సందర్శించి అక్కడ వాళ్ళు ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకొని ట్రాఫిక్ వాళ్ళతో మాట్లాడి ఆ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు



**తుర్కయంజాల్,వెలుతురు: నవంబర్ 15**
శివునికి, విష్ణు కి ఎంతో ఇష్టమైన కార్తీకమాసం దకార్తిక పూర్ణిమ సందర్భంగా తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని పలు దేవాలయాలు శ్రీరామ్ నగర్ కాలనీ రామాలయం దేవాలయం, సూరజ్ నగర్ హనుమాన్ దేవాలయం, ఏవి నగర్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, రాగన్నగూడ గణేష్ టెంపుల్, మన్నెగూడ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయలు భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుంచే దేవాలయాలకు భక్తుల తాకిడి మొదలైంది. ప్రత్యేకమైన పూజలు చేసి దీపాలు వెలిగించి భక్తులు కోడె మెక్కులు చెల్లించుకున్నారు.

## నేడు ఈ ప్రాంతాలకు విద్యుత్ అంతరాయం

**తుర్కయంజాల్, వెలుతురు : నవంబర్ 15**
తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని పలు కాలనీలలో విద్యుత్ శాఖ మన్నెగూడ లో ఫీడ్డర్ మరమ్మతులు, ట్రీ కటింగ్ కారణంగా ఎన్.ఎస్ .ఆర్ నగర్ కాలనీ, సాయి టౌన్షిప్, శ్రీ సాయి హ్యాపీ హోమ్స్, మై హోమ్స్ ఫ్రెండ్స్ కాలనీ, ప్రముఖ్ టౌన్షిప్, శ్రీ వేంకటాద్రి టౌన్షిప్, అవివా హోమ్స్, యం.యం.కుంట, విలేజ్ పరిసర ప్రాంతాల్లో ఉదయం 11గంటల నుండి సాయంత్రం 4:30 గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపి నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ శాఖ అధికారులు తెలియజేశారు.

## ఎన్టీఆర్ నగర్ శ్రీ నల్ల పోచమ్మ ఆలయానికి జిల్లా గణేష్ విరాళం...



**కూకట్ పల్లి నవంబర్ 15 వెలుతురు:**
శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆల్విన్ కాలనీ డివిజన్ లో గల ఎన్ టి ఆర్ నగర్ శ్రీ నల్లపోచమ్మ, ఎల్లమ్మ అమ్మవారి ఆలయానికి స్థానిక సీనియర్ నాయకుడు జిల్లా గణేష్ విరాళంగా 20 వేల రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా కార్తీక పూర్ణమి సందర్భంగా ఆలయ కమిటి సబ్యులు మలేష్, నాగరాజు, సాయి, తదితరుల సమక్షంలో విరాళాన్ని అందజేశారు. ఈ ఆలయం నిర్మాణదశలో ఉన్నందున దాతలు ఆలయ కమిటీ సభ్యులకు సహకరించి ఆలయ నిర్మాణంలో భగస్వామ్యులు అవ్వాలని వారు కోరారు.

## లగచర్ల ఘటనలో బీఆర్ఎస్ కుట్ర

### రైతులను రెచ్చగొడుతున్న కేటీఆర్, హరీశ్‌రావు : మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, నవంబర్ 15 ( వెలుతురు):**



లగచర్ల ఘటన బీఆర్ఎస్ పార్టీ కుట్రేనని, మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు రైతులను రెచ్చగొడుతున్నారని మంత్రి దుద్ధిల్ల శ్రీధర్ బాబు ఆరోపించారు. ఆర్థిక ఇబ్బందులూ ఉన్నా రైతులకు ఇచ్చిన ప్రతి మాట నిలబెట్టుకుంటామని అన్నారు. ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసి తమకు అప్పగించారని విమర్శించారు. అయినా తాము నిధులు సమకూర్చుకుంటున్నామని చెప్పారు. హరీష్ రావు ఆందోళన పడాల్సిన అవసరం లేదన్నారు. ఈరోజు(శుక్రవారం) గాంధీభవన్‌లో మంత్రి శ్రీధర్ బాబు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. “సన్నాలు పండించిన ప్రతీ రైతుకు బోనస్ ఇస్తాం. రైతులు ఎవరు చింతించవద్దు..అందరికీ బోనస్ ఇస్తాం. ధాన్యం సేకరించిన వారం రోజుల్లోపే రూ.500 బోనస్ ఇస్తాం.సూచనలు చేయండి కానీ దుష్ప్రచారం చేయకండి. ప్రభుత్వ అధికారులను తరిమి కొడతామని అగ్ర నేతలు చెప్పారు. అధికారులపై దాడి చేస్తే ఖండిచకుండా ఆహ్వానిస్తారా. కలెక్టర్ గ్రూప్ వన్ అధికారిని చంపే ప్రయత్నం జరిగిందా లేదా. ప్రజాస్వామికంగా మేము ముందుకు వెళ్తున్నాం. భయభ్రాంతులకు గురి చేస్తాం, యంత్రాంగాన్ని భయపెడతాం అంటే కరెక్టేనా. ప్రభుత్వాన్ని అస్థిర పరిచే కుట్ర జరుగుతోంది. బీఆర్ఎస్ , బీజేపీ కలిసి కుట్ర చేస్తున్నాయి” అని మంత్రి దుద్ధిల్ల శ్రీధర్ బాబు విమర్శించారు.

## డ్రైనేజ్ అవుట్ లెట్ కోసం భూములను ఇచ్చే రైతులకు పరిహారం

- ఎల్ బి నగర్ ఎంఎల్ఏ సుధీర్ రెడ్డి ని కలిసిన రైతులు

**వెలుతురు, ఎల్ బి నగర్, నవంబర్ 15:**
ఎల్ బి నగర్ నియోజక వర్గం,దబి.ఏన్.రెడ్డి.నగర్ డివిజన్ శివారు కాలనీల డ్రైనేజీ అవుట్ లెట్ కోసం సాహెబ్ నగర్ గ్రామ రైతులతో తన కార్యాలయంలో మూడు రోజుల క్రితం సమావేశం అయిన ఎల్.బి.నగర్ ఏ మ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఇందులో భాగంగా కొందరు రైతులు తమ కు నష్టపరిహారం ఇవ్వాలని కోరిన నేపథ్యంలో శుక్ర వారం ఏమ్మెల్యే కార్యాలయంలో ఎల్.బి.నగర్ జోన్ సిటీ ప్లానర్ శ్రీనివాస్ యాదవ్ మరియు టౌన్ ప్లానింగ్ ఏ.సీ.పీ.శ్యామ్సాన్ లను తన కార్యాలయానికి పిలిపించి వారికున్న అనుమానాలు నివృత్తి చేసిన ఏ మ్మెల్యే సుధీర్ రెడ్డి,ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ సాగర్ కాంప్లెక్స్ నుండి వచ్చే వరద నీటిని కాప్రాయ్ చెరువులోకి రాకుండా గుర్రంగూడ ఫారెస్ట్ నుండి విపశ్యన ధ్యాన కేంద్రం మీదుగా దిగువన ఉన్న శ్రీ గాయత్రినగర్,పాపిరెడ్డి కాలనీ



మరియు క్రిస్టల్ విల్లాస్ మీదుగా తీసుకెళ్లి మునగనూర్ మీదుగా అంబర్ పేట్ శివారులో కలిపి బి.ఎన్.రెడ్డి.నగర్ శివారు 21 కాలనీలలో నెలకొన్న వరద మరియు డ్రైనేజీ సమస్య తీర్చడానికి ఒక ప్రణాళిక చేయడం జరిగిందన్నారు,ఇందులో భాగంగా ఈ ట్రంక్ లైన్ పనులు క్రిస్టల్ విల్లాస్ ఎదురుగా ఉన్న రైతుల పొలాల వరకు వచ్చి ట్రంక్ లైన్ పనులు ఆగిపోవడం జరిగిందన్నారు, కాగా రైతులకు తగు నష్టపరిహారం ఏ విధంగా ఇస్తే బాగుంటుందని అధికారులను అడిగి రైతులకు వివరించడం జరిగిందన్నారు,అధికారులు మాట్లాడుతూ రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,ప్రభుత్వం నుండి తగు నష్టపరిహారం ఇప్పించడం జరుగుతుందని తెలిపారు. రైతులు సహకరిస్తే త్వరలోనే ఈ ట్రంక్ లైన్ సమస్య ఒక కొలిక్కి వస్తుందని రైతులకు విజ్ఞప్తి చేశారు.దానికి రైతులు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో భారస పార్టీ డివిజన్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి,రైతులు జక్కిడి మోహన్ రెడ్డి,జక్కిడి శేఖర్ రెడ్డి,జక్కిడి శ్రీనివాస రెడ్డి,జక్కిడి సుధాకర్ రెడ్డి,జక్కిడి ప్రభాకర్ రెడ్డి,జక్కిడి హర్షవర్ధన్ రెడ్డి,జక్కిడి శ్రీకాంత్ రెడ్డి తదితర రైతులు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ నియోజకవర్గం కి 303 కోట్లు నిధులు మంజూరు

**కంటోన్మెంట్ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తాం**

**దోభి ఘాట్ లో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మిస్తాం**

**కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ కికంటోన్మెంట్ ప్రాంత ప్రజలకు హామీ ఇచ్చిన మంత్రి పొనం ప్రభాకర్**

**వెలుతురు కంటోన్మెంట్ నవంబర్ 15:**
సికింద్రాబాద్ కంటోన్మెంట్ లోని దోభీగాట్ గ్రౌండ్ లో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మించడానికి ప్రతిపాదించిన నేపథ్యంలో రాష్ట్ర రవాణా బిసి వెల్ఫేర్ మంత్రి పొన్నం ప్రభాకర్ స్థానిక ఎమ్మెల్యే శ్రీ గణేష్ కంటోన్మెంట్ సిఇఓ మధుకర్ నాయక్ తో కలిసి గ్రౌండ్ ను పరిశీలించారు తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడల అభివృద్ధి మీద ప్రత్యేక శ్రద్ధ పెట్టారని ఈ నేపథ్యంలోనే క్రీడలను క్రీడాకారులను ప్రోత్సహించడాని కి యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నారన్నారు ఎమ్మెల్యే శ్రీగణేష్ కంటోన్మెంట్ ప్రాంతం క్రీడాకారులకు పెట్టింది పేరు అయిన నేపథ్యంలో ఈ ప్రాంతంలో క్రీడలను ప్రోత్సహించడానికి ధోబిఘాట్ గ్రౌండ్ లో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మించ తలపెట్టినట్టు ఎమ్మెల్యే తెలిపారు అలాగే కంటోన్మెంట్ ప్రాంతంలో రోడ్ల విస్తరణలో భాగంగా రాజీవ్ రహదారిలో ఓఆర్ఆర్ జంక్షన్ వద్ద



పారడైజ్ జంక్షన్ నుంచి శామీర్ పేట వరకు పారడైజ్ నుంచి డైరీ ఫామ్ రోడ్ వరకూ నిర్మిస్తున్న రెండు ఎలివేటెడ్ కారిడార్ ల నిర్మాణం కోసం సేకరించిన డిఫెన్స్ లాండ్ కు బదులుగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి 303.62 కోట్లు చెల్లిస్తుంది ఈ నిధులను కూడా కన్సాలిడేటెడ్ ఫండ్ ఆఫ్ ఇండియాకు చెల్లించే బదులుగా కంటోన్మెంట్ అభివృద్ధికి వినియోగించడాని కి రాష్ట్రం ప్రభుత్వం కేంద్రాన్ని ఒప్పించిందన్నారు ఈ నిధులతో కంటోన్మెంట్ ప్రాంతంలో హెచ్ఎండబ్ల్యూఎస్ ఎస్ బి ఆధ్వర్యంలో అండర్ గ్రౌండ్ సివరేజ్ వ్యవస్థను అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో హస్మత్‌పేట నాలా పికెట్ నాలా లను కూడా అభివృద్ధి చేస్తాం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో ఈ ప్రాంతానికి ఎంపి గా ఉన్న నేపథ్యంలో ఆయన కు ఈ ప్రాంతం మీద పూర్తి అవగాహన ఉందని అందుకే ఆయన ఈ ప్రాంత అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తున్నారని ఆయనకు ధన్యవాదాలు తెలిపారు ఎమ్మెల్యే శ్రీగణేష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కి కంటోన్మెంట్ సిఇవో మధుకర్ నాయక్ కి అలాగే నిధులను కంటోన్మెంట్ అభివృద్ధికి సహకరిస్తున్న వారందరి కి కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ధన్యవాదాలు తెలిపారు.

## నేడు హయత్ నగర్ కోర్ట్ లో బార్ అసోసియేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్న జిల్లా జడ్జి

**వెలుతురు, హయత్ నగర్, నవంబర్ 15:**
హయత్ నగర్ బార్ అసోసియేషన్ నిర్మాణం పనులకు శనివారం నాడు రంగారెడ్డి జిల్లా జడ్జ్ ఎస్ , శశిధర్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారని హయత్ నగర్ కోర్ట్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బొడ్డు బిక్షపతి గౌడ్ తెలిపారు,హయత్ నగర్ కోర్టు ను సందర్శించిన న్యాయవాదుల పరస్పర సహకార సంఘం సంచాలకులు బాచిరెడ్డి సాయిరెడ్డి, హయత్ నగర్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు బొడ్డు బిక్షపతి గౌడ్ లు,కలిసి హయత్ నగర్ కోర్ట్ బార్ అసోసియేషన్ బిల్డింగ్ ను నూతనంగా నిర్మించుటకు న్యాయవాదుల పరస్పర సహకార సంఘం విడుదల చేసిన 7 లక్షల 50 వేల రూపాయల కు సంబంధించిన పత్రాలను అందజేసి, అదేవిధంగా స్థల పరిశీలన చేశారు, అందులో భాగంగా జిల్లా జడ్జి శశిధర్ రెడ్డి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు,ఈ సందర్భంగా హయత్ నగర్ కోర్టు కార్యనిర్వాహక సభ్యులు మరియు ప్రాక్టీస్ చేసే న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు,ఈ కార్యక్రమంలో హయత్ నగర్ కోర్టు అధ్యక్షులు బొడ్డు బిక్షపతి గౌడ్ ,న్యాయవాదుల పరస్పర సహకార



సంఘం సంచాలకులు బాచిరెడ్డి సాయి రెడ్డి ,కోర్టు సూపరిండెంట్ ధార రాములు ,లైబ్రరీ సెక్రెట సరీ మేకల సతీష్ ,గేమ్స్ సెక్రెటరీ మసీదు శివకుమార్ ,లేడీస్ సెక్రటరీ తూము సరిత ,కార్యవర్గ సభ్యులు అవనగంటి నాగిరెడ్డి, వేదం సాయి కృష్ణ, ఎర్రబెల్లి మహేందర్ రెడ్డి మరియు సీనియర్ న్యాయవాది రమణ, చిట్టి సతీష్ గౌడ్ తదితర న్యాయవాదులు పాల్గొన్నగా శని వారం జరిగే శంకుస్థాపన కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొనాలని భిక్షపతి గౌడ్ కోరారు,

## ఘనంగా కార్తీక పౌర్ణమి పూజలు

**కార్తీక మాసంలో శివారాధనకు ఎంతో ప్రతిష్ట ఉంది**

**కార్తీక మాసంలో ప్రత్యేక పూజలు చేయడం శుభప్రదం**

**పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి**



**మేడిపల్లి, వెలుతురు:**
కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి ముడంపల్లి పరిధిలో గల తాజ్ పూర్ త్రిలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి అనుగ్రహాన్ని పొందేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. తుంగతుర్తి రవి పూజా కార్యక్రమాలు నిర్వహించి



ఆలయ సత్కారాలను స్వీకరించారు. దర్శన అనంతరం తుంగతుర్తి రవి మాట్లాడుతూ.. కార్తీక మాసంలో శివారాధనకు ఎంతో విశిష్టత ఉందన్నారు.. ఈ రోజున ప్రత్యేక పూజలు చేయడం శుభప్రదమని ఆనందం వ్యక్తం చేశారు.. స్వామివారి ఆశీస్సులతో ప్రజలకు ఆరోగ్యం, శాంతి, సిరిసంపదలు కలగాలని ప్రార్థిస్తున్నాను అని తెలిపారు... అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు ఆయన.. ఈ కార్యక్రమం భక్తి శ్రద్ధల నడుమ, సాంస్కృతిక కార్యక్రమాలతో ఎంతో ఘనంగా నిర్వహించారు ఆలయ కమిటీ సభ్యులు.. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ 20వ డివిజన్ కార్పొరేటర్ కవిడె పోచయ్య, 11వ డివిజన్ కార్పొరేటర్ మద్ది యుగేందర్ రెడ్డి, తాజ్ పూర్ మాజీ సర్పంచ్ ఆంజనేయులు గౌడ్, ఉపసర్పంచ్ ర్యాకల శ్రీనివాస్, యాదాద్రి జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి గిరిప్రసాద్, సాయిలు, మహేష్, మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు..

## లగచర్ల దాడిలో మొదటి ముద్దాయి కేటీఆరే.. చేసిన తప్పుకు శిక్ష అనుభవించాల్సిందే

- టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం.



**కూకట్ పల్లి నవంబర్ 15 వెలుతురు:**
తెలంగాణ సమాజం ఎప్పటికీ కేటీఆర్ ఆడే నికృష్ట రాజకీయ క్రీడను సహించదు అని టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం పేర్కొన్నారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ సీఎం రేవంత్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ శుక్రవారం గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సత్యం శ్రీరంగం మాట్లాడుతూ తెలంగాణలో నికృష్టమైన రాజకీయ క్రీడకు కేటీఆర్ తెర తీశారని, అధికారం పోయిందనే అక్కసుతో కేటీఆర్ అనువనువు ప్రభుత్వ కార్యక్రమాలను అడ్డుకోవడమే ఎజెండాగా బిఆర్ఎస్ కుట్ర పన్నుతోందని విమర్శించారు. తెలంగాణ రైతాంగం మీకు ఓట్లు వేయలేదని వారిమీద కక్షకట్టి కేటీఆర్ రెచ్చగొడుతున్నారని, గుమ్మడికాయ దొంగ ఎవరు అంటే కేటీఆర్ భుజాలు తడుముకుంటున్నారని, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ద్వారా కేటీఆర్ లగచర్ల కుట్ర చేసారని అన్నారు. మల్లన్నసాగర్ కోసం గత ప్రభుత్వం 12 గ్రామాల ప్రజలను బెదిరించి, దౌర్జన్యం చేసి భూసేకరణ చేసిందని, పదేండ్లు రాష్టంలో అప్రకటిత ఎమర్జెన్సీ బిఆర్ఎస్ అమలు చేసిందని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు సొంత పార్టీ నేతలు ఒక్కరితో అయిన మాట్లాడారా, బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కూడా కేటీఆర్ ను నమ్మడం లేదన్నారు, అభివృద్ధిని అడ్డుకోవడానికి కేటీఆర్ నీచాతి నీచమైన కుట్రలకు పాల్పడుతున్నాడని, దళిత, గిరిజన, బీసీ బిడ్డల జీవితాల్లో వెలుగులు నింపడానికీ, ఉపాధి కల్పనకు ప్రభుత్వం కొడంగల్ లో భూ సేకరణ జరుపుతుందని అన్నారు. కాలుష్య రహిత ఫార్మా విలేజ్ లో తీసుకురావడం ప్రభుత్వ ఆలోచనని, పరిశ్రమలు వస్తే తెలంగాణ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందనే కేటీఆర్ కుట్రలు పన్నుతున్నారని అన్నారు.

## ఇస్రోకు ఆర్థిక మద్దతు అంతంత మాత్రంగానే..?

### ఇస్రో 55 పెట్టుబడులు నాసాకు ఒక్క బడ్జెట్‌తోనే సమానం

**న్యూఢిల్లీ, నవంబర్ 15 ( వెలుతురు):**
చంద్రయాన్, మంగళ్‌యాన్‌లతో సామాన్యులను సైతం సైన్స్ వైపు ఆకర్షించిన భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో)కు ఆర్థిక మద్దతు అంతంత మాత్రంగానే ఉంది. 2014-2024 మధ్య కాలంలో మన దేశ జీడీపీకి అంతరిక్ష రంగం నుంచి 60 బిలియన్ డాలర్లు సమకూరింది. జాతీయ రోదసి దినోత్సవం సందర్భంగా కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ గురువారం విడుదల చేసిన నివేదిక ప్రకారం, రోదసి రంగంలో 400కుపైగా ప్రైవేట్ కంపెనీలు ఉన్నాయి. వీటి వల్ల 6.3 బిలియన్ డాలర్ల రెవెన్యూ వస్తుండగా, 47 లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభించాయి. ప్రపంచంలో అతి పెద్ద రోదసి ఆర్థిక వ్యవస్థల్లో మన దేశం ఎనిమిదో స్థానంలో ఉంది. 2024నాటికి మన దేశ అంతరిక్ష ఆర్థిక వ్యవస్థ విలువ సుమారు రూ.6,700 కోట్లు. ప్రపంచ అంతరిక్ష ఆర్థిక వ్యవస్థలో ఇది 2-3 శాతం కాగా, వచ్చే దశాబ్దానికి దీనిని 10 శాతానికి పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అయితే నాసా బడ్జెట్ కన్నా ఇస్రో బడ్జెట్ 15




రెట్లు ఎక్కువ. ఇస్రోను స్థాపించి 55 ఏండ్లు అవుతున్నది. ఈ మొత్తం కాలంలో ఇస్రో పెట్టుబడులు నాసా ఒక ఏడాది బడ్జెట్ కన్నా తక్కువ. ఇస్రో ప్రస్తుత వార్షిక బడ్జెట్ సుమారు 1.6 బిలియన్ డాలర్లు కాగా, నాసా వార్షిక బడ్జెట్ 25 బిలియన్ డాలర్లు. ఇస్రో చైర్మన్ సోమనాథ్ ఇటీవల కర్ణాటక విద్యార్థులతో మాట్లాడుతూ, అంతరిక్ష రంగంలో భాగస్వాములైన దేశాలతో ఆధిపత్యం కోసం పోరాడటం కన్నా దేశానికి సేవ చేయడంపైన మాత్రమే ఇస్రో దృష్టి సారించిందన్నారు.

## తెలుగుదేశం పార్టీ తెలుగు సభ్యత్వ కార్యక్రమానికి విచ్చేసిన నన్నూరి నర్సిరెడ్డి



**రామన్నపేట వెలుతురు న్యూస్ నవంబర్ 15**
తెలుగుదేశం పార్టీ కి విశిష్ట సేవలు అందించిన, సిరిపురం గ్రామ వాసులు నన్నూరి నర్సిరెడ్డి కి తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు డైరెక్టర్‌గా, నియమితులైన శుభ సందర్భంగా, ఈరోజు నకిరేకల్ లో జరిగిన తెలుగుదేశం పార్టీ 2024-2026 కు సంబంధించిన సభ్యత్వ కార్యక్రమానికి విచ్చేసిన నన్నూరి నర్సిరెడ్డి కి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు రాపోలు నరసింహ, రామన్నపేట తెలుగుదేశం పార్టీ మండల తెలుగు యువత అధ్యక్షులు మీర్జా ఫజల్ బేగ్ రామన్నపేట యువ నాయకులు ఆకవరపు సాయి కలిసి సన్మానించడం, జరిగింది. ఈ సందర్భంగా నర్సిరెడ్డి ముందు రోజుల్లో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.ఐ

## కులగణన ఫార్మేటెలో విశ్వబ్రాహ్మణ కులాన్ని మాయం చేసిన బీసీ కమిషనర్

*విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కన్నెకంటి వెంకటేశ్వర చారి*

**రామన్నపేట వెలుతురు న్యూస్ నవంబర్ 15**



కులగణన సర్వేలో విశ్వబ్రాహ్మణ కుల నామాన్ని చేర్చాలని విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కన్నెకంటి వెంకటేశ్వరా చారి డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ చేపట్టిన కులగణన సర్వేలో, విశ్వబ్రాహ్మణ సామాజిక వర్గాన్ని అవమానపరిచే విధంగా, కులం పేరు ప్రస్తావన, లేకుండా సర్వే ఫామ్ లో, కేవలం వృత్తులకు కోడులు కేటాయించి ,వర్గీకరణ చేపట్టడం శోచనీయం అన్నారు. కుల ప్రాతిపదికన బీసీ కమిషనర్ బిసి(బి) సీరియల్ నెంబర్ 21 లో విశ్వబ్రాహ్మణులు చేర్చినటువంటి ప్రభుత్వం కుల గణన సర్వేలో, మాత్రం విశ్వబ్రాహ్మణ పదం తొలగించడం, సమంజసం కాదన్నారు. కావున వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఇట్టి సర్వే ఫారంలో, వృత్తి నామాలను తొలగించి, విశ్వబ్రాహ్మణ అనే పదాన్ని చేర్చి ఒకే కోడును, కేటాయించ వలసిందిగా, ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

## కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు యం.వి.రమణ ను సన్మానం చేసిన ఉత్సవ నిర్వహణ కమిటీ.



**చౌటుప్పల్ వెలుతురు నవంబర్ 15:**
శుక్రవారం రోజున చౌటుప్పల్ లో సురమాంబ కంతమహేశ్వరుడి కళ్యాణ మహోత్సవం లో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు యం.వి.రమణ గారిని సన్మానిస్తున్న ఉత్సవ నిర్వహణ కమిటీ. ఈ కార్యక్రమంలో మాజీ యం.పి.బూర నరసయ్య గౌడ్, ఉత్సవ నిర్వహణ కమిటీ గౌరవాధ్యక్షులు బత్తుల లక్ష్మయ్య గౌడ్, అధ్యక్షులు చింతకింది అంజయ్య గౌడ్, కార్యదర్శి తొర్పునూరి వెంకటేష్ గౌడ్ తదితర గౌడ పెద్దలు కేజీకేఎస్ పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన

**రామన్నపేట సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి**

**వెలుతురు న్యూస్ నవంబర్ 15**
రామన్నపేట మండలం లోని ఇంద్రపాలనగరం, పల్లివాడ, సూరారం, ఎన్నారం, కుంకుడు పాముల గ్రామాల్లో ఉన్న ఐకెపి సెంటర్లను సింగిల్విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి పరిశీలించినారు. రైతులు ఎవరు అధైర్య పడవద్దు అని చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు మాచర్ వచ్చే విధంగా చూసుకోవాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో మానిటరింగ్ ఆఫీసర్ సురేష్ వివిధ గ్రామాల రైతులు ప్రజలు పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్రమోడీ ప్రయాణిస్తున్న విమానంలో సాంకేతిక లోపం

**డియోఘర్, నవంబర్ 15( వెలుతురు):**



ప్రధాని నరేంద్రమోడీ ప్రయాణిస్తున్న విమానంలో సాంకేతిక లోపం ఏర్పడింది. జార?ండ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని, తిరిగి ఢిల్లీకి వచ్చే సమయంలో విమానంలో టెక్నికల్ స్నాగ్ ఏర్పడింది. జార?ండ్ డియోఘర్‌లో ఈ ఘటన జరిగింది. సాంకేతిక లోపాన్ని సరిదిద్దే వరకు విమానం అక్కడే ఉంటుంది. దీంతో ప్రధాని ఢిల్లీకి తిరిగి రావడం ఆలస్యం కానుంది. గిరిజనుల ఐకాన్ బిర్సా ముండా వార్షికోత్సవాన్ని జనజాతీయ గౌరవ్ దివస్‌గా జరుపుకునేందుకు, దీంతో పాటు నవంబర్ 20న జార?ండ్ రాష్ట్రంలో జరగబోయే రెండో విడత అసెంబ్లీ ఎన్నికలకు ప్రచారంలో పాల్గొన్నారు. ఈ రోజు ప్రధాని మోడీ రెండు ర్యాలీల్లో ప్రసంగించారు.

## 40 సంవత్సరాల నిరీక్షణకు తెరదించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

## జనగాం లో అంబేద్కర్ భవనంకు జరిగిన శంకుస్థాపన



**వెలుతురు, మునుగోడు ఇంచార్జ్, నవంబర్ 15:**
40 సంవత్సరాలుగా అంబేద్కర్ భవనం నిర్మాణం కోసం అ గ్రామం ఎదురుచూస్తున్న నిరీక్షణకు ఎట్టకేలకు తెరపడింది ,శుక్ర వారం నాడు మునుగోడు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి కమ్యూనిటీ భవనంకుశంకుస్థాపనచేశారు.మునుగోడు నియోజకవర్గం లోని నారాయణపూర్ మండలం జనగాం గ్రామంలో అంబేద్కర్ భవన్ ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఎట్ట కేలకు భూమిపూజ చేసి శంకుస్థాపన ను నిర్వహించారు, కాగా ఇప్పటికే ఈ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ప్రత్యేక అభివృద్ధి నిధుల ద్వారా 6 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. గ్రామంలోని కాలనీవాసులకు ఉపయోగపడే విధంగా కమ్యూనిటీ హాల్ డిజైన్ రూపొందించి ఎస్టిమేషన్ తయారు చేయాలని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులను ఎ మ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఆదేశించారు దీంతో గ్రామంలో 40 సంవత్సరాలుగా ఎదురుచూపులకు తెర పడింది,

## కంఠమయ్య స్ఫూర్తితో కల్లుగీత వృత్తిని రక్షించుకుందాం

**నాడు నరరూప రాక్షసుల నుండి తాటి వనాన్ని కాపాడి కల్లుగీత కార్మికుల వృత్తికి రక్షణ కల్పించిన కంఠమయ్య స్ఫూర్తితో నేడు తాటి ఈత వనాన్ని కాపాడుకోవాలని, వృత్తిలో ఉపాధి మెరుగుపరిచేందుకు ఉద్యమించాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు యం.వి. రమణ అన్నారు.**




చౌటుప్పల్ వెలుతురు నవంబర్ 15: శుక్రవారం రోజున చౌటుప్పల్ లో స్థానిక గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సురామాంబ కంతమహేశ్వరుడి వివాహ మహోత్సవానికి వారు ముఖ్యఅతిథిగా హాజరైన సందర్భంగా స్థానిక సంఘం కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. వారితోపాటు యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు రాగిరి కృష్ణయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.వెంకట నరసయ్య, గ్రేటర్ హైదరాబాద్ కన్వీనర్ యం. కృష్ణ స్వామి, చౌటుప్పల్ మండల కార్యదర్శి అంతటి అశోక్, మారగోని అశోక్ గౌడ్, బత్తుల లక్ష్మయ్య, మారగోని శంకరయ్య, మారగోని వెంకటేష్, మారగోని శ్రీనివాస్, కొమ్మగొని శ్రీనివాస్, చికూరి ఈదయ్య , వలందాసు సతీష్ తదితరులు ఉన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం పెరగడం, భూములకు ధరలు పెరగడంతో పట్టేదారులు తాటి ఈత చెట్లను విపరీతంగా తొలగిస్తున్నారు. చట్ట ప్రకారం తొలగించడానికి అనుమతి లేకున్నా ఇష్టానుసారంగా లక్షలాది చెట్లను ధ్వంసం చేస్తున్నారు. ఫలితంగా కల్లుగీత కార్మికుల ఉపాధి దెబ్బతింటుంది. చెట్ల పెంపకానికి సొసైటీ కి 5 ఎకరాల భూమి ఇవ్వాలనే 560 జీవో ఉన్నప్పటికి ఆచరణలో అమలు కావడం లేదు. ఈ జీవో అమలు చేయాలని, చెట్ల ధ్వంసం అరికట్టాలని కంఠమయ్య స్ఫూర్తితో ప్రకృతిని పరిరక్షించుకునేందుకు కల్లుగీత కార్మికులందరూ ఉద్యమించాలని పిలుపునిచ్చారు. చౌటుప్పల్ ప్రాంతంలో డ్రగ్ ఇండస్ట్రీల వలన వాతావరణం కాలుష్యమై కల్లుగీత కార్మికులు ఉపాధి కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వారికి ఉపాధి కల్పించాలని కోరారు.

## వేదింపులకు గురైన దళిత రైతు ఆత్మహత్యాయత్నం

**దళిత ఎమ్మెల్యే ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం లో వేధింపులకు గురైన దళిత రైతు**

**నూతన్ కల్ మండలం చిల్పకుంట్ల గ్రామంలో ఘటన**

**ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన**

**వెలుతురు న్యూస్ నూతనకల్ నవంబర్ 15**
దళిత రైతును వేధింపులకు గురిచేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్న కుటుంబ సభ్యులు దళిత కుటుంబానికి చెందిన వారి సొంత పొలంలోకి ఉన్న దారి లో నుండి వెళ్లనివ్వకుండా గత కొంతకాలంగా ఉన్నత కులాలకు చెందిన వారు వేధిస్తుండడంతో మనస్థాపానికి గురై దళిత రైతు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన ఆలస్యంగా శుక్రవారం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే నూతనకల్ మండలం చిల్పకుంట్ల గ్రామానికి చెందిన ఏషమల్ల వెంకన్న కు సుమారు 5 ఎకరాల సొంత పొలము కలదు. కాగా గత ఐదు సంత్సరాలుగా వరి పంట కోత కోయించే సమయంలో వరి కోత మిషన్ వెళ్లకుండా అడ్డగిస్తూ ఎషమల్ల వెంకన్న పంట పొలంలోకి వెళ్ళకుండా అదే గ్రామానికి చెందిన రామసాని నర్సిరెడ్డి, రామసాని సుగుణారెడ్డి, శ్రీనివాసరెడ్డి, కూసు పరమేష్, కూసు లింగయ్య, చీమల మల్లయ్య, అలిపురపు వెంకమ్మ, పిల్లి పరమేష్ లు



**ప్రాణాపాయ స్థితిలో వెంకన్న**

గత కొంతకాలంగా వెంకన్న ను అడ్డుపడుతూ తమపై దౌర్జన్యానికి దిగడంతో గురువారం రాత్రి వెంకన్న పురుగు మందు సేవించడంతో హుటాహుటిన కుటుంబసభ్యులు సూర్యాపేట లోని ఓ ప్రయవేటు ఆసుపత్రికి తరలించగా ప్రస్తుతం వెంకన్న ప్రాణాపాయ స్థితిలో కొట్టు మిట్టాడుతూ చికిత్స పొందతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. దళిత ఎమ్మెల్యే ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో దళితులమైన మమ్ములను కులం పేరుతో దూషిస్తున్నారని వెంకన్న కుమారులు అయిన ఏషమల్ల అశోక్, ఏషమల్ల రమేష్ లు మీడియా ముందు ఆవేదన వెలిబుచ్చారు. గత ఐదు సంవత్సరాల నుండి తమ కుటుంబంను వేధిస్తున్న వారిపై ప్రజా ప్రతినిధులు, అధికారులు చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని గోడు వెళ్ళబుచ్చారు.

## కార్తీక పూజల్లో పాల్గొన్న మాజీమంత్రి జగదీష్ రెడ్డి దంపతులు..

**వెలుతురు న్యూస్ సూర్యాపేట నవంబర్ 15**
కార్తిక పౌర్ణమి సందర్భంగా సూర్యపేట జిల్లాలోని జాజిరెడ్డిగూడెం (మం) అర్వపల్లిలోని శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ప్రత్యేకంగా జరుగుతున్న స్వామివారి కళ్యాణ వేడుకలో మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి- సునీత దంపతులు, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ - కమల దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఇరువురు దంపతులకు ఆశీర్వచనం చేశారు. ఈ వేడుకల్లో భక్తులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## యవ్వనం

ఈ రాత్రి ఇంకా యవ్వనంగానే ఉంది.
నీవెందుకు ఇచటనే ఉండి పోరాదు.
నా హృదయం ఇప్పటికీ నీదేలే
నీవెందుకు ఇచటనే ఉండి పోరాదు.

కారణం చల్లగా వీచే గాలి దేనా
కారణం మంచులా మారిన సంద్రం దేనా,
కారణం వయసు మీరిన వేసవి దేనా,

కారణం నీవు తెలుసుకోవాలని నా భావన.
ఉత్తరాన ఇంకా మెరిసే తారక నీ కోసమే,
ఏనాటికైనా రాత్రి యవ్వనంగానే వుంటుంది.



రచన : **బాసరాజు యాదగిరి**
9866255775
ప్రధాన కార్యదర్శి
సాహితీ మిత్ర మండలి
రామన్నపేట



## ఏడాదికి ఒకసారి భక్తులకు కార్తీక పౌర్ణమి రోజున దర్శనమిచ్చే చిల్లాపురంలో ఘనంగా శ్రీ రామలింగేశ్వర స్వామి జాతర

**జాతర సందర్భంగా గుట్టపైకి నడుచుకుంటూ వెళ్లి రామలింగేశ్వరుని దర్శించుకున్న కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**

**భగవంతుని ఆశీస్సులతో అందరూ బాగుండాలి**

**ప్రజలందరికీ కార్తీక పౌర్ణమి శుభాకాంక్షలు**

**నారాయణపురం వెలుతురు నవంబర్ 15:**
ప్రజలందరికీ కార్తీక పౌర్ణమి శు భాకాంక్షలు తెలియజేశారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సంస్థాన్ నారాయణపురం మండలం చిల్లాపురం గ్రామంలో ఏడాదికి ఒక్కసారి కార్తీక పౌర్ణమి రోజున మాత్రమే భక్తులకు దర్శనమిచ్చే శ్రీ రామలింగేశ్వర స్వామి జాతరలో పాల్గొని గుట్టపైన ఉన్న రామలింగేశ్వర స్వామి ని దర్శించుకున్నారు... జాతరకు వచ్చిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారికి ఘన స్వాగతం పలికారు స్థానిక నాయకులు... గుట్ట పైన ఉన్న రామలింగేశ్వరునికి ప్రత్యేక పూజలు జరిపించారు.. ఈ సందర్భంగా ప్రజలందరికీ కార్తీక పౌర్ణమి శుభాకాంక్షలు తెలుపుతూ భగవంతుని ఆశీస్సులతో అందరూ బాగుండాలని కోరారు....



## మునుగోడు నియోజకవర్గం లో కరెంటు సమస్య ఉండకూడదు

**నాణ్యమైన, భద్రతతో కూడిన కరెంటు రావాలి**

**విద్యుత్ సమస్యలపై కిందిస్థాయి నుండి పరిశీలన చేసి నివేదికలు పంపండి**

**గృహాల పైన ఉన్న విద్యుత్ లైన్లు, రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ పోల్స్ ను తొలగించండి**

**రాబోయే 20 సంవత్సరాల వరకు నియోజకవర్గంలో కరెంటు సమస్య లేకుండా, రాకుండా పకడ్బందీగా పనులు చేయాలి**

**విద్యుత్ అధికారుల సమీక్షలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారు**

**మునుగోడు వెలుతురు నవంబర్ 15:**
మునుగోడు లోని తన వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో మునుగోడు నియోజకవర్గానికి సంబంధించిన యాదాద్రి భువనగిరి జిల్లా, నల్గొండ జిల్లా విద్యుత్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి మునుగోడు నియోజకవర్గ విద్యుత్ సమస్యల పరిష్కారానికి 57 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించిన అనంతరం ఆ నిధుల పనుల తీరుపై చౌటుప్పల్ డివిజన్ నల్గొండ డివిజన్ దేవరకొండ



డివిజన్ అధికారులతో సమీక్ష చేశారు... ఈ సమీక్షలో మంజూరైన నిధులను ఏ ఏ పనులకు కేటాయించారు, పనులు ఎంతవరకు అయ్యాయి అనే విషయాలపై క్షుణ్ణంగా ఆరా తీశారు. సబ్ స్టేషన్లలో ట్రాన్స్ఫార్మర్ల కెపాసిటీ పెంపు, గ్రామాలలో ట్రాన్స్ఫార్మర్ల కెపాసిటీ పెంపు, గృహాల పైన ఉన్న లైన్ల తొలగింపు, రోడ్ల మధ్యలో ఉన్న పోల్స్ తొలగింపు, ఓవర్ లోడ్ సమస్యలు వాటిని ఎలా అధిగమించాలి అనే విషయాలపై చర్చించారు.., గృహాలలో సౌకర్యాలు పెరిగిన ద రిమిలా గ్రామాల్లో ఉన్న ట్రాన్స్ఫార్మర్ల కెపాసిటీ పెంచాల్సిన అవసరం వాటికి ఎన్ని నిదులు అవసరం అవుతాయనే విషయాలపై ఆరా తీశారు... క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎటువంటి కరెంటు సమస్యలు ఉన్నాయో పరిశీలన చేసి నివేదిక సమర్పించాలన్నారు.ఇప్పుడు వచ్చిన నిధుల తో పాటు, అవసరమైతే మరిన్ని నిధులు తీసుకొచ్చి నియోజకవర్గంలో విద్యుత్ సమస్య లేకుండా చేస్తానని వాటికి సంబంధించిన అన్ని రకాల నివేదికలను సమర్పించాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు... నియోజకవర్గంలోని అన్ని మండలాల ముఖ్య నాయకులు విద్యుత్ అధికారులతో కలిసి ఈ సమీక్ష సమావేశం నిర్వహించారు... ఈ సమావేశంలో ఆయా మండలాలు గ్రామాల్లో ఉన్న సమస్యలను నాయకులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు... నాయకులు చెప్పిన సమస్యలను నోట్ చేసుకొని త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను కోరారు...

# పిల్లలమర్రిలో భక్త జన సందోహం

**మహాశివరాత్రిని తలపించిన కార్తీక పౌర్ణమి వేడుకలు**

**భారీగా శివాలయాలకు తరలివచ్చిన భక్తులు**



**వెలుతురు న్యూస్ సూర్యాపేట నవంబర్ 15**
పిల్లలమర్రి శివాలయాలు కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని భక్తజన సందోహంతో కిటకిటలాడాయి. తెల్లవారుజామున ఎరకేశ్వర, నామేశ్వర, త్రికుటాలయాల్లో జరిగే రుద్రాభిషేకాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

**శివరాత్రి వేడుకలను తలపించిన కార్తీక పౌర్ణమి వేడుకలు**

పరమశివునికి ప్రీతికరమైన కార్తీక పౌర్ణమి రోజున కార్తీక దీపాలు వెలిగించేందుకు పట్టణ పరిసర ప్రాంత ప్రజలు కాకతీయులు నాటి పిల్లలమర్రి శివాలయాలకు తరలివచ్చారు. భక్తుల రద్దీతో కార్తీక పౌర్ణమి వేడుకలు మహాశివరాత్రిని తలపించాయి

**శివనామస్మరణతో మార్మోగిన దేవాలయాలు**

హర హర మహాదేవ శంభో శంకర, ఓం నమ:శివాయ, మంత్రచ్చారణతో శివాలయాలు మార్మోగాయి



## నేరస్తులు అధికారంలో వస్తే ఏం జరుగుతుందో చూశాం

### 2019లో దురదుష్టవశాత్తూ అదే జరిగింది

### క్రిమినల్స్ రాజ్యాంగాన్ని పాటించరు : పవన్‌కళ్యాణ్

**అమరావతి, నవంబర్ 15 వెలుతురు:**
నేరస్తులు అధికారంలోకి వస్తే ఏలా పాలన ఉంటుందో గత పాలనలో చూశామని ఏపీ డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ అన్నారు. దురదృష్టవశాత్తు 2019లో నేరస్తులు అధికారంలోకి వచ్చారని ఆరోపించారు. అసెంబ్లీ సమావేశాల్లో రఘురామకృష్ణరాజు డిప్యూటీ స్పీకర్‌గా ఏకగ్రీవ ఎన్నిక సందర్భంగా ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం రాజకీయాలను నేరమయం చేసిందని విమర్శించారు. నేరస్థులు అధికారంలోకి వస్తే ఏం జరుగుతుందో మొన్నటి వరకు చూశామని పేర్కొన్నారు. క్రిమినల్స్ మైంట్‌సెట్‌తో ఉన్న వ్యక్తులు అధికారంలోకి వస్తే రాజ్యాంగానికి, రాజ్యాంగ విధానాలకు, వ్యవస్థలకు గౌరవం ఇవ్వరని విమర్శించారు. సుప్రీం కోర్టు జడ్జిలను వదలలేదు, పార్టీ కార్యకర్తలను వదలలేదని వివరించారు. సొంతపార్టీ ఎంపీని కూడా దారుణంగా హింసించిన చరిత్ర గత పాలకులదని అన్నారు. వైసీపీ పాలకులు రఘురామరాజును మానసికంగా, శారీరకంగా హింసించారని ఆరోపించారు. సొంత ఎంపీపై థర్డ్ డిగ్రీ ప్రయోగించడం దారుణమైన విషయమని అన్నారు. వైసీపీ అరాచకపాలనపై వ్యతిరేకంగా ఉన్న ఓట్లు చీలనివ్వకూడదని నిర్ణయించుకున్నానని పేర్కొన్నారు.

## ఎస్ఈసీఐ షోకాజ్ నోటీసు

### రిలయన్స్ పవర్‌కు భారీ ఎదురుదెబ్బ

**న్యూఢిల్లీ, నవంబర్ 15( వెలుతురు):**
రిలయన్స్ గ్రూప్ ఛైర్మన్ అనిల్ అంబానీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఆర్థిక కష్టాలు తొలగి లాభాల్లోకి వస్తుండగా మళ్లీ పెద్ద చిక్కుల్లో పడ్డారు. నకిలీ బ్యాంక్ గ్యారెంటీని సమర్పించినందుకు రిలయన్స్ పవర్ కంపెనీ, దాని అనుబంధ సంస్థపై క్రిమినల్ ప్రొసీడింగ్‌లను ఎందుకు ప్రారంభించకూడదని కోరుతూ భారతదేశ క్లీన్ ఎనర్జీ ఏజెన్సీ ఎస్ఈసీఐ షోకాజ్ నోటీసు పంపింది. గత వారం సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్.. రిలయన్స్ పవర్, దాని యూనిట్లలో ఒక యూనిట్ విదేశీ బ్యాంక్ గ్యారెంటీకి నకిలీ ఎండార్స్‌మెంట్‌ను సమర్పించిందనే ఆరోపణలపై మూడేళ్లపాటు వేలంలో పాల్గొనకుండా నిషేధించింది. తాజాగా రిలయన్స్ పవర్‌కు అనుబంధ సంస్థ అయిన రిలయన్స్ ఎన్‌యు బీఈఎస్ఎస్ సమర్పించిన బ్యాంక్ గ్యారెంటీ కూడా నకిలీదని ఎస్ఈసీఐ తన నోటీసులో పేర్కొంది. ఎస్ఈసీఐ చర్య తర్వాత గురువారం బీఎస్ఈలో రిలయన్స్ పవర్ షేర్లు 1.53 శాతం పడిపోయి రూ.36 దగ్గర స్థిరపడ్డాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జూలై-సెప్టెంబర్ త్రైమాసికంలో రూ. 2,878.15 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని నమోదు చేసి రుణ రహితంగా మారిన కొద్ది రోజులకే అనిల్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ పవర్‌కు భారీ ఎదురుదెబ్బ తగిలింది.

# గీత వృత్తి ప్రమాదకరమైన వృత్తి

**గీత కార్మికులు చాలా జాగ్రత్తగా తమ వృత్తిని కొనసాగించాలి**

**బెల్ట్ షాపుల నిర్మూలన వల్ల గీత కార్మికులకు ఉపాధి పెరిగింది**

**కాటమయ్య రక్ష కిట్ల పంపిణీ కార్యక్రమంలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**

**మునుగోడు వెలుతురు నవంబర్ 15:**
మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న గౌడ సోదరులకు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ, బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గీత కార్మికులకు కాటమయ్య రక్ష కిట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రమాదవశాత్తు తాడిచెట్టు నుండి కింద పడిపోకుండా గౌడ్ అన్నల రక్షణ కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ కిట్లను పంపిణీ చేస్తుంది... దాంట్లో భాగంగానే శుక్రవారం రోజున మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్ష కిట్లను పంపిణీ చేశారు.





మొదటి విడతగా 200 కిట్ల పంపిణీ జరిగింది. ఇప్పటికే ఈ కిట్లను ఎలా ఉపయోగించాలి అనే దానికి సంబంధించి గీత కార్మికులకు శిక్షణ కల్పించారు. కిట్లలో ఉన్న ఆరు వస్తువులను తమ రక్షణ కోసం ఎలా ఉపయోగించుకోవాలని మరోసారి డెమో ఇచ్చారు. ఈ సందర్భంగా రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రకృతి నుండి వచ్చే కల్లు ఆరోగ్యానికి చాలా మంచిదని సర్వరోగ నివారిణి అని అన్నారు. తన సొంత గ్రామంలో తన చిన్ననాటి స్నేహితుడు అంజయ్య గౌడు చెట్టు మీది నుండి కిందపడి ప్రమాదానికి గురైన విషయాన్ని గీత కార్మికులతో కలిసి పంచుకున్నారు. బెల్ట్ షాపుల నిర్మూలన తర్వాత కల్లుగీత కార్మికులకు ఉపాధి పెరిగిందని, గీత కార్మికులు చెట్లు ఎక్కే సమయంలో దయచేసి తాగవద్దని హితవు పలికారు.. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారులు, ఎక్సైజ్ అధికారులతో పాటు నియోజకవర్గంలోని అన్ని మండలాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు....

# చిల్లాపురం జాతరలో పాల్గొన్న మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

## జనగాం గ్రామంలో ఎస్సీ కమ్యూనిటిహాల్ హాల్ పనులకు శంకుస్థాపన

**సంస్థాన్ నారాయణపూర్ మండలం వెలుతురు నవంబర్ 15:**
సంస్థాన్ నారాయణపూర్ మండలం జనగాం గ్రామంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి అంబేద్కర్ భవన్ ( ఎస్సీ) కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఇప్పటికే ప్రత్యేక అభివృద్ధి నిధుల ద్వారా 5లక్షల రూపాయలు మంజూరు చేసిన ఎమ్మెల్యే కాలనీవాసులకు ఉపయోగపడే విధంగా కమ్యూనిటీ హాల్ డిజైన్ రూపొందించి ఎస్టిమేషన్ పంపివ్వాలని స్థానిక నాయకులను ఆదేశించారు. కమ్యూనిటీ హాలు నిర్మాణానికి అయ్యే నిధులను కూడా పూర్తిగా మంజూరు చేయిస్థానాన్ని హామీ ఇవ్వడంతో కాలనీవాసులు హర్షధ్వానాలు వ్యక్తం చేశారు. అనంతరారం చిల్లాపురం రామలింగేశ్వర స్వామి వారి జాతర





కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జక్కాలి ఐలయ్య యాదవ్, చౌటుప్పల్ మాజీ మున్సిపల్ చైర్మన్ వెనరెడ్డి రాజు, నారాయణపురం మాజీ ఏం.పి.పి ఉమాప్రేమ్ చంద్ రెడ్డి, కరంటోతు శ్రీను నాయక్, మందుగుల బాలకృష్ణ, ఉప్పల లింగస్వామి, కొనరెడ్డి నర్సింహా, మంచాల రాజేశ్వరి- దశరథ, మంచాల గాలయ్య, మంచాల నరసింహ, మంచాల జంగయ్య, మంచాల ఏసు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గడ్డం రవి, సిపిఐ గ్రామ కార్యదర్శి కప్పల నరసింహ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు లోడ రవి, బెల్లంకొండ శంకరయ్య, గడ్డం శంకరయ్య, మమ్మద్ కాలేక్, శనిగల సైదులు, ఎర్ర లక్ష్మయ్య బక్కతట్ల వెంకటేష్, నాతి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# సంస్థాన్ నారాయణపురంలో వైభవంగా కంఠ మహేశ్వర ఉత్సవాలు



**సంస్థాన్ నారాయణపురం మండల వెలుతురు నవంబర్ 15:**
సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవస్థానం నందు కంఠ మహేశ్వర సురమాంబ కళ్యాణం మహోత్సవంలో భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు డా బురా నర్సయ్యా గౌడ్, బి.సి సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ గౌడ పెద్దలు, బందు మిత్రుల గ్రామ ప్రజల మధ్య వైభవంగా నిర్వహించడం జరిగింది. అనంతరం అన్నప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో కంఠమహేశ్వర స్వామి దేవాలయం అధ్యక్షులు రాపర్తి కరుణాకర్, గౌడ సంఘం అధ్యక్షులు బద్దం యాదయ్య గౌడ్, గీతాపనివారాల సంఘం అధ్యక్షులు నీళ్ల గాలయ్య, మొగుదాల సత్తయ్య, పాల కుర్ల యాదయ్య, పాలకుర్ల సతీష్, మారగొని వెంకటేష్, నీళ్ల రాజు, దూసరి వెంకటేష్, నీళ్ల శ్రీశైలం, బొమ్మని రఘు, గణేష్, లింగస్వామి, రాజు, రాపర్తి నిఖిల్ గౌడ నాయకులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 21న జీఎస్టీ కౌన్సిల్ సమావేశం

### దేశ రాజధాని ఢిల్లీలో కౌన్సిల్ భేటీ

### 2025-26 బడ్జెట్‌పై చర్చించే అవకాశం

**న్యూఢిల్లీ, నవంబర్ 15 వెలుతురు:**
కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన 55వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశం డిసెంబర్ 21న జరగనుంది. దేశ రాజధాని ఢిల్లీలో ఈ భేటీ జరగనుంది. ఈ సమావేశంలో 2025-26 బడ్జెట్‌పై చర్చించనున్నారు. ఈ సమావేశానికి అన్ని రాష్ట్రాల ఆర్థిక మంత్రులు హాజరుకానున్నారు. ఆయా రాష్ట్రాల నుంచి వచ్చే సిఫార్సులను ఆర్థికమంత్రిశాఖ స్వీకరించనుంది. ఈ సమావేశానికి తెలుగు రాష్ట్రాల ఆర్థిక మంత్రుల సహా ఆయా రాష్ట్రాల ఆర్థిక మంత్రులు హాజరుకానున్నారు. ఇక కేంద్ర బడ్జెట్ ఫిబ్రవరి 1, 2025న ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నారు. గత బడ్జెట్‌లో ఏపీకి భారీ ఆర్థిక సాయాన్ని కేంద్రం ప్రకటించింది. ఈసారి కూడా ఏదొక సాయం చేయొచ్చని తెలుస్తోంది. ప్రస్తుతం ఎన్డీఏ కూటమిలో తెలుగు దేశం పార్టీ కీలక రోల్ పోషిస్తోంది. ఈ నేపథ్యంలో కేంద్ర బడ్జెట్‌లో మరొకసారి ఆంధ్రప్రదేశ్‌కు ప్రాధాన్యత దక్కొచ్చని ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు. డిసెంబర్ 21న జరిగే జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో బడ్జెట్‌తో పాటు పలు కీలక సమస్యలను పరిష్కరించే అవకాశం ఉంది. ఆరోగ్యం, బీమాపై జీఎస్టీ మినహాయింపుపై నిర్ణయం తీసుకునే ఛాన్సుంది. అలాగే సాధార వస్తువులపై కూడా పన్ను రేట్ల హేతుబద్ధీకరణను పరిగణించవచ్చని తెలుస్తోంది. రాష్ట్ర మంత్రుల ప్యానెల్ నుంచి వచ్చే సిఫార్సుల ఆధారంగా రేట్లను 12 శాతం నుంచి 5 శాతం వరకు తగ్గించవచ్చని సమాచారం. గత బడ్జెట్‌లో బీహార్, ఏపీకే కేంద్రం ప్రాధాన్యత ఇచ్చిందంటూ ప్రతిపక్ష కాంగ్రెస్ తీవ్ర ఆరోపణలు చేసింది. మిత్రులను మచ్చిక చేసుకునేందుకు మిగతా రాష్ట్రాలను పట్టించుకోలేదని పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తాయి. 2025లో ప్రకటించబోయే బడ్జెట్‌లోనైనా ఏవైనా మెరుపులు ఉంటాయేమో చూడాలి.

## త్వరలోనే బిఆర్ఎస్ నుంచి మరిన్ని చేరికలు

### కాంగ్రెస్‌లో చేరేందుకు రెడీగా ఎమ్మెల్యేలు

### పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడి

**హైదరాబాద్, నవంబర్15 వెలుతురు:**
కాంగ్రెస్ పార్టీలో త్వరలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేల చేరికలు ఉంటాయని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడించారు. బీఆర్ఎస్ పార్టీలోని అగ్ర నాయకులు, మాజీ మంత్రులు హరీశ్ రావు, కేటీఆర్ ఒకే పార్టీలో ఉండరని ఈ సందర్భంగా ఆయన జోస్యం చెప్పారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి కేబినెట్ విస్తరణపై ఇప్పటికే సంప్రదింపులు పూర్తయ్యాయని తెలిపారు. తనకు, సీఎం రేవంత్ రెడ్డికి మధ్య మంచి సన్నిహిత సంబంధాలున్నాయన్నారు. అయితే బీఆర్ఎస్‌లోని పలువురు కీలక నేతలు బీజేపీలోకి వెళ్తారని ఆయన పేర్కొన్నారు. ఇక శనివారం నుంచి తాను జిల్లాల పర్యటన చేస్తానని.. అందులోభాగంగా ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకు వెళ్తానని చెప్పారు. అలాగే పార్టీల్లో



ఉన్న ఇబ్బందులను సైతం సరి చేస్తానని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. మరోవైపు ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనకు వెళ్లారు. ఈ సందర్భంగా కేబినెట్ విస్తరణతోపాటు పలు అంశాలపై పార్టీ పెద్దలతో ఆయన చర్చించినట్లు తెలుస్తుంది. అలాగే రాష్ట్రంలో ప్రస్తుతం కుల గణన జరుగుతుంది. అదే విధంగా మరికొద్ది రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. ఆయా అంశాలపై సైతం ఆయన పార్టీ సీనియర్లతో చర్చించినట్లు సమాచారం. ఇంకోవైపు గతేడాది చివరల్లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో తెలంగాణ ఓటరు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రభుత్వం కొలువు తీరింది. దాంతో బీఆర్ఎస్ ప్రతిపక్షానికి పరిమితమైంది. ఇక సీఎం రేవంత్ రెడ్డి చేపట్టిన ఆపరేషన్ ఆకర్ష్‌లో పలువురు బీఆర్ఎస్ అగ్రనేతలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో బీఆర్ఎస్ పార్టీలో కేవలం కేసీఆర్ ఫ్యామిలీ మాత్రమే ఉన్నదన్నట్లుగా పరిస్థితి మారింది. ఇక ఈ ఏడాది మే, జూన్ మాసాల్లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలు దాదాపు అన్ని ఎంపీ స్థానాలను కైవసం చేసుకున్నాయి. అదే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు కనీసం డిపాజిట్ కూడా దక్కక పోవడం గమనార్హం. మరికొద్ది రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో సైతం అన్ని విజయావకాశాలను ఒడిసి పట్టుకోవాలని కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుంది. అందుకోసం రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్‌లోని అగ్రనేతలను సైతం పార్టీలోకి తీసుకు వచ్చేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ పక్కా ప్రణాళికలతో ముందుకు వెళ్తుంది. ఈ నేపథ్యంలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌పై విధంగా వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తుంది.

# బీఆర్ఎస్ కార్యకర్తలపై కక్షసాధింపు

**(మొదటి పేజీ తరువాయి..)**
కూడా ఉన్నారని కేటీఆర్ తెలిపారు. సంగారెడ్డి జైల్లో లగచర్ల రైతన్నలతో కేటీఆర్ శుక్రవారం ములాఖత్ అయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. తమ భూములు తమకే ఉండాలని లగచర్ల రైతులు పోరాడుతున్నారు. మార్కెట్‌లో ఎకరం రూ. 70 లక్షల విలువ ఉన్న భూములను అడ్డికి పావుశేరుకు రియల్ ఎస్టేట్ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం గుంజేసుకుంటుందని రైతులు చెబుతున్నారు. కేవలం ఎకరం భూమి రూ. 10 లక్షలకు గుంజేసుకుంటున్నారని రైతులు బాధపడుతున్నారు. ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా రైతులు 9 నెలలగా పోరాటం చేస్తున్నారు. లగచర్ల, హకీంపేటతో పాటు మరో రెండు తండాల ఆడబిడ్డలు రోదిస్తున్నారు. కష్టపడి సాధించుకున్న తెలంగాణలో రేవంత్ రెడ్డి రాబందు మాదిరిగా వ్యవహరిస్తున్నారు. ఫార్మా కంపెనీలు కాలుష్యమని ఆయన ప్రచారం చేశారు. అదే ఫార్మాను కొడంగల్ తెస్తా.. 3 వేల ఎకరాలు రావాలని పేదల భూములు గంజుకుంటున్నారు. దీంతో స్థానిక రైతులు మర్లబడ్డారు. 9 నెలలుగా పోరాటం చేస్తున్నా ఎవరూ పట్టించుకోలేదు. అధికారుల ముందు నిరసన తెలిపితే దాడుల పేరిట అరెస్టులు చేసి జైల్లో వేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ఇవాళ లగచర్లలో దుర్మార్గమైన పరిస్థితి నెలకొని ఉంది. కులగణనలో పాల్గొని వచ్చిన పంచాయతీ సెక్రటరీని కూడా అరెస్టు చేసి జైల్లో వేశారు. ఆ సంఘటనలో పాల్గొనలేదు.. అయినా తనను జైల్లో వేశారని ఆ యువకుడు చెబుతున్నాడు. ఇంకో యువకుడు వనపర్తిలో చదవుకుంటున్నాడు. ఈ ఘటన గురించి తెలుసుకుని మా ఇంటి వాళ్లు ఎలా ఉన్నారో అని వస్తే నన్ను కూడా తీసుకెళ్లారని చెప్పారు. 70 మందిని అరెస్టు చేసి రెండు డీసీఎంలలో తీసుకెళ్లారని చెప్పారని కేటీఆర్ తెలిపారు. దుద్యాల మండల పార్టీ అధ్యక్షుడు శేఖర్ అనుచరులు కూడా ఈ దాడుల్లో పాల్గొన్నారు. వారి భూములు కూడా ఈ ఫార్మా విలేజ్‌లో పోతున్నాయి. రమేశ్, నర్సింహులు, రాములు అనే కాంగ్రెస్ కార్యకర్తలు కూడా దాడులు చేశారు. 70 మందిని తీసుకెళ్తే.. తిరుపతి రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ కార్యకర్తలను వదిలేశారట. బీఆర్ఎస్ వాళ్లు 21 మందిని రిమాండ్‌కు పంపి.. మిగతా వారిని ఇంటికి పంపించచారట. కేవలం బీఆర్ఎస్ వాళ్లనే మాత్రమే జైల్లో పెట్టాలని అనుముల తిరుపతి రెడ్డి ఆదేశాలు ఇచ్చారట. ఎలాంటి పదవి లేని తిరుపతి రెడ్డికి అధికారులు, పోలీసులు మోకరిల్లుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. మామీద ఉన్న కోపంతో పేదలకు నష్టం చేయొద్దని, సీఎం రేవంత్ రెడ్డి దమ్ముంటే మాతో కొట్లాడు.. రాజకీయంగా తలపడు కానీ పేదలకు మాత్రం కష్టం కలిగించొద్దు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. లగచర్ల రైతులపై నమోదు చేసిన కేసులన్నీ రద్దు చేసి, వెంటనే వారిని జైళ్ల నుంచి విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామని కేటీఆర్ పేర్కొన్నారు.

సంగారెడ్డి జైల్లో లగచర్ల రైతులతో ములాఖత్ అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్ శివార్లలో ఫార్మాసిటీ కేసీఆర్ పెడితే రేవంత్ వాళ్ల కుటుంబ సభ్యుల కోసం మార్చారు. లగచర్లతో పాటు సంగారెడ్డి జిల్లా న్యాలకల్‌లో కూడా రైతులు పోరాటం చేస్తున్నారన్నారు. కేసీఆర్ మీకు అండగా ఉంటారు... ఎన్ని అక్రమ కేసులు పెట్టినా ఎదుర్కొంటాం.. ఈ ప్రభుత్వానికి తప్పకుండా పేదవాడి ఉసురు తగులతది. 30, 40 కిలోల బరువు లేని పిల్లలు కలెక్టర్‌పై హత్యాయత్నం చేశారని కేసులు పెట్టడానికి మనసు ఎలా ఒప్పింది రేవంత్ రెడ్డి..? చేతనైతే మాతో కొట్లాడు. రాజకీయంగా మాతో తలపడు. పేదలకు కష్టం కలిగించొద్దు. ఈ కేసులన్నీ రద్దు చేసి రైతులను విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాను. రైతులకు, పేదలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది. గర్భిణి అయిన జ్యోతిని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ రేపు హాస్పిటల్‌కు తీసుకెళ్లి వైద్య పరీక్షలు చేయిస్తుంది. పేద వర్గాలకు అండగా నిలబడడమే బీఆర్ఎస్ పార్టీ లక్ష్యమని కేటీఆర్ స్పష్టం చేశారు.

## కొల్చారంలో నూతన స్వీట్ షాప్ ప్రారంభం



**కొల్చారం, వెలుతురు న్యూస్ నవంబర్ 15:**
మండల కేంద్రమైన కొల్చారం బస్టాండ్ వద్ద శుక్రవారం నూతన స్వీట్ షాప్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎస్సై మహమ్మద్ గౌస్ ముఖ్య అతిథిగా విచ్చేసి గ్రామ పెద్దలతో కలిసి స్వీట్ షాపును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామం నూతన వ్యాపార సముదాయాలతో అభివృద్ధి చెందడం శుభసూచకం అన్నారు. గ్రామంలో ప్రసిద్ధ షేక్ షాబుద్దీన్ దర్గా, పార్శ్వనాథ జైన దేవాలయం, పురాతన వీరభద్ర, శివాలయాలతో పాటు ఇతర ఆలయాలు ఉండటం వలన నిత్యం భక్తులకు పూజావిధులకు, ఇతర శుభకార్యాలకు స్వీట్ షాప్ ఉపయోగకరంగా ఉంటుందన్నారు. వాహనాల పార్కింగ్ కు ప్రత్యేక స్థలం చూసుకోవాలని, పార్కింగ్ మూలంగా వచ్చే పోయే ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని యజమానికి సూచించారు. అనంతరం స్వీట్ షాప్ ఓనర్ ఎస్సై తో పాటు ఇతర గ్రామ పెద్దలను శాలువాలతో సత్కరించి గౌరవించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మహమ్మద్ గౌస్, ఏఎస్ఐ తారా సింగ్, పంచాయతీ సెక్రెటరీ అంజయ్య, పిఎసిఎస్ చైర్మన్ నాగూర్ మనోహర్, మాజీ సర్పంచ్ ఉమా రాజా గౌడ్, ఉప సర్పంచ్ లింగోల చెన్నయ్య, నాయకులు చివరిగారి రాములు, పాత్రికేయులు, ఇతర గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ



**కొల్చారం, వెలుతురు న్యూస్ నవంబర్ 15:**
మండల పరిధిలోని రాంపూర్ లో పి ఎస్ ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ ధాన్యం రోడ్లపై ఆరబెట్టి వాహనదారులకు ఇబ్బంది కలిగించవద్దని తెలిపారు. రోడ్లపై ఆరబెట్టడం వలన అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్, కొల్చారం ఎస్ఐ మహమ్మద్ గౌస్ తో పాటు, పిఎసిఎస్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## లక్ష్మీదేవి ఆశీస్సులతో సమస్త ప్రజానీకం సుఖ సంతోషాలతో ఉండాలి..

### హెచ్ఎన్ అసోసియేట్ ఎండి విరేష్ మఠపతి..





**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 15:**
లక్ష్మీదేవి ఆశీస్సులతో లోకకల్యాణం జరిగి సమస్త ప్రజానీకం సుఖ సంతోషాలతో ఉండాలని, రైతులందరు పాడిపంటలతో వర్ధిల్లి ప్రతి ఒక్కరు ఆర్థిక పరిపుష్టి సాధించాలని హెచ్ఎన్ అసోసియేట్ మేనేజింగ్ డైరెక్టర్, ఇంజినియర్ విరేష్ మఠపతి అన్నారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో భాగమైన అల్లిపూర్ కాలనిలో గల హెచ్ ఎన్ కన్స్ ట్రాక్షన్ కార్యాలయంలో దీపావళిని పురస్కరించుకుని ఇంజినియర్ విరేష్ మఠపతి కుటుంబ సమేతంగా లక్ష్మీదేవికి పూజలు చేశారు. కార్యక్రమంలో భాగంగా కార్యాలయం ఆవరణలో కుటుంబ సభ్యులతో కలిసి టపాసులు కాల్చారు. పూజ అనంతరం జేకే కన్స్ ట్రాక్షన్, చారిటేబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్ బొమ్మ దేశెట్టి పాటిల్ బృందం హాజరై లక్ష్మీదేవిని దర్శించుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇంజినియర్ విరేష్ మఠపతి జేకే ట్రస్ట్ చైర్మన్ దేశెట్టి పాటిల్, సీనియర్ నాయకులు చంద్రశేఖర్ స్వామి లను శాలువకప్పి లక్ష్మీ దేవి ప్రతిమను బహుకరించారు. కార్యక్రమంలో డాక్టర్ శెట్టి, మన్నెల్లి బసవరాజ్, హిందువాహిని నాయకులు శ్రీనివాస్, విశాల్ గోడ్కె, సీనియర్ పాత్రికేయులు తయ్యబ్ అలీ, మ్యాతరి తుల్జారం, అబ్దుల్లా సిద్దిఖీ, చంద్రశేఖర్ స్వామి, రవికాంత్ గోపన్ పల్లి, శ్రీకర్ మడివల్, కృష్ణ గుంజేటి, షణ్ముక్ దెవలపర్, మురళీధర్ రెడ్డి దెవలపర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తూర్పు కమెంగ్ జిల్లాలో దారుణం

### ఉన్మాదిగా మారి పలువురిపై కత్తితో దాడి

**ఇటానగర్, నవంబర్ 15 ( వెలుతురు):**
ఒక వ్యక్తి ఉన్మాదిగా ప్రవర్తించి హాస్పిటల్‌లో భార్య, కుమార్తెతోపాటు మరో వ్యక్తిని కత్తితో పొడిచి చంపాడు. పోలీసులతోపాటు మరి కొందరిపై కత్తితో దాడి చేశాడు. చివరకు అతికష్టం మీద ఆ వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. అరుణాచల్ ప్రదేశ్‌లోని తూర్పు కమెంగ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. సెప్పాలోని జిల్లా ఆసుపత్రిలో 40 ఏళ్ల నికమ్ సంగ్బియా చెలరేగిపోయాడు. ప్రస్తుతం ఎక్కడా కనిపించని సాంప్రదాయక కత్తి 'దావో'తో భార్య, కుమార్తె, మరో వ్యక్తిపై దాడి చేశాడు. కత్తితో పలుమార్లు పొడిచి వారిని చంపాడు. అక్కడున్న మరికొందరిపై కత్తితో దాడి చేసి గాయపర్చాడు. కాగా, ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు వెంటనే ఆ హాస్పిటల్‌కు చేరుకున్నారు. అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నించిన పోలీసులపై కూడా నికమ్ ఆ కత్తితో దాడి చేశాడు. దీంతో పలువురు పోలీసులు గాయపడ్డారు. చివరకు ఆ వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. హత్య సహా పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

# ప్రజలందరికీసంతోషిమాత ఆశీస్సులు ఉండాలి

### కార్తీక శుక్రవారం మహిళలకు పవిత్రమైన రోజు

### బిజెపి రామగుండం నియోజకవర్గ ఇంచార్జీ కందుల సంధ్యారాణి..



**గోదావరిఖని, వెలుతురు,నవంబర్. 15**
పవిత్రమైనకార్తీక మాసం ప్రజలందరీ జీవితాల్లోవెలుగులు నింపాలని, ప్రతిఒక్కరు ఒక సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో జీవించాలని, బిజెపి రామగుండం నియోజకవర్గ ఇంచార్జీ కందుల సంధ్యారాణి, అన్నారు. ఈ సందర్భంగా, శుక్రవారం, గోదావరిఖని 8వకాలనీలోని రాణి రుద్రమదేవి సెంటర్ నుండి సంతోషిమాత ఆలయంవరకు పెద్దఎత్తున ఓడిబియ్యం, దీపకాంతులతో ర్యాలీని నిర్వహించారు. అమ్మవారికి 180 ఘనంగా అభిషేకాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ... కార్తీకమాసంలో వచ్చే పౌర్ణమి రోజు అంటే ఎంతో పవిత్రమైనదని పేర్కొన్నారు. కార్తీక మాసంలో ప్రతిరోజు పర్వదినము అని ప్రతిరోజు వెలిగించే దీపాలు ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. అలాగే కార్తీక మాసంతో సమాన మైనటువంటి మాసంలేదని. ఈ మాసంమొత్తం దీపారాధనతోప్రతి ఇల్లు సర్వాసుందరంగా ముస్తాబు అవుతుందన్నారు. సనాతన హిందూధర్మంలో పండుగల అన్నింటికీ మూలసూత్రం ఆరోగ్య ప్రాప్తిఅని. ఆయా కాలాలకు అనుగుణ మైనఆచారాలను నిర్ణయించి, నిశ్చయించి, నిర్దేశించారన్నారు. సనాతన ధర్మంలో కార్తీక పౌర్ణమిశివుడు కేశవులకు పవిత్రమైన పర్వదినం రోజు కావడంతోఉసిరిని చెట్టుక్రిందదీపాలుపెట్టి పూజిస్తేసకల దేవతలను పూజించినట్టే, ఉసిరికొమ్మతో స్నానం చేస్తే సర్వరోగాలు హరిస్తాయని శాస్త్రలు చెబుతోన్నాయని పేర్కొన్నారు .ఈ చెట్టు నీడలోభూజిస్తేఅది అమృతపాయమై దైవానుగ్రహం లభిస్తుంద నిఔషధ గుణాలు ఎన్నోఉన్న ఉసిరిలో అనేక వ్యాధులను తగ్గించే శక్తి ఉందని, ఉసిరి చెట్టునుంచివచ్చే చల్లనిగాలిరోగ నిరోధక శక్తి పెంచుతుందన్నారు. కార్తీక పౌర్ణమి రోజు కుటుంబసభ్యులు, బంధు మిత్రులతో కలిసిఆనందించే వనభోజనంలో సామాజిక సామరస్యం సమైక్యత సిద్ధిస్తుందన్నారు. విహారం వినోదంఆనందం ఆహారంఆరోగ్యం ఆధ్యాత్మికత అన్ని ఒకే చోట సమకూర ఏకైక వేడుకేఈకార్తీకవన భోజనంఅని. ఈ కార్తీక పౌర్ణమిపండుగ మీ మీ జీవితంలోకాంతులు వెదజల్లాలనివేడు కున్నట్లు కందుల సంధ్యారాణి తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు సదానందం, వసంతలు కందుల సంధ్యారాణికి ఘనంగా సన్మానం చేశారు.

## ఈనెల 28న సింగరేణి డైరెక్టర్లతో జరుగునున్న స్ట్రక్చర్, సమావేశంలో కార్మికుల సమస్యలను చర్చించనున్నాం

### ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి బి సీతారామయ్య,



**గోదావరిఖని, వెలుతురు, నవంబర్ .15**
ఈనెల 28న సింగరేణి డైరెక్టర్లతో జరుగనున్న స్ట్రక్చర్ సమావేశంలో కార్మికుల సమస్యలపై చర్చించనున్నామని ఏఐటీయూసీ అధ్యక్ష, కార్యదర్శులువాసిరెడ్డి సీతారామయ్య, కొరిమిరాజ్ కుమార్, తెలిపారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్ లోశు క్రవారం ఏర్పాటు చేసినవిలేఖరుల సమావేశంలోవారు మాట్లాడుతూగత 10 సంవత్సరాలకాలంగా సింగరేణియాజ మాన్యంతోస్ట్రక్చర్ మీటింగ్,లుజరుగక పోవడంతోకార్మికుల సమస్యలుచాలా వరకు పెండింగ్ఉండి పోయాయని అన్నారు. 28న డైరెక్టర్స్‌తో జరిగే స్ట్రక్చర్ మీటింగ్ లో కార్మికులప్రధాన సమస్యలపై చర్చించనున్నామని తెలిపారు. డిస్మిస్ కార్మికులకు మరోఅవకాశం కల్పించాలని, మారుపేర్లకారణంగా విజిలెన్స్,సమస్యలతో ఉద్యోగాలను పొందకుండా ఉన్న వారి సమస్య పరిష్కారం చేయాలని,మైనింగ్ స్టాఫ్, కుసర్ఫెస్ అవకాశాలుఇచ్చేలా, ఇన్సెంటివ్ అమలయ్యేలా చూడాలని తదితర సమస్యలతోపాటు మెడికల్ కాలేజిలో25 శాతంసీట్లను కేటాయించాలని, ఈ పి,అపరేటర్ల సమస్యలను కూడా స్ట్రక్చర్ సమావేశంలో చర్చించడం జరుగుతుందని తెలిపారు. అలాగే కొన్ని కార్మిక సంఘాలు కార్మికుల చందాలపైఅవసరం రాద్ధాంతం చేస్తూ ఏఐటీయూసీ,ని కార్మికుల్లో బలహీన పర్చాలని కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు.అసలు కార్మికుల మెంబర్ షిప్ లేకుంటే ట్రేడ్ యూనియన్ ఉనికి ఉండదని,ప్రతి యూనియన్‌కు కార్మికులమెంబర్ షిప్ ఉందనిఅన్నారు. ఏఐటీయూసీ,గుర్తింపు సంఘంగా ఉన్నందున కార్మికుల అనుమతితో యాజమాన్యాన్ని డబ్బులు కట్ చేసి ఇవ్వమని కోరామని వెల్లడించారు.తమకు చందాలుఇవ్వడం ఇష్టంలేని కార్మికుల డబ్బులుతిరిగి ఇస్తామనిఅన్ని గనులపైనోటీస్ లు కూడావేశామని తెలిపారు.కార్మిక సంఘాలుఇలాంటి తప్పుడుఆరోపణలు మానుకోవాలని హితవుపలికారు. ఈ విలేఖరుల సమావేశంలో ఏఐటీయూసీఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్,

# మున్సిపల్ కార్మికుల సమ్మె జయప్రదం

### మున్సిపల్ యూనియన్ సీఐటీయూ నాయకులు, కార్మికులతో చర్చలు జరిపిన కమిషనర్

### పెండింగ్ ఈ ఎస్ ఐ జీతాలు ఈరోజు ఇచ్చేందుకు చెక్కు రాశారు, పీఫ్ త్వరలోనే కడతాం...

### పీఫ్ విత్ డ్రా సమస్య కూడా వారంలో పరిష్కారం చేస్తామని కమిషనర్ స్పష్టమైన హామీతో సమ్మె విరమణ

### పోరాటలతోనే సమస్యలు పరిష్కారం...

### సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు



**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 15:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల పెండింగ్ ఈ ఎస్ ఐ, పీఫ్ జమ చేయాలని, జీతాలు ఇవ్వాలని, పీఫ్ విత్ డ్రా సమస్య పరిష్కారం కోసం 2 రోజులుగా సమ్మె చేస్తున్న కార్మికుల డిమాండ్స్ పై మున్సిపల్ కమిషనర్ స్పష్టమైన హామీతో సమ్మె విరమణ చేయడం జరిగిందని, పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని ఐక్యంగా పోరాడాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు అన్నారు. సమ్మె సందర్భంగా మున్సిపల్ యూనియన్ సీఐటీయూ నాయకులు, కార్మికులతో కమిషనర్ చర్చలు జరిపి స్పష్టమైన హామీ ఇవ్వడంతో పాటు ఈ ఎస్ ఐ జీతాల అమౌంట్ కు చెక్కు రాసి సంతకాలు చేయ్యడంతో పాటు పీఫ్ విత్ డ్రా వారంలో పరిష్కారం అవుతుందని, పెండింగ్ పీఫ్ అమౌంట్ 30 రోజుల్లో జమ చేస్తామని కమిషనర్ సమ్మె టెంట్ వద్దకు వచ్చి స్పష్టమైన హామీ ఇవ్వడం తో సమ్మె విరమించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి సాయిలు మాట్లాడుతూ కార్మికుల హక్కులు, సమస్యలు పోరాటం ద్వారానే పరిష్కారం అవుతాయని, ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. పోరాడి విజయం సాధించిన కార్మికులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్, యూనియన్ సీఐటీయూ నాయకులు కామయ్య, యశోదమ్మ, పున్నెమ్మ, సంజీవ్, మోహన్, నరేష్, గుండు తదితరులు పాల్గొన్నారు.



## మహారాష్ట్రలో ఎన్నికల ప్రచార రంగంలోకి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ ముఖ్య నాయకులు...







**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 15:**
మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, మాజీ కేంద్ర హెూంశాఖ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుశీల్ కుమార్ షిండే, ప్రీనితి షిండేలతో కలిసి తెలంగాణ రాష్ట్ర రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, జడ్చర్ల శాసనసభ్యులు అనిరుధ్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి షోలాపూర్ సిటీ సెంట్రల్ భారత జాతీయ కాంగ్రెస్ నియోజకవర్గ అభ్యర్థి చేతన్ పండిట్ నరోటేకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు జహీరాబాద్ సిడిసి చైర్మన్ మహమ్మద్ అబ్దుల్ ముబీన్, జహీరాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు పి.నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అజిత్ పవార్ దశాబ్దాలుగా లౌకికవాది

### హిందూ వ్యతిరేక భావజాలంతో ఉన్నాడు

### అజిత్ పవార్ వ్యాఖ్యలపై దేవేంద్ర ఫడ్నవీస్ ఆగ్రహం

**మహారాష్ట్ర, నవంబర్ 15( వెలుతురు):**
యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ చేసిన "బాటేంగే తో కటేంగే"( విడిపోతే నాశనమైపోతాం అనే నినాదం మహారాష్ట్రలో సంచలనంగా మారింది. ఈ నినాదం బీజేపీ కూటమిలో కూడా చిచ్చురేపుతోంది. బీజేపీ మహాయుతి కూటమిలో భాగస్వామ్య పక్షంగా ఉన్న అజిత్ పవార్ ఈ నినాదాన్ని వ్యతిరేకించాడు. ఇది జార?ండ్, యూపీ ప్రాంతాల్లో పనిచేస్తుందని కానీ, మహారాష్ట్రలో నినాదం పనిచేయదంటూ ఇటీవల వ్యాఖ్యానించారు. అజిత్ పవార్ వ్యాఖ్యలపై డిప్యూటీ సీఎం, బీజేపీ నేత దేవేంద్ర ఫడ్నవీస్ విరుచుకుపడ్డారు. "అజిత్ పవార్ దశాబ్దాలుగా లౌకికవాద, హిందూ వ్యతిరేక భావజాలంతో ఉన్నాడు. సెక్యులరిస్టులుగా పిలుచుకునే వారులో నిజమైన సెక్యులరిజం లేదు. హిందుత్వను వ్యతిరేకించడం సెక్యులరిజమనే వ్యక్తులతో అతను ఉన్నాడు. ప్రజల మానసిక స్థితిని అర్థం చేసుకునేందుకు అతడికి కొంత సమయం పడుతుంది" అని దేవేంద్ర ఫడ్నవీస్ అన్నారు. ఈ వ్యక్తులు ప్రజల సెంటిమెంట్లు అర్థం చేసుకోలేదు, వారికి ప్రకటన యొక్క అర్థాన్ని తెలుసుకోలేరు, వారు వేరే ఏదైనా చెప్పాలనుకుంటున్నారు అని ఆయన అన్నారు.అజిత్ పవార్‌తో పాటు బీజేపీ నేతలు పంకాజా ముండే, అశోక్ చవాన్ కూడా ఈ నినాదంపై పెదవివిరిచారు. దివంగత బీజేపీ అగ్రనేత గోపీనాథ్ ముండే కుమార్తె ముండే మాట్లాడుతూ.. "తన రాజకీయాలు భిన్నమైనవని, ఒకే పార్టీకి చెందినప్పటికీ దీనికి మద్దతు ఇవ్వబోనని అన్నారు. ప్రతీ మనిషిని ఏకం చేయడమే నాయకుడి పని కాబట్టి, మేము మహారాష్ట్రకు అలాంటి టాపిక్స్ తీసుకురావాల్సిన అవసరం లేదు" అని అన్నారు. యోగి ఆదిత్యనాథ్ నినాదం ఇటీవల హర్యానా ఎన్నికల్లో బలంగా పనిచేసింది. హిందువులు అంతా ఐక్యంగా ఉండాలన్నదే ఆ నినాదం అర్థం, విడిపోతే నాశనం అవుతామని బంగ్లాదేశ్‌లోని హిందువుల పరిస్థితిని గురించి వ్యాఖ్యానించారు. మరోవైపు కాంగ్రెస్ చేస్తున్న "కులగణన" అనే ప్రతిపాదనకు వ్యతిరేకంగా ప్రధాని నరేంద్రమోడీ "ఏక్ హైతో సేఫ్ హై" (కలిసి ఉంటేనే సేఫ్) అని మరో నినాదం లేవనెత్తారు.

# మేము సహకరిస్తాం.. మాకు సహకరించండి..

### - మెదక్ రూరల్ సీఐ రాజశేఖర రెడ్డి



**కొల్చారం, వెలుతురు న్యూస్ నవంబర్ 15:**
కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తరలింపునకు రైతులకు తమ వంతు సహకారం అందిస్తామని, రోడ్డు భద్రతలో రైతులు తమకు సహకరించాలని మెదక్ రూరల్ సిఐ రాజశేఖర్ రెడ్డి అన్నారు. గ్రామాల సందర్శనలో భాగంగా మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి శుక్రవారం మండల కేంద్రమైన కొల్చారం గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం సిఐ మాట్లాడుతూ మా పోలీసులు ప్రతిరోజు కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తారని, కొనుగోలు కేంద్రాలలో గాని, ధాన్యం తరలింపునకు లారీల విషయంలో అవసరమైతే పోలీసుల సహకారం అందిస్తామన్నారు. అలాగే రోడ్డు భద్రత విషయంలో రైతులు పోలీసులకు సహకరించాలన్నారు. రోడ్లపై ధాన్యం ఆరబోయరాదని, కొనుగోలు కేంద్రంలో ఏర్పాటు చేసిన ఖాళీ స్థలంలోనే ధాన్యం ఆరబోయాలన్నారు. ధాన్యం ఆరబోసిన వారు టార్పాలిన్ కవర్లు, రాళ్లు రోడ్లపై ఉంచరాదన్నారు. తద్వారా ప్రయాణికులకు ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మహమ్మద్ గౌస్, పిఎసిఎస్ చైర్మన్ నాగూరు మనోహర్, మాజీ సర్పంచ్ ఉమా రాజా గౌడ్, ఉప సర్పంచ్ లింగోల చెన్నయ్య, నాయకులు చింతల గారి కృష్ణ, ఎల్ శ్రీనివాస్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వకీల్‌ల కోసం వ్యాసరచన పోటీ



**గోదావరిఖని, వెలుతురు, నవంబర్ 15:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ ) న్యాయ విభాగం చైర్మన్, పొన్నం అశోక్ గౌడ్ నేతృత్వంలో తెలంగాణ వ్యాప్తంగా వకీల్‌ల కోసం వ్యాసరచన పోటీ నిర్వహించడం జరుగుతుంది. న్యాయ సమాజాన్ని కలుపునకు ఉద్దేశించిన ఈ పోటీకి "ప్రస్తుత కాలంలో ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి ఆవశ్యకత అయిన రాజ్యాంగం" అనే ముఖ్యమైన అంశం నిర్ణయించబడింది. ఈ పోటీ తెలంగాణలోని అన్ని వకీల్‌లకు ఓపెన్‌గా ఉంటుంది. వారు ప్రస్తుత పరిస్థితుల్లో భారత రాజ్యాంగం ప్రజాస్వామ్యాన్ని రక్షించడంలో ఎంత ముఖ్యమైన పాత్ర పోషిస్తుందో గురించి తమ అభిప్రాయాలను వ్యక్తపరచవచ్చు. ఈ చర్య టీపీసీసీ న్యాయ విభాగం చేస్తున్న రాజ్యాంగం దాని ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడంలో భాగంగా నిర్వహించబడింది. వివరాల కోసం లేదా ప్రవేశాలను సమర్పించడానికి, దయచేసి టీపీసీసీ న్యాయ విభాగాన్ని సంప్రదించండి. టిపిసిసి స్టేట్ లీగల్ సెల్ కన్వీనర్ గడమల్ల వరలక్ష్మి, రామగుండం కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ చైర్మన్ కొప్పుల శంకర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోదావరిఖని బార్ ప్రెసిడెంట్ తౌటమ్ సతీష్, జనరల్ సెక్రెటరీ జవాజి శ్రీనివాస్, సీనియర్ అడ్వకేట్ పాత అశోక్ సార్, గడమల శ్రీనివాస్, రాజయ్య, మనోహర్, అంజలి, చిదురాల రమేష్, రాజేశ్వరి తదితరులున్యాయవాదులు పాల్గొన్నారు.

## వివేకవర్ధిని డిగ్రీ, పీజీ కళాశాలలో వాక్- ఇన్ - ఇంటర్వ్యూ.

**మంచిర్యాల, వెలుతురు, నవంబర్ 15:**



వివేకవర్ధిని డిగ్రీ, పీజీ కళాశాలలో వాక్- ఇన్ - ఇంటర్వ్యూ అప్ గ్రేడ్ వారి సహకారం తో హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్, ముతూట్ ఫినికర్ప్ లాలో శాశ్వత ప్రాతిపాదికన బ్యాంకులలో నెల కు 20,000 పైన జీతభత్యాలు అందుకొనే సువర్ణ అవకాశం. మంచిర్యాల జిల్లా కేంద్రం లో గల వివేకవర్ధిని డిగ్రీ అండ్ పీజీ కళాశాల లో వాక్ - ఇన్ - ఇంటర్వ్యూ 19-11-2024 మంగళవారం రోజు ఉదయం 10:30 నిమిషాల నుండి కళాశాల ప్రాంగణంలో నిర్వహించబడును. ఏదైనా డిగ్రీ/ బిటెక్ లో 50% మార్కులు కలిగివుండి 1994-2004 మధ్య జన్మించి 30 సంవత్సరాలు లోపు వయసు ఉన్నవారు అర్హులు. వివరాలకు 8106764653, 70953 81280 లను సంప్రదించండి. నిరుద్యోగులు అధిక సంఖ్య లో పాల్గొని ఈ సువర్ణ అవకాశం ను సద్వినియోగం చేసుకోవాలనికళాశాల కరస్పాండెంట్ డా. చంద్రమోహన్ గౌడ్ ఉదారి కళాశాల ప్రిన్సిపాల్ ఆర్. శ్రీనివాస్ కోరారు .

## నవంబర్ 30 లోపు విదేశీ విద్య ప్రవేశ పరీక్షలకు ఉచిత శిక్షణ దరఖాస్తులు సమర్పించాలి.

**జిల్లా మైనార్టీస్ సంక్షేమ అధికారి జే.రంగా రెడ్డి**

**పెద్దపల్లి, వెలుతురు,నవంబర్ -15:** నవంబర్ 30 లోపు విదేశీ విద్య ప్రవేశ పరీక్షలకు ఉచిత శిక్షణ దరఖాస్తులు సమర్పించాలని జిల్లా మైనార్టీస్ సంక్షేమ అధికారి జే.రంగా రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ మైనారిటీ స్టడీ సర్కిల్ ద్వారా విదేశాలలో ఉన్న విజ్ఞత విద్యను అభ్యసించేందుకు ఐ.ఈ.ఎల్.టి.ఎస్ , జి.ఆర్.ఈ, టోఫెల్ పరీక్షలకు ఉచిత శిక్షణ అందించడం కొరకు అర్హులైన మైనారిటీ అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఆసక్తిగల మైనారిటీ అభ్యర్థులు తమ విద్యా పత్రాల జిరాక్స్ కాపీలు ఆధార్ జిరాక్స్, 2 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో నవంబర్ 30 లోగా తెలంగాణ మైనార్టీ స్టడీ సర్కిల్ హైదరాబాద్ నందు దరఖాస్తులు సమర్పించాలని, ఇతర వివరాలకు 040-23236112 ఫోన్ నెంబర్, ఈమెయిల్ directormsccctelangana @gmail.com కార్యాలయ వేళలో సంప్రదించాలని మైనారిటీ సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో తెలిపారు.

## ఈనెల 20న,సింగరేణి మారుపేర్ల బాధితుల ఐక్య సమావేశం కు కదలి రావాలి

**గోదావరిఖని, వెలుతురు,నవంబర్ .15**



మారు పేర్ల బాధితుల సమావేశం ఈనెల20వ తేదీన గోదావరిఖని చౌరస్తాలో మారుపేర్ల బాధితుల ఐక్య సమావేశం విజయవంతం చేయాలని మారు పేర్ల బాధితులు లంక శ్రావణ్, పున్నంవెంకటేష్, పిలుపునిచ్చారు. ఈనెల 28వ తేదీన సింగరేణిలో స్ట్రక్చర్ మీటింగ్ సమావేశం ఉన్నందుకారణంగా ఎన్నోసంవత్సరం నుండి ఇబ్బంది పడుతున్న మారు పేరుల సమస్యపైన బాధితులు అందరూ కూడా ఏకమై ఉండాలని, ఈనెల 20వతేదీన రామగుండం, శ్రీరాంపూర్, మంచిర్యాల ప్రాంతం అంతట నుండి మారుపేర్ల సమస్యపైన ఇబ్బంది పడుతున్నబాధితుల అందరుకూడా రామగుండం చౌరస్తాలో సమావేశానికి హాజరు కావాలని.. ఇటీ లిస్టులో కేవలం 72 మంది పేర్లు మాత్రమే ఉన్నాయి,రామగుండం పరిసరాల ప్రాంతం నుండి మారుపేర్లతో ఇబ్బంది పడుతున్న బాధితులు వారి పేర్లు నమోదు చేసుకోగలరని కోరారు. ఈ సమావేశానికి పాల్గొన్నవారు లక్క శ్రావణ్, పున్నం వెంకటేష్, వెంకట్, సందీప్,సత్యం, తిరుమల శ్రీనివాస్, హరీష్, యాదవ్, శ్రావణ్,మాచర్ల నవీన్, బాలుగౌడ్, రంజిత్, సంతోష్, ఎడ్లపల్లి ఆదినారాయణ, అంబటి రాజశేఖర్, కార్తీక్, చాలామంది మారుపేర్ల బాధితులు పాల్గొన్నారు.

# కొనుగోలు చేసిన ధాన్యం త్వరితగతిన తరలించాలి

**కొనుగోలు చేసిన ధాన్యం వివరాల ట్యాబ్ ఎంట్రీ 100 శాతం పూర్తి చేయాలి**

**ఇంటింటి సర్వే వివరాలను పకడ్బందీగా సేకరించాలి**

**ఎలిగేడు మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి, వెలుతురు , నవంబర్ -15:** ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం తేమ శాతం 17 రాగానే కొనుగోలు చేసి త్వరితగతిన తరలించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఎలిగేడు మండలంలో విస్తృతంగా పర్యటించి ధాన్యం కొనుగోలు కేంద్రాలు, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ను పరిశీలించారు. ఎలిగేడు మండలంలోని నర్సాపూర్ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రం ఇంటింటి సర్వే, ఎలిగేడు మార్కెట్ యార్డు, ఇంటింటి సర్వే , దూళికట్ట గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం నాణ్యతను నిరంతరం పరిశీలించాలని, ధాన్యం తేమశాతం 17 రాగానే వెంటనే కొనుగోలు చేసి, సెంటర్ కు కేటాయించిన రైస్ మిల్లులకు త్వరితగతిన తరలించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.



మన జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడాలని, 100 శాతం కొనుగోలు ధాన్యం వివరాల ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. సన్న రకం ధాన్యం కొనుగోలు ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోతలు లేకుండా చూడాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర గన్ని బ్యాగులు అందుబాటులో పెట్టుకోవాలని కలెక్టర్ సూచించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ పక్కగా చేయాలని, ప్రతి కుటుంబం వివరాలు పక్కాగా సేకరించాలని, ఏ ఒక్క కుటుంబం కూడా మిస్ కావడానికి వీల్లేదని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఎలిగేడు మండల తహసిల్దార్ బషీర్, అదనపు డిఆర్డిఓ రవికుమార్,ఎంపీడీవో భాస్కర్ రావు, ఏఓ ఉమాపతి, ఏపీఎం సుధాకర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జన్మదినం సందర్భంగా తబితా ఆశ్రమా నిర్మాణానికి 50,000

**కృతి నంద పుట్టినరోజు సందర్భంగా తబితా ఆశ్రమంలో పిల్లల మధ్య కేక్ కట్ చేసి అనంతరం పిల్లలకు చలి శ్వేటర్స్, నూతన వస్త్రాలు పంపిణి.**



**గోదావరిఖని, వెలుతురు, నవంబర్ 15:** గోదావరిఖనికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త అనిత క్రాంతికుమార్ ల చిన్న కూతురు క్రితినందన జన్మదినం సందర్భంగా రామగుండం తబిత ఆశ్రమంలో ఘనంగా పిల్లల మధ్య పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం జరిగింది. అనంతరం పిల్లలందరికి చలికాలం సందర్భంగా నూతన స్వేటర్లు, వస్త్రాలు అందించి రుచికరమైన బోజనాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనిత క్రాంతి కుమార్ మాట్లాడుతూ తబితా ఆశ్రమ పిల్లలకు నిరంతరం మా వంతుగా సహాయ సహకారాలు అందిస్తామని అదేవిధంగా తబితా ఆశ్రమ నిర్మాణానికి 50వేల రూపాయలు మా వంతుగా సహాయ సహకారాలు అందిస్తున్నామని పిల్లలకు కావలసిన సౌకర్యాలు వారికి విద్యకు సంబంధించినటువంటి పుస్తకాలు వారికి అవసరమైనటువంటి వస్తువులు అన్నింటిని కూడా మా వంతుగా సహాయ సహకారాలు అందిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు భూక్య విమల వీరేందర్ తో పాటు మాజి ఎమ్మెల్యే కోరుకొంటి చందర్, పెంట రాజేష్, అనిత క్రాంతి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అల్లెగ్రో పరిశోధన కేంద్రం ఏర్పాటుతో 500 మందికి ఉద్యోగాలు

## ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



**గోదావరిఖని, వెలుతురు, నవంబర్ 15:** ఆటోమోటివ్, విద్యుత్తు వాహనాల తయారీలో ఉపయోగించే మ్యాగ్నెటిక్, సెన్సర్లు, చిప్ ల తయారీలో దిగ్గజ సంస్థ అల్లెటగ్రో మైక్రోసిస్టమ్స్ హైదరాబాద్ లో పరిశోధన, అభివృద్ధి (ఆర్ అండ్ డి) విభాగాన్ని ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చిందని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. శుక్రవారం నాడు అల్లెగ్రో కంపెనీ ప్రతినిధులతో ఎంఓయూ పూర్తి అయిన అనంతరం సచివాలయంలో మీడియా సమావేశంలో రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రసంగించారు. ఈ సంస్థ పరిశోధన కేంద్రం ఏర్పాటు వల్ల 500 మంది ప్రతిభావంతులకు ఉద్యోగాలు లభిస్తాయని మంత్రి తెలిపారు. తెలంగాణాలో ఉన్న పారిశ్రామిక అనుకూల వాతావరణానికి సంతృప్తి చెందిన తర్వాత హైదరాబాద్ ను ఎంచుకున్నట్టు అల్లెగ్రో యాజమాన్యం తెలపడం హర్షదాయకమని శ్రీధర్ బాబు అన్నారు. అభివృద్ధి, పరిశోధన కేంద్రం ఏర్పాటులో ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. అల్లెగ్రో రాకతో రాష్ట్రంలో సెమీకండక్టర్ చిప్ ల తయారీ పరిశ్రమకు ఊతం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. విద్యుత్తు వాహనాల సిగ్నల్ డిజైన్, వెరిఫికేషన్, వ్యాలిడేషన్ తో పాటు రోబోటిక్ ఆటోమేషన్ లో కూడా అల్లెగ్రా చిప్ లను రూపొందిస్తుందని వెల్లడించారు. బిఎండబ్ల్యు విద్యుత్తు కార్ల తయారీ సంస్థతో పాటు ఇవి రంగంలో బ్యాటరీల నిర్వహణ, పవర్ చిప్ ల తయారీలో ఈ సంస్థ అగ్రగామిగా ఉందని శ్రీధర్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లెగ్రో మైక్రోసిస్టమ్స్ సిఇఓ వినీత్ నర్గావాలా, సీనియర్ విపి సుమన్ నారాయణ్, మరో సీనియర్ విపి మ్యాక్స్ గ్లోవర్ లు పాల్గొన్నారు.

# హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి లో వైద్యుల నిర్లక్ష్యానికి పసికందు మృతి..

**ఆసుపత్రి వద్ద మృత శిశువుతో బంధువుల ఆందోళన... పోలీసులకు ఫిర్యాదు....**





హుజురాబాద్ వెలుతురు నవంబర్ 15: ప్రసూతి వైద్యం కోసం హుజురాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి వెళితే అక్కడ వైద్యుల నిర్లక్ష్యానికి గర్భ శిశువు బలైంది. బాధితులు తెలిపిన కథనం ప్రకారం వివరాల్లోకి వెళితే కరీంనగర్ కు చెందిన కళ్లెం లక్ష్మి ప్రెగ్నెన్సీ డెలివరీ కోసం హుజురాబాద్ బుడిగ జంగ కాలనీలోని తన తల్లి గంధం రాజేశ్వరి వద్దకు వచ్చి, . ఇక్కడే ఉంటూ రెగ్యులర్ గా హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించుకుంటుంది. లక్ష్మికి గురువారం రోజున సాయంత్రం పురిటినొప్పులు రావడంతో హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్తే . వెంటనే ఆపరేషన్ చేయాలని చెప్పిన వైద్యులు



సమయానికి చికిత్స చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పుట్టిన ఆడ శిశువు మృతి చెందిందని బాధితురాలి బంధువులు ఆరోపించారు. ఈ మేరకు గురువారం రాత్రి మృతి చెందిన శిశు మృతదేహంతో బాధితురాలు లక్ష్మీ భర్త కళ్లెం నాగరాజు, తల్లి రాజేశ్వరి, బంధువులు ఆస్పత్రి వద్ద ఆందోళన చేపట్టారు. తమ పురిటి బిడ్డ మృతికి కారణమైన హుజురాబాద్ ప్రభుత్వ వైద్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోని, తమకు న్యాయం చేయాలని కోరుతూ బాధితురాలు తల్లి రాజేశ్వరి సర్కిల్ ఇన్స్పెక్టర్ కు ఫిర్యాదు చేశారు.

## రూ.2 లక్షలకు పైబడిన వాళ్ళ రుణమాఫీ

**వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల వెల్లడి**

**హైదరాబాద్, నవంబర్ 15( వెలుతురు):** రూ.2లక్షలకు పైబడిన వాళ్ళ రుణమాఫీ పై త్వరలోనే ప్రకటన చేస్తామని వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు గుడ్ న్యూస్ చెప్పారు. రైతు భరోసా సబ్ కమిటీ నివేదిక రాగానే రైతులకు అందజేస్తామన్నారు. ఈ ఏడాది వరి సాగులో తెలంగాణ టాప్ స్థానంలో నిలిచిందన్నారు. ఒక కోటిన్నర లక్షల ఎకరాల దిగుబడితో పంజాబ్ రాష్ట్రాన్ని వెనక్కి నెట్టామన్నారు. గతంలో 41లక్షల ఎకరాలల్లో ఉన్న దొడ్డు ధాన్యం ఈ ఏడాది 21లక్షలకు పడిపోయిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సన్న ధాన్యం దిగుబడి పెరిగిందని, దేశ వ్యాప్తంగా సన్న ధాన్యానికి డిమాండ్ పెరిగిందన్నారు. 25 జిల్లాల్లో ధాన్యం కొనుగోళ్లు జరుగుతున్నాయని తెలిపారు. గతంలో ఈ రోజు నాటికి 17 జిల్లాల్లో మాత్రమే జరిగాయన్నారు. 9.7 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్ళు ఇప్పటికీ రాష్ట్ర వ్యాప్తంగా చేశారన్నారు. 6 వందల 25 కోట్లు ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు డబ్బులు అందించామన్నారు.

## డయల్ యువర్ డిఎం కార్యక్రమానికి విశేష స్పందన,,



**గోదావరిఖని, వెలుతురు, నవంబర్ ,15** గోదావరిఖని డిపో మేనేజర్, ఎం నాగభూషణం, ఆధ్వర్యంలో శుక్రవారం, ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగిన డయల్ యువర్ డిఎం కార్యక్రమంలో ప్రయాణికుల వద్ద నుండి విశేష స్పందన లభించినది. దాదాపు 25 ఫోన్ కాల్స్ వచ్చినవి. రద్దీ ఎక్కువగా ఉన్న రూట్లలో అనగా గోదావరిఖని- మణుగూరు, గోదావరిఖని- జమ్మికుంట, గోదావరిఖని-మంథని మధ్య బస్సులు ట్రిప్పులు పెంచమని కోరినారు. అలాగే గోదావరిఖని- కరీంనగర్ రూట్ నందుడీలక్స్,బస్సులు కావాలనిమగ ప్రయాణికులు కోరినారు. అడిగిన వాటికి బదులిస్తూడిఎం,క్రొత్త బస్సులు వచ్చిన తర్వాత పై అధికారుల ఆదేశాలమేరకు బస్సుల ట్రిప్పులు పెంచుతామని హామీ ఇచ్చరు.

## ఎన్టిపిసి సంస్థ, ఎన్ టి పి సి ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నాం,

**ఎన్టిపిసీ,డైరెక్టర్ షణ్ముఖ సుందరం,**



**గోదావరిఖని, వెలుతురు,నవంబర్, 15** రామగుండం ఎన్టిపిసి, సంస్థ ఎన్టీపీసీ ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని ఆ సంస్థ ప్రాజెక్ట్స్, డైరెక్టర్ కె.షణ్ముఖ సుందరం అన్నారు. రామగుండం ఎన్టీపీసీలోని పర్మినెంట్, టౌన్షిప్ కాకాతీయ ఆడిటోరియంలో గురువారం రాత్రి రామగుండం ప్రాజెక్టు ఆవిర్భావ వేడుకలను ఆయనజ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. సంస్థ అభివృద్ధికి ఉద్యోగుల అంకితభావం ఎంతో సహకరించిందన్నారు. రామగుండం రీజియన్ ఎగ్జిక్యూటివ్, డైరెక్టర్, కేదార్ రంజన్ పాండు, మాట్లాడుతూ రాగుండంలోని ఎన్టీపీసీ విస్తరణ పనులు శరవేగంగా సాగుతున్నాయని అన్నారు. రామగుండం ఎన్టీపీసీ సంస్థమన దేశంలోనే అతిపెద్ద విద్యుత్ సంస్థగా ఆవిర్భవించడం మనకెంతో గర్వకారణని అన్నారు. రాష్ట్రంలోని విద్యుత్ ప్రాజెక్టు 47వ వసంతంలోకి అడుగిడుతున్న సందర్భంగా వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం కళాకారులు ప్రదర్శించినసాం స్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎన్టీపీసీ ఉన్నత అధికారులు, యూనియన్ ప్రతినిధులు, ఉద్యోగ కుటుంబాలు పాల్గొన్నారు.

## ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన వివరములు విజయవంతం చేయండి.

**ఆలయ ఫౌండేషన్, ఇంచార్జ్ ఐత శివకుమార్**




**గోదావరిఖని, వెలుతురు, నవంబర్, 15** ఆలయ ఫౌండేషన్ చైర్మన్ పరికిపండ్ల నరహరిఆధ్వర్యంలో ఈనెల16 న రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నామని ఆలయ ఫౌండేషన్, రామగుండం, ఇన్చార్జి ఐత శివ కుమార్, కడమండ్ల శ్రీహరి, తెలిపారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో, శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గోదావరిఖని, ఎల్బీ నగర్, తలసేమియా చిన్నారుల కోసం చేపడుతున్న రక్తదాన శిబిరంలో యువత పాల్గొని రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలో దాదాపు10 వేలమంది చిన్నారులు తలసేమియా వ్యాధితో బాధపడుతున్నారని వారికి మంచిర్యాలలో రెడ్ క్రాస్, సొసైటీ ద్వారాచికిత్స అందించడం జరుగుతుందని తెలిపారు. గత 10 సంవత్సరాలుగా కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలో రక్తదాన శిబిరం ద్వారా తల సేమియా చిన్నారులకు అండగా నిలుస్తూ వస్తున్నామని ఈ సంవత్సరం తన కొడుకుపవన్ అర్జున్ సాయిపుట్టిన రోజు సందర్భంగా ఎల్బి నగర్‌లో రక్తదాన శిబిరంఏర్పాటు చేయడం జరుగుతుందని, ఐతశివ వెల్లడించారు. ఈ విలేఖరుల సమావేశంలో ఆలయ ఫౌండేషన్, సభ్యులు హరి రామకృష్ణ, రాజన్న, నాగరాజు, ప్రశాంత్, సుధీర్, ఆసం కుమార్, సతీష్, నరేష్, అంకూస్, పాల్గొన్నారు..

## అనుమని కిరాణా షాపులు పాన్ షాప్ లను తనిఖీ చేసిన ఎస్ఐ,లు

**గోదావరిఖని వెలుతురు. నవంబర్.15**



పోలీస్ అధికారుల సూచనలమేరకు శుక్రవారం, గోదావరిఖని వన్ టౌన్,ఎస్ ఐ,లు, శ్రీనివాస్, రమేష్,కలిసి, గోదావరిఖని, వన్, టౌన్,ప్రాంతంలోని ఐసోలేటెడ్ స్పాట్‌లు, అనుమానిత కిరాణా దుకాణాలు,గంజాయి విక్రయాలు,లేదా వినియోగంకోసం పాన్ షాపులనుఆశ్చర్యకరంగా తనిఖీ చేపట్టడం జరిగిందనివారు తెలిపారు,

## కేటీఆర్ నీ పొలిటికల్ డ్రామాలు ఆపు

### టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్ హితువు



**హైదరాబాద్, నవంబర్ 15( వెలుతురు):**
కేటీఆర్ నీ పొలిటికల్ డ్రామాలు ఆపాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్ హితువు పలికారు. మీరు పవర్ కోసం రాజకీయంగా దిగజారడం మంచిది కాదని ఫైర్ అయ్యారు. మీరు అధికారం కోసం ఎవరినైన వదిలిపెట్టరని అన్నారు. ఎవరి పైననైన దాడులు చేస్తారని అర్థం అయిందన్నారు. మీ రాజకీయం కోసం పొలిటికల్ గా ఎవరినైన వాడుకుంటారన్నారు. అధికారులపై దాడులు చేయడం దేశం మొత్తం చర్చ జరుగుతుందన్నారు. మీరు రాజకీయాలకు తెలంగాణ ప్రతిష్ఠ దిగజార్చకండి అన్నారు. మీ రాజకీయాలకు తెలంగాణ ప్రజలు చరమ గీతం పాడుతారన్నారు. రైతుల పేరు మీద గుండాలను పంపించి దాడులు చేయించారని మండిపడ్డారు. రైతుల మీద కేసులు పెట్టొద్దని ప్రభుత్వం చెప్పింది, వాళ్ళమీద కేసులు పెట్టలేదన్నారు. దాడులకు పురిగొల్పిన వాళ్లు, కారణమైన అల్లరి మూకలపై మాత్రమే కేసులు పెట్టారన్నారు. ఇప్పటి కైన పొలిటికల్ డ్రామాలు ఆపాలని కేటిఆర్ కు హితువు పలికారు.

## రాజ్యాంగానికి వ్యతిరేకంగా వక్ఫ్ బోర్డు

### కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ కొండా



**హైదరాబాద్,నవంబర్15( వెలుతురు):**
రాజ్యాంగానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ వక్ఫ్ బోర్డును తీసుకొచ్చిందని, సుప్రీంకోర్టుకు మించి వక్ఫ్ బోర్డుకు అధికారాలిచ్చారని బిజెపి ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి మండిపడ్డారు. వక్ఫ్ బోర్డు అనేది ఒక క్రూరమైన హాస్యం. నవ్వాలో.. ఏడవాలో.. బాధపడాలో తెలియని పరిస్థితిగా ఉందని అన్నారు. ఔరంగజేబు విధానాలు ఇప్పటికీ ప్రజలను పీడిస్తున్నాయని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. '300 ఏళ్ల క్రితం ఔరంగజేబు నోటి మాటతో భూములు ఇచ్చి ఉండొచ్చు. కానీ, నేడు కుప్పలు కుప్పలుగా డాక్యుమెంట్స్‌తో ఆ భూములు మావి అని అంటున్నారు. ప్రజాస్వామ్యంలో సుప్రీంకోర్టు కీలకం.. ఎవరైనా సుప్రీంకోర్టు ఆదేశాలు పాటించాల్సిందే.. శీతాకాల సమావేశాల్లో వక్ఫ్‌బోర్డు బిల్లు పార్లమెంట్‌లో పాస్ అవుతుంది. వక్ఫ్ బోర్డు సవరణ చట్టం ముస్లిం సమాజానికి వ్యతిరేకం కాదు' అని ఎంపీ అన్నారు.

## ఫిలిప్పీన్స్‌లో మెడికో అనుమానాస్పద మృతి

### సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరుకు చెందిన స్నిగ్ధగా గుర్తింపు

**హైదరాబాద్,నవంబర్15( వెలుతురు):**
విదేశాలలో ఉన్నత చదువుల కోసం వెళ్లిన మరో తెలుగు విద్యార్థి చనిపోవడం కలకలం రేపుతోంది. ఫిలిప్పీన్స్‌లో ఎంబీబీఎస్ చదువుకుంటున్న సంగారెడ్డి జిల్లాకు చెందిన చింత స్నిగ్ధ అమనునాస్పద స్థితిలో మృతిచెందారు. అయితే పుట్టినరోజు నాడే స్నిగ్ధ చనిపోవడంతో ఆమె మృతిపై కుటుంబసభ్యులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌రు మండలంలోని ఇంద్రేశం గ్రామానికి చెందిన చింత స్నిగ్ధ ఫిలిప్పీన్స్‌లో ఎంబీబీఎస్ చేస్తున్నారు. మనీలాలోని పెర్పెక్చువల్ హెల్త్ యూనివర్సిటీలో మెడిసిన్ రెండో సంవత్సరం చదువుతున్నారు. ఆమె పుట్టినరోజున విష్ చేద్దామని ఫ్రెండ్స్ ఆమె గదికి వెళ్లారు. కానీ అప్పటికే స్నగ్ధ అనుమానాస్పద స్థితిలో చనిపోయి కనిపించారు. తమ కూతురు చనిపోయిందని తెల్లవారు జామున 3 గంటల సమయంలో సమాచారం రావడంతో విద్యార్థి ని స్నిగ్ధ కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఆమె తండ్రి చింత అమృతరావు మెదక్ పట్టణం విద్యుత్ శాఖలో డీఈగా విధులు నిర్వహిస్తున్నారు. ఉన్నత చదువుల కొరకు విదేశాలకు వెళ్లిన కుమార్తె ఆకస్మిక మరణాన్ని కుటుంబం జీర్ణించుకోలేక పోతోంది. అది కూడా పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాల్సిన కుమార్తె ఇక ప్రాణాలతో లేదని తెలియడంతో వాళ్లు కన్నీటి పర్యంతమవుతున్నారు. కుమార్తె స్నిగ్ధ మృతదేహాన్ని స్వస్థలానికి రప్పించేందుకు ఏర్పాట్లు చేయాలని ఫిలప్పీన్స్ అధికారులతో మాట్లాడాలని తెలంగాణ ప్రభుత్వాన్ని అమృత్‌రావు కోరారు.

## పట్టణంలో ఎవరైనా చెత్త వేస్తే నీళ్లు కట్ చేస్తా

### తాడిపత్రి పట్టణ ప్రజలకు జేసీ ప్రభాకర్ రెడ్డి వార్నింగ్

**అమరావతి, నవంబర్15( వెలుతురు):**
తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి సంచలన కామెంట్స్ చేశారు. తాడిపత్రి పట్టణ ప్రజలకు డెడ్ లైన్ విధించారు. ఈ క్రమంలో పట్టణ ప్రజలకు నాలుగు ఆప్షన్లు ఇచ్చారాయన. పట్టణంలో ఎవరైనా చెత్త వేస్తే నీళ్లు కట్ చేస్తామని సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. అంతేకాదు కరెంటు కట్ చేస్తామన్నది రెండో ఆప్షన్. చివరగా పెనాల్టీ వేయడమేకాదు.. చెత్తను తీసుకొచ్చి సరాసరి మీ ఇంట్లోనే వేస్తామన్నారు. ఊరు బాగుంటే అందరం బాగుంటామన్నది ఆయన కాన్సెప్ట్. కానీ ప్రజల తీరు ఏ మాత్రం మారలేదు. దీంతో తమ మనసులోని ఆవేదనను బయటపెట్టారాయన జేసీ ప్రభాకర్‌రెడ్డి. మీరు మారుతారా? లేకుంటే తాడిపత్రి నుండి నన్ను తరిమికొట్టండంటూ వ్యాఖ్యానించారు. చివరకు వాహనాలు సైతం సరిగా పెట్టలేరా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పునాదుల్లేని స్కిల్ విద్య!

**హైదరాబాద్, నవంబర్ 15( వెలుతురు):**
రాష్ట్రానికి ఇంకా విద్యా మంత్రి నియామకం జరగలేదు. బీఏ చదివిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆ శాఖను నిర్వహిస్తూ.. రోజుకొకటి అన్న తీరులో విద్యా సంస్కరణల ప్రకటన చేస్తున్నారు. రాష్ట్ర విద్యార్థి, యువత ఉపాధి విషయంలో ఆయన ఆలోచనా విధానం పూర్తిగా లోపభూయిష్టంగా ఉన్నది. విద్యావంతులైన యువత వ్యక్తిగత ప్రజ్ఞ, ఆసక్తుల పట్ల శ్రద్ధ, అవగాహన లేకుండా వారందరిని పారిశ్రామికవేత్తలకు ఊడిగం చేసే వైట్ కాలర్ కూలీలుగా మార్చడమే గొప్ప కార్యమని ఆయన అనుకుంటున్నారు.

రాష్ట్రంలో ఒకవైపు లక్షల మంది రైతులు రుణమాఫీ, రైతు భరోసా అందక బాధల్లో ఉన్నారు. ఇలాంటి ఎన్నో ప్రాథమ్యాలను పక్కనబెట్టి ముఖ్యమంత్రి కేవలం నగర అభివృద్ధిపై అద్భుతాలను చెప్తూ స్టేట్ సీఈవోలాగా వ్యవహరిస్తున్నారు. చంద్రబాబు సైబరాబాద్ నిర్మిస్తే తాను ఫోర్త్ సిటీని నిర్మిస్తున్నానన్నారు. వ్యవసాయం దండగ, చరిత్ర చదివితే ఏం లాభమన్న బాబు పోకడలు రేవంత్‌లో పొడ సూపుతున్నాయి. ఫోర్త్‌సిటీ గురించి ఘనంగా చెప్తూ న్యూయార్క్, సింగపూర్, దుబాయ్‌లను మించిన నగరంగా దానిని రూపొందిస్తామన్నారు. కాలుష్య రహిత నెట్ జీరో సిటీగా వృద్ధి పరుస్తామన్నారు. అందులో ప్రముఖ ఫార్మా, ఐటీ కంపెనీలు వెలుస్తాయంటున్నారు. వేల కోట్ల విదేశీ పెట్టుబడులతో ఉపాధి అవకాశాలకు కొదవ ఉండదంటున్నారు. రేవంత్ కల కంటున్న ఫ్యూచర్ సిటీ వల్ల తెలంగాణలోని సామాన్య ప్రజల కష్టాలు తీరే మార్గాలేవీ లేవు. రైతు కుటుంబంలో నలుగురుంటే ఒకరు వ్యవసా యంలో ఉండి మిగతా ముగ్గురు బయట ఉద్యోగాలు వెతుక్కోవా లన్నారు. పరోక్షంగా సాగును నిరుత్సాహపరిచే తీరు ఈ మాటల్లో కనపడుతున్నది. నగరాల్లోని పరిశ్రమలకు నిరంతరంగా కార్మికుల సరఫరా కోసం వ్యవసాయాన్ని నష్టాల్లో ఉంచాలనే చీకటి ఒప్పం దాలు జరుగుతున్నాయనే మాటలో నిజమే ఉన్నది. వ్యవసాయం కూడా ఆర్థిక చోదకశక్తిగాఎదగాలనిబ్రెజిల్‌లాంటి దేశాలు యువతను ఆ వైపు ప్రోత్సహిస్తుంటే మన ఆలోచన మరోలా ఉన్నది.

ఆ తర్వాత స్కిల్ యూనివర్సిటీ గురించి చెప్పుకోవాలి. 57 ఎకరాల్లో రూ.150 కోట్లతో అది నిర్మించబడుతుంది. ప్రైవేట్, ప్రభుత్వ భాగస్వామ్యంతో నడిచే ఈ సంస్థకు టెక్ మహేంద్ర అనే ప్రైవేట్ సంస్థ యజమాని ఆనంద్ మహీంద్రా ఛాన్సలర్‌గా ఉంటారు. ప్రభుత్వం కోరి



మరీ ఆయన్ని ఆ పీఠంపై కూర్చోబెడుతోంది. వచ్చే ఏడాది 2 వేలతో అడ్మిషన్లు మొదలై క్రమంగా పెరుగుతూ ఏటా 20 వేల మంది విద్యార్థులకు నైపుణ్యం అందించే స్థాయికి అది చేరుతుందని ప్రకటించారు. ఆ చదువులకు ఫీజులు ఎంత, విద్యార్థులకు ప్రభుత్వం నుండి లభించే రాయితీలు ఏమిటో తెలియదు. వీరి నైపుణ్యమంతా ప్రైవేటు కంపెనీలకు ధారపోయవలసిందే. ప్రైవే ట్ కంపెనీలు ఇచ్చే జీతభత్యాలు, వాటి విధుల నియమాలు, ఉద్యోగ భద్రతల విషయంలో మాత్రం ప్రభుత్వాలు కల్పించుకోవు. మన కనీ స వేతనాలు, పని గంటలు, కార్మిక చట్టాలు ఏ కంపెనీలు పాటించే అవసరం లేదు.

ప్రస్తుతం రాష్ట్రంలోని ఇంజినీరింగ్ కాలేజీల ద్వారా ఏడాదికి లక్షకు పైగా యువత సాంకేతిక విద్యను పూర్తిచేసుకుంటున్నారు. వారిలో కేవలం 20 శాతం మందికే సరైన ఉద్యోగాలు లభిస్తున్నాయి. మిగతావారిలో నైపుణ్యాల లేమి ఉందని కంపెనీలు చెప్తున్నాయి. ఇందు కు ఆయా ఇంజినీరింగ్ కాలేజీల్లోని బోధన, మౌలిక సదుపాయాల కొరతనే తప్పు పట్టాలి. వాటిపై ప్రభుత్వ అజమాయిషీ లేకపోవడమే ఈ పరిస్థితికి ప్రధాన కారణం. లక్ష మందికి నా లుగేండ్ల పాటు కోర్సుకు తగిన నాణ్యమైన విద్యను కచ్చితంగా అందిస్తే వారికి స్కిల్స్ నే ర్పే మరో సంస్థ అవసరమే లేదు. ఈ రకంగా చూస్తే స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు కేవలం పారిశ్రామికవేత్తల ప్రయోజనం కోసమే అనుకోవాలి. ముఖ్యమంత్రి ఈ మధ్య మరో విచిత్రమైన నైపుణ్య ఆలోచనను ప్రకటించారు. అదే మినీ డిగ్రీ ప్రోగ్రాం. దాని ప్రకారం.. 2024-25 విద్యా సంవత్సరం నుంచి ఏడాదికి 10 వేల మంది డిగ్రీ విద్యార్థులకు బ్యాంకింగ్, ఫైనాన్స్, బీమా రంగాల్లో శిక్షణ ఇస్తారు. దీనికోసం ఇంజినీరింగ్, డిగ్రీ విద్యార్థులను ఐదేసి వేల చొప్పున ఎంపిక చేస్తారు. ఈ శిక్షణ ద్వారా ఆయా విద్యార్థులకు కోర్సు పూర్తికాగానే ఉద్యోగ అవకాశం లభిస్తుందని ప్రభుత్వ తలంపు. బీఏ, బీకాం చేసేవారికి ఇది ఉపయోగపడవచ్చు. కానీ, ఒక ప్రత్యేక సాంకేతిక విద్యను అభ్యసించిన వారికి ఈ మినీ డిగ్రీ వల్ల ప్రయోజనం ఉండదు. పని మెళకువలు నేర్చుకున్న యువత ఏదో చేసుకొని బతుకుతారనే ఆలోచన దీర్ఘకాలంలో బెడిసికొడుతుంది. ఒకేరకమైన నైపుణ్యం కలవారి సంఖ్య హద్దు దాటితే వారిలో వారికే పోటీ పెరిగి కంపెనీలు ప్యాకేజీలు తగ్గించే అవకాశం ఉన్నది. కొత్తగా చేరినవారికి కాగ్నిజెంట్ ఏడాదికి రూ.2.5 లక్షల ప్యాకేజీ ఇస్తున్నది. తొందరగా ఉద్యోగం వదిలేస్తే విప్రో రూ.లక్ష జరిమానా వేస్తున్నది. ఇలాంటి వాటిని ప్రభుత్వాలు ప్రశ్నించవు. ప్రస్తుత కంపెనీలకు, మార్కెట్‌కు అవసరం ఉన్న స్కిల్స్ నేర్పి యువతతో వాటికి చాకిరీ చేయించే కన్నా ఆసక్తి ఉన్నవారిని శాస్త్రపరిశోధనల వైపు మళ్లించాలి. వాటి వల్ల నిత్య జీవితంలోని అనేక సమస్యలు తీరి, మానవాళి అభివృద్ధికి అవి తోడ్పడుతాయి. ముఖ్యమంత్రి నాలుగో నగరాన్ని సింగపూర్‌తో పోల్చారు. సింగపూర్‌లో శాస్త్ర పరిశోధకులు లక్ష జనాభాకు 728 మంది ఉంటే మన దేశంలో 26 మంది ఉన్నారు. ఒక దేశం లేదా నగరం అద్భుత అభివృద్ధిని సాధించాయంటే దాని వెనుక దశాబ్దాల కృషి, శ్రమ ఉంటుంది. దాని దరిదాపులకు వెళ్లాలన్నా ఎంతో అధ్యయనం, సమర్థ మానవశక్తి అవసరం. ఆ అంచనాలేవీ లేకుండానే దాటేస్తాం అనడం ప్రజలను మభ్యపెట్టడమే అనుకోవాలి. విద్య, ఉపాధి రంగాల్లో యువతకు మేలు చేయాలంటే ఒక సమర్థ విద్యామంత్రిని నియమించి, తగిన అధ్యయన కమిటీల ఏర్పాటు జరగాలి. యువత శక్తిని ప్రైవేటురంగానికి బలి చేయకుండా రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా ప్రయోజనానికి పనికొచ్చేలా తీర్చిదిద్దాలి.

# మూసీ నదిలో కాసుల వేట..!


**హైదరాబాద్, నవంబర్ 15( వెలుతురు):**
ఎవరు అడ్డమొచ్చినా మూసీ ప్రక్షాళన ఆగదని, బుల్డోజర్ ఎక్కించి మరీ దూసుకువెళ్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భీష్మ ప్రతిజ్ఞలు చేస్తున్నారు. మూసీ మురుగు నీరు వల్ల చుట్టుపక్కల నివాసితులకు పలు సమస్యలున్నాయనే మాట నిజమే. అందుకే, ఏ పార్టీ కూడా మూసీ నది శుద్ధిని వ్యతిరేకించడం లేదు. కానీ, ఆ పేరుతో పేదల ఇండ్లను కూల్చవద్దని అన్ని పార్టీలు అంటున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం మొదట మూసీ సుందరీకరణ పేరుతో ఇండ్ల కూల్చివేత మొదలైన విషయం అందరూ చూసిందే! అది బెడిసికొట్టడంతో ప్రక్షాళన అనే మాట ఎత్తుకున్నారు. రాష్ట్రంలో మరే సమస్య లేనట్టు కేవలం మూసీ పరీవాహక ప్రాంత ప్రజల కష్టాలపై మొసలి కన్నీరు కారుస్తుండటం విడ్డూరం. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైడ్రా, మూసీల పేరిట స్వప్రయోజనాలను ఆశిస్తున్నారనడంలో సందేహం లేదు. అందుకోసమే ఆయ న డైవర్షన్ పాలిటిక్స్‌ను పావుగా వాడుకుంటున్నారు. వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు ఈ మధ్య ప్రభుత్వాలకు ఇవి ఒక ఆయుధంలా పనిచేస్తున్నాయి. ఏదో ఒక సమస్యను లేవనెత్తి, దాన్ని భూతద్దంలో చూపించి మీడియాను, ప్రజల దృష్టిని అటువైపు మళ్లించడమే ప్రభుత్వాల లక్ష్యం. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే%ూ% వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలుచేసి తీరుతామని ప్రజలకు ఇచ్చిన హామీలను మూడు వందల రోజులైనా నెరవేర్చలేదు. రుణమాఫీ అట్టర్‌ఫ్లాప్ అయింది. డిసెంబర్ 9 నాటికి రైతుల ఖాతాల్లో రూ.13 వేల కోట్లు జమ చేస్తామని కొత్త వాయిదా ఇచ్చారు. సోనియాగాంధీ పుట్టినరోజు తెలంగాణ ప్రజల ఆశల వాయిదాకు వారధిగా పనికి వస్తున్నది. కనీసం ఆ రోజైనా రుణమాఫీ డబ్బు రైతు ఖాతాల్లో వేయకపోతే సోనియమ్మ కూడా నారాజ్ అయ్యే అవకాశం ఉన్నది. ఇదిలా ఉంటే రైతు భరోసాకు అతీగతీ లేదు. ఫీజు రీయింబర్స్‌మెంట్, కల్యాణలక్ష్మి లాంటి సామాన్య జన ఆర్థిక వెసులుబాటు దస్త్రాలు కదలడం లేదు. రాష్ట్ర ఆదాయానికి మించిన హామీలు ఇవ్వడంతో జనం ముందు ప్రభుత్వానికి తల ఎత్తుకోలేని పరిస్థితి నెలకొన్నది. ఏదో డ్రామా ఆడాలని హైడ్రాను తెరపైకి తీసుకువచ్చారు. ప్రభుత్వ భూములను కబ్జా నుంచి రక్షించేందుకు కంకణం కట్టుకున్నామన్నారు. ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత, కోర్టు మొట్టికాయలు వేయడంతో అది చల్లబడింది. ఆ తర్వాత మూసీ అంశం ముందుకువచ్చింది. ఇక్కడా



జనం తిరగబడటంతో ప్రభుత్వం తోక ముడువక తప్పలేదు. నిజానికి ఈ రెండు ప్రాజెక్టులకు ప్రణాళిక అంటూ ఏదీ లేదు. ఏదో హంగామా చేయాలి. హల్‌చల్‌తో అందరి దృష్టి మళ్లించాలి. అదే ప్రభుత్వ అసలు లక్ష్యం. వీటివల్ల అటెన్షన్ డైవర్షన్ అనేది ప్రభుత్వం పాక్షికంగా సాధించిందనే అనాలి. కాంగ్రెస్ ప్రభుత్వం మూసీ అంశానికి తెరదీయడంతో అన్ని రాజకీయ పక్షాలు కొన్నిరోజుల పాటు దాని చుట్టే తిరిగాయి. అయితే, ఇప్పుడు విపక్షాలు వదిలివేసినా సీఎం మాత్రం పాదయాత్రలు చేస్తూ మూసీని వదలడం లేదు. సీఎంగా తన మొదటి పుట్టినరోజు నాడు ఎక్కువ సమయాన్ని మూసీ ప్రాంతంలో గడిపి ఆ అంశం జోరును తగ్గకుండా జాగ్రత్త పడ్డారు. 2025, జనవరిలో లక్షల మందితో మూసీ పాదయాత్ర చేస్తానని సీం రేవంత్ ప్రకటించారు. అంతమందితో పాదయాత్ర ఎందుకో నాకైతే అర్థం కాలేదు. అయినా ఇదేం దండి సత్యాగ్రహం కాదు, తెలంగాణ ఉద్యమం అసలే కాదు. మూసీలో మురిగు అలాగే ఉండాలని ఎవరూ కోరుకోవడం లేదు. నిజానికి మూసీ మురికి ఈ మధ్య తలెత్తిన సమస్య కాదు. సుదీ ర్ఘ కాంగ్రెస్ పాలనలో, ఎన్టీఆర్, చంద్రబాబు జమానాలోనూ మూసీ మురికిగానే ఉన్నది. పరిశ్రమలన్నీ ఏండ్ల తరబడి రసాయన వ్యర్థా లు చాటుమాటుగా మూసీలోకి వదిలివేస్తున్నా ప్రభుత్వాలు కండ్లు, ముక్కు మూసుకున్నాయి. గత పదేండ్ల పాలనలో బీఆర్ఎస్ పార్టీనే తొలిసారిగా మూసీ ప్రక్షాళన కోసం నడుం బిగించింది. నల్గొండ రైతులకు శుభ్రమైన సాగునీటిని అందించేందుకు మురుగునీటిని శుద్ధి చేసే ప్లాంట్‌ల నిర్మాణం చేపట్టింది. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏర్పాటుచేసి రూ.3,800 కోట్లతో 32 శుద్ధి కేం ద్రాలకు శ్రీకారం చుట్టింది. వాటిలో 8 కేంద్రాల నిర్మా ణపనులు చివరి దశకు చేరుకున్నాయి. నిజానికి ఇదే ప్రాజెక్ట్‌ను పూర్తిస్థాయిలో చేపడితే సమస్య కొంతవరకు తీరిపోయేది. కానీ, సీఎం రేవంత్ ఈ విషయాన్ని పక్కనబెట్టి ఇంతవరకు నిర్లక్ష్యానికి గురైందనడమే శుద్ధ అబ ద్ధం. పైగా అడ్డొచ్చినవారిని రాయికట్టి నీటిలో ముంచుతానని, ఇది ట్రైలర్ మాత్రమే, అసలు సినిమా ముం దున్నదనడం సీఎం స్థాయిని తగ్గించడమే. కేసీఆర్ కుటుంబాన్ని మాత్రమే లక్ష్యంగా చేసుకొని నోటికొచ్చింది మాట్లాడటం వల్ల ప్రజల్లో రేవంత్‌రెడ్డిపై గౌర వం తగ్గిపోతున్నది. అందుకేనేమో, ప్రజలు రాయలేని భాషలో ఆయనను తిడుతున్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల మాటేమోగానీ, మిగతా నాలుగేండ్లలో ఎన్నికల ఖర్చులు రాబట్టుకోవాలి. అధిష్ఠానం ధనదాహం తీర్చాలి. రాష్ట్ర ఆదాయం నెలవారీ ఖర్చులకే సరిపోవడం లేదు. ఏదైనా కోట్లు కుమ్మరించే ప్రణాళిక కావాలి. అందుకు ప్రైవేటు భాగస్వామ్యంతో భారీ ప్రాజెక్టును రచించాలి. దానికి మూసీ సుందరీకరణ ప్రణాళిక బాగా పనికొస్తుంది. అందు లో భాగంగానే రివర్ బెడ్ అని ముద్రవేసి ఇండ్లు కూల్చడం మొదలైంది. వ్యతిరేకత రావడంతో నిర్వా సితులను ఏదోరకంగా ఖాళీ చేయించి నదికి రెండువైపులా విదేశీ కంపెనీలతో భారీ నిర్మాణాలు చేపడితే కోరిన అవసరాలు తీరే అవకాశం ఉన్నది. అందుకే ప్రభుత్వ పెద్దలు సియోల్ వెళ్లి, నదికి ఇరువైపులా వ్యాపార సముదాయాలను ఎలా నిర్మించారో చూసివచ్చారు. పబ్లిక్, ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్‌లో వేల కోట్ల నిర్మాణాల ఒప్పందాలు చేసుకోవచ్చు. కమీషన్లకు కొదువ ఉండదు. అందుకే, ఇచ్చిన హామీల కన్నా, మూసీ సుందరీకరణనే ఇప్పుడు రేవంత్ అసలైన లక్ష్యం. అందుకే అడ్డమొస్తే ఎంతటివారినైనా బుల్డోజర్లతో తొక్కిస్తానని ఆయన బెదిరిస్తున్నారు.

## హామీలు నెరవేర్చండి!


**విజయవాడ,నవంబర్15( వెలుతురు):**
తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన తొలి బడ్జెట్ ప్రజల ఆశలకు అనుగుణంగా లేదు. ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ రూ.2.94 లక్షల కోట్లతో ప్రవేశపెట్టిన తొలి బడ్జెట్‌లో కీలక రంగాలకు కేటాయింపుల్లో కోత స్పష్టంగా కనిపిస్తోంది. సూపర్ సిక్స్ సహా ఎన్నికల హామీలను పునరావృతం చేయడం మినహా ఎప్పటి నుంచి అమలు చేస్తారో స్పష్టత లేదు. రూ.43,402 కోట్లతో అచ్చెన్నాయుడు ప్రవేశపెట్టిన వ్యవసాయ బడ్జెట్‌దీ అదేదారి. మొత్తంగా%ూ% ఆదివాసీలు, దళితులు, మహిళలు, మైనారిటీల సంక్షేమానికి నామమాత్రంగానే నిధులు విదిల్చారు. ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం అమలుతోపాటు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం త్వరలో ప్రారంభిస్తామని హామీ ఇవ్వడంతో సరిపెట్టారు. మిగతా హామీల అమలుపై నిర్దిష్టత లేదు. 20 లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలు, రూ.3000 నిరుద్యోగ భృతిపై దాటవేశారు. 16,347 పోస్టుల భర్తీకి జారీ చేసిన మెగా డిఎస్‌సిని ప్రస్తావించిన ఆర్థిక మంత్రి ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రత్యేక డిఎస్‌సి, జిఓ నెంబరు 3 పునరుద్ధరణ గురించి నోరుమెదపలేదు. ప్రతి రైతుకూ ఏటా రూ.20,000 ఆర్థిక సాయం అందిస్తామన్న అన్నదాత సుఖీభవ పరిస్థితీ అలానే ఉంది. రాష్ట్రవ్యాప్త పోరాటాల ద్వారా కౌలు రైతులు సాధించుకున్న కౌలు రైతు చట్టాన్ని గత సర్కారు నీరుగార్చడంతో లబ్ధిదారుల సంఖ్య ఘోరంగా పడిపోయింది. పంట రుణాలు, గిట్టుబాటు ధర, ఇన్‌పుట్ సబ్సిడీ, ప్రకృతి ప్రకోపానికి బలైనప్పుడు నష్టపరిహారం తదితర ప్రయోజనాలు కలగాలంటే ప్రస్తుత చట్టాన్ని సవరించాల్సిందే! ఎన్నికల హామీల మేరకు కౌలు రైతుల, రైతు



సంఘాల అభిప్రాయాలకు అనుగుణంగా మార్పులు చేసి ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే కొత్త చట్టాన్ని ఆమోదించి, దాదాపు 25 లక్షలుగా ఉన్న కౌలు రైతులను ఆదుకోవడం కనీస ధర్మం. పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడం ప్రభుత్వ ప్రాధాన్యత అని చెప్పినా, నిర్వాసితులను పట్టించుకున్న పాపాన పోలేదు. జనాభా ప్రాతిపదికన ఆదివాసీలకు 6.59 శాతం నిధులు ఇవ్వాల్సి ఉండగా, కేటాయించింది రూ.7,557 కోట్లు అంటే 2.57 శాతం మాత్రమే. రాష్ట్రంలో 17 శాతంగా ఉన్న దళితులకు రూ.18,497 కోట్లు అంటే 6.28 శాతం మాత్రమే కేటాయించింది. గతంతో పోల్చినా రూ.1507 కోట్లు తగ్గాయి.

ఆకాశంలో సగం అవకాశాల్లో సగంగా ఉండాల్సిన మహిళలను ఓటు బ్యాంకుగా ఉపయోగించుకోవడంపై చూపే ఆత్రం పథకాల అమలులో కానరావడం లేదు. 19 నుంచి 59 ఏళ్ల మహిళలకు నెలకు రూ.1500 చొప్పున అందిస్తామన్న 'మహాశక్తి' జాడే లేదు. తల్లికి వందనం పథకం కింద విద్యార్థికి రూ.15 వేలు చొప్పున రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దాదాపు 80 లక్షల మంది తల్లులకు చెల్లించేందుకు రూ.10 వేల కోట్లకుపైగా కేటాయించాల్సి ఉండగా, విదిల్చింది రూ.2,491 కోట్లే! బాలబాలికలకు, బాలింతలకు సేవలందిస్తున్న అంగన్‌వాడీ వర్కర్లకు, హెల్పర్లకు పెండింగ్‌లో ఉన్న వేతన పెంపు గురించి ఎక్కడా ప్రస్తావించ లేదు. కార్మికులు, స్కీమ్ వర్కర్ల వేతన పెంపు, సామాజిక భద్రత ఊసే లేదు. మాటిచ్చినట్టుగా విద్యుత్ ఛార్జీలు తగ్గించకపోగా వేల కోట్ల ట్రూఅప్ భారం మోపుతున్నారు. 59.81 లక్షల స్మార్ట్ మీటర్ కనెక్షన్లు బిగిస్తామనడం గతంలో టిడిపి విమర్శించినట్టు అదానీ, షిరిడీసాయి ఎలక్ట్రికల్ కంపెనీలకు దోచిపెట్టడమే.

ఇటీవల కాలంలో తరచూ సంభవిస్తున్న తాగునీటి కాలుష్యం, ఆకస్మిక భారీ వర్షాలతో నీట మునగడం వంటి ఘటనల గురించి ప్రస్తావన కానీ, పరిష్కారం కానీ లేనే లేదు. కార్మికులు, సామాజిక భద్రత వంటి అంశాల జాడే లేదు. అమరావతి రాజధాని నిర్మాణానికి అంతర్జాతీయ ఫైనాన్స్ సంస్థల నుంచి కేంద్రం ఇప్పిస్తామన్న రూ.15 వేల కోట్లు గ్రాంటో? రుణమో? తేల్చలేదు. కొఠారి కమిషన్ సిఫార్సుల ప్రకారం 30 శాతం నిధులు కేటాయించాల్సి ఉండగా, విద్యారంగానికి కేటాయించింది 9.8 శాతం నిధులే. నాడు-నేడు పనుల పూర్తికి, ఉద్యోగ, ఉపాధ్యాయ ఆర్థిక బకాయిలు, 12వ పిఆర్‌సికి సంబంధించిన అంశాల ప్రస్తావనే లేదు. రాష్ట్రంలో ప్రతి పౌరుడిపై లక్షా 44 వేల అప్పుల భారం పడిందన్న ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో మరో రూ.68,743 కోట్ల భారాన్ని మోపడం అన్యాయం. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కూటమి సర్కారు అమలు చేస్తుందని జనం ఎదురుచూస్తున్నారు కనక వాటిని నెరవేర్చేందుకు పాలకులు చిత్తశు ద్ధితో కృషి చేయాలి.




# హాయ్.. నేను రానా దగ్గుబాటి.. ట్రైలర్ షో విడుదల


టాలీవుడ్ యాక్టర్ రానా దగ్గు బాటి కాంపౌండ్ నుంచి టాక్ షో సందడి చేయబోతున్న విషయం తెలిసిందే. తాజాగా ది రానా దగ్గుబాటి షో ట్రైలర్‌ను విడుదల చేశారు. హాయ్.. నేను రానా దగ్గుబాటి.. అవును ఇది ఒక షో. కానీ మీరంతా ఈ షో దేని గురించి ఆశ్చర్యపోతున్నారు. నాకింకా ఏం తెలియదు.. అంటూ ఇంట్రో మొదలుపెట్టాడు రానా.ఆ తర్వాత షోలోకి గెస్టులుగా నాగచైతన్య, శ్రీలీల, సిద్దు జొన్నలగడ, నాని, ప్రియాంకా ఆరుళ్ మోహన్, ఎస్ఎస్ రాజమౌళి, తేజ సజ్జా దుల్కర్ సల్మాన్, రాంగోపాల్ వర్మ, మీనాక్షి చౌదరి, రిషబ్ శెట్టి లాంటి స్టార్లు ఎంట్రీ ఇచ్చారు. స్టార్ సెలబ్రిటీలతో టాక్ షో ఉండబోతున్నట్టు రానా తెలియజేశాడు. రానా అండ్ సెలబ్రిటీల స్టైల్‌లో సాగే ఈ సిరీస్ నవంబర్ 23న అమెజాన్ ప్రైమ్ వీడియోలో ప్రీమియర్ కానుంది. ఫిల్టర్ చేయని, స్క్రిప్ట్ లేని.. మరిచిపోలేనిది.. అంటూ విడుదల చేసిన ట్రైలర్ నెట్టింట వైరల్ అవుతోంది. రానా చేయబోయే షోలో రొటీన్ అంశాలే ఉండబోతున్నాయా.. ? లేదా ప్రేక్షకులకు కొత్త యాంగిల్ ఏమైనా చూపించడబోతున్నాడా..? అన్నది తెలియాలంటే మరికొన్ని రోజులు ఆగాల్సిందే.

# దేవర-2పై అనుమానాలొద్దు



ఎన్టీఆర్ 'దేవర' సినిమా థియేటర్ రిలీజ్ 50 రోజులు పూర్తి చేసుకుంది. ఓటీటీ స్ట్రీమింగ్ తర్వాత థియేటర్‌లలో రన్ అయ్యి 50 రోజులు పూర్తి చేసుకున్న 'దేవర' సినిమా అరుదైన రికార్డ్‌ను సొంతం చేసుకుంది. బాక్సాఫీస్ వద్ద రూ. 500 కోట్లకు పైగా వసూళ్లు చేసిందని సమాచారం అందుతోంది. టాలీవుడ్ టాప్ చిత్రాల జాబితాలో నిలిచిన 'దేవర' సినిమాకు పార్ట్ 2 అవసరం లేదనే అభిప్రాయంను కొందరు వ్యక్తం చేస్తున్నారు. దర్శకుడు కొరటాల శివ, హీరో ఎన్టీఆర్ సైతం అదే ఫీల్ అవుతున్నారేమో అంటూ కొందరు సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు. ఎన్టీఆర్ ఫ్యాన్స్ మాత్రం ఆ ప్రచారంను తిప్పి కొడుతున్నారు. రూ. 500 కోట్ల వసూళ్లు సాధించిన సూపర్ హిట్ సినిమాకి సీక్వెల్ చేయకుండా ఎలా వదిలేస్తారంటూ వారు ప్రశ్నిస్తున్నారు.


# సూర్య 44పై ఎంతో ఎక్జయింటింగ్





కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ కార్తీక్ సుబ్బరాజు డైరెక్ట్ చేస్తున్న సూర్య 44. ఈ సినిమా ఎలా ఉండబోతుందో ఓ ఇంటర్వ్యూలో కార్తీక్ సుబ్బరాజు క్లారిటీ ఇచ్చేశాడు. సూర్య 44 గ్యాంగ్‌స్టర్ మాత్రమే కాదు. ఇది చాలా యాక్షన్ పార్ట్‌తో కూడిన ప్రేమకథ. సూర్య అండ్ పూజా హెగ్డే లాంటి నటీనటులతో లవ్ స్టోరీ చేస్తున్నానని చాలా ఎక్జయిట్ అయ్యానంటూ చెప్పుకొచ్చాడు. ఇప్పుడీ కామెంట్స్ సినిమా ఎలా ఉండబోతుందో చెప్పకనే చెబుతూ సినిమా క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి. ఈ చిత్రంలో బాలీవుడ్ భామ పూజాహెగ్డే హీరోయిన్‌గా నటిస్తుండగా.. పాపులర్ మాలీవుడ్ యాక్టర్ జోజు జార్జ్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ చిత్రానిక ఇసంతోష్ నారాయణన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ అందిస్తున్నాడు. పీరియాడిక్ వార్ అండ్ లవ్ నేపథ్యంలో రాబోతున్న ఈ మూవీకి తిరు, 24, పేటా ఫేం సినిమాటోగ్రఫర్‌గా పనిచేస్తున్నాడు. సూర్య హోంబ్యానర్ 2డీ ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించనున్నారు. ఈ చిత్రాన్ని మేకర్స్ 2025 పొంగళ్ కానుకగా విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు . ఈ మూవీకి సంబంధించి ఇప్పటికే అండమాన్ ఐలాండ్‌లో లాంగ్ షెడ్యూల్‌ను పూర్తి చేసిన టీం.. పోర్ట్ బ్లెయిర్‌లో యాక్షన్ సీక్వెన్స్‌తోపాటు సూర్య, పూజాహెగ్డేపై వచ్చే సాంగ్స్‌ను చిత్రీకరించినట్టు ఇన్‌సైడ్ టాక్.

# తమిళ సినిమా రికార్డుగా ది గోట్

కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ కాంపౌండ్ నుంచి వచ్చిన చిత్రం ది గోట్. దళపతి 68గా తెరకెక్కిన ఈ చిత్రానికి వెంకట్ ప్రభు దర్శకత్వం వహించాడు. ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించింది. ఈ మూవీ సెప్టెంబర్ 5న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లు రాబట్టింది. ది గోట్ 2024 (ఇప్పటివరకు)లో హయ్యెస్ట్ గ్రాసర్ సాధించిన తమిళ సినిమాగా రికార్డుల్లో నిలిచింది. ఓవర్సీస్, కర్ణాటక, నార్తిండియా, వరల్డ్‌వైడ్‌గా ఇదే ట్రెండ్‌ను క్రియేట్ చేయడం విశేషం. ఆడియో లాంచ్, ప్రీ రిలీజ్ ఈవెంట్స్, ప్రమోషనల్ టూర్స్, ఓవర్సీస్ ప్రమోషన్స్, నార్తిండియా మల్టీప్లెక్స్ విడుదల లాంటివేమీ లేకుండా.. 4 వీక్ ఓటీటీ అగ్రిమెంట్‌తో వరల్డ్‌వైడ్‌గా రూ. 460 కోట్లు గ్రాస్ సాధించి అరుదైన రికార్డుతో వార్తల్లో నిలిచింది ది గోట్. విజయ్ క్రేజ్ ఎలా ఉందో చెప్పేందుకు ఈ ఒక్క ఉదాహరణ చాలనడంలో ఎలాంటి సందేహం లేదు. పొలిటికల్ థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ప్రశాంత్, ప్రభుదేవా, స్నేహ, లైలా, యోగిబాబు మిక్ మోహన్, జయరాం ఇతర కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రాన్ని ఏజీఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రొడక్షన్ బ్యానర్‌పై తెరకెక్కించగా.. యువన్ శంకర్ రాజా మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందించాడు.




# కన్నప్పతోనైనా మంచు విష్ణుకు హిట్టు పడేనా..?





మంచు విష్ణు హీరోగా ఎంట్రీ ఇచ్చి రెండు దశాబ్దాలు దాటింది. ఇన్నాళ్ల సినీ ప్రస్థానంలో విష్ణు దక్కించుకున్న విజయాలు ఎన్ని అంటే చాలా చాలా తక్కువ అని చెప్పాలి. కెరీర్ ఆరంభంలో కాస్త పర్వాలేదు అనిపించినా గత పదేళ్ల కాలంలో ఆయన నుంచి వచ్చిన సినిమాలు తక్కువే, అందులో ఆయనకు ఒక్క హిట్టు కూడా లేదు. అయినా తన ప్రయత్నాలు మాత్రం ఆపడం లేదు. ప్రస్తుతం భారీ బడ్జెట్‌తో స్వీయ నిర్మాణంలో మంచు విష్ణు 'కన్నప్ప' సినిమాను చేస్తున్నారు. మంచు విష్ణు సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టి 20 ఏళ్లు పూర్తి అయింది. మొదటి పదేళ్లు స్పీడ్‌గా సినిమాలు చేసి, పర్వాలేదు అన్నట్లు ఫలితాలు సొంతం చేసుకున్న విష్ణుకు కొన్ని సూపర్ హిట్‌లు సైతం దక్కాయి. కానీ గత పదేళ్లుగా ఒక్క సినిమా సైతం హిట్ కాలేదు. పైగా ప్రతి సినిమా డిజాస్టర్, అంతకు మించి అన్నట్లుగా దారుణ ఫలితాలను చవిచూశాయి. విభిన్న చిత్రాలను ఎంపిక చేసుకుని, ప్రతి సినిమాకు చాలా కష్టపడుతున్నా మంచు విష్ణుకు ఆశించిన సక్సెస్ మాత్రం రావడం లేదనిపిస్తుంది. తనపై ఎంతగా విమర్శలు వచ్చినా, తన సినిమాలు ఎంతటి డిజాస్టర్‌ను చవిచూసినా తన ప్రయత్నాలను మాత్రం మానడం లేదు. సినిమాపై ఉన్న ఆసక్తితో వరుసగా ప్రాజెక్టులు చేస్తూనే ఉన్నాడు. ఈసారి ఏకంగా భారీ బడ్జెట్‌తో 'కన్నప్ప' అనే సినిమాను చేస్తున్నారు. మొదట్లో అనుకున్న స్థాయికి రెట్టింపు కన్నప్ప బడ్జెట్ చేరినట్టుగా కనిపిస్తోంది. భారీ క్యాస్టింగ్‌తో కన్నప్పను గ్రాండ్ లెవెల్లో విష్ణు నిర్మిస్తున్నాడు.

# గూస్‌బంప్స్ తెప్పిస్తున్న డాకు మహారాజ్

నందమూరి బాలకృష్ణ కాంపౌండ్ నుంచి వస్తోన్న తాజా చిత్రం ఎన్‌బీకే 109 దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి డాకు మహారాజ్ టైటిల్ ఫిక్స్ చేశారు. ఈ చిత్రంలో బాలీవుడ్ డ్యాన్సింగ్ క్వీన్ ఊర్వశి రౌటేలా, శ్రద్ధా శ్రీనాథ్ ఫీమేల్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ విలన్‌గా నటిస్తున్నాడు. అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఎన్‌బీకే 109 టైటిల్ అనౌన్స్‌మెంట్ టీజర్ రానే వచ్చేసింది. ఈ కథ వెలుగును పంచే దేవుళ్లది కాదు.. చీకటిని పంచే రాక్షసులది కాదు.. ఆ రాక్షసులనే ఆడించే రావణుడిది కాదు. ఈ కథ రాజ్యం లేకుండా యుద్ధం చేసే ఒక రాజుది.. గండ్రగొడ్డలి పట్టిన యమధర్మరాజుది. మరణాన్నే వణికించిన మహారాజుది.. డాకు డాకు మహారాజ్ అంటూ సాగుతున్న టీజర్ గూస్ బంప్స్ తెప్పిస్తోంది. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ , సాయి సౌజన్య సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.




# కుబేర పోస్టర్ విడుదల

## కీలక పాత్రలో అక్కినేని నాగార్జున

కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో నటిస్తోన్న చిత్రం కుబేర. ఈ చిత్రంలో కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తుండగా.. అక్కినేని నాగార్జున కీలక పాత్రలో నటిస్తున్నాడు. తాజాగా కుబేర గ్లింప్స్ అప్‌డేట్ పోస్టర్‌ను విడుదల చేశారు. గ్లింప్స్‌ను ఇవాళ సాయంత్రం 5:31 గంటలకు విడుదల చేయనున్నట్టు ప్రకటిస్తూ.. షేర్ చేసిన లుక్‌లో ధనుష్, అపార్ట్‌మెంట్స్, బిల్డింగ్స్, నోట్లను చూడొచ్చు. ఈ లుక్ గ్లింప్స్, సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తుంది. ధైర్యవంతులనే అదృష్టం వరిస్తుంది.. అంటూ చెదిరిన వెంట్రుకలు, మాసిన గడ్డంతో నవ్వుతూ కనిపిస్తున్న ధనుష్ లుక్ ఇప్పటికే నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఈ చిత్రాన్ని ఏషియన్ సినిమాస్ బ్యానర్‌పై సునీల్ నారంగ్, పీ రామ్మోహన్ రావు సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. సోషల్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీని ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్‌గా రిలీజ్ చేయనున్నారు. కుబేరలో పాపులర్ బాలీవుడ్ యాక్టర్ జిమ్ సర్బ్ కీ రోల్‌లో నటిస్తున్నాడు. ఇప్పటికే విడుదల చేసిన జిమ్ సర్బ్ పాత్ర లుక్‌లో.. స్టైలిష్ సూట్‌లో నోట్ల కట్టల మధ్య నిల్చొని ఆసక్తిని రేకెత్తిస్తున్నాడు.




# థియేటర్ దగ్గర స్టెప్పులేసిన పుష్ప యాక్టర్

పుష్ప ది రైజ్ సినిమాలో జాలిరెడ్డి పాత్రతో తెలుగు ప్రేక్షకుల్లో సూపర్ ఫేం సంపాదించాడు కన్నడ యాక్టర్ ధనుంజయ. కన్నడలో సూపర్ పాపులర్ అయిన ఈ టాలెంటెడ్ యాక్టర్ ఓ థియేటర్ ముందు అభిమానులతో కలిసి డ్యాన్స్ చేశాడు. ఇంతకీ స్పెషల్ ఏంటనే కదా మీ డౌటు. కన్నడ స్టార్ హీరో శివరాజ్ కుమార్ నటించిన యాక్షన్ థ్రిల్లర్. ఈ చిత్రం నేడు ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ మూవీ స్క్రీనింగ్ సందర్భంగా బెంగళూరులోని నర్తకి థియేటర్ వద్ద ధనుంజయ అభిమానులతో కలిసి డ్యాన్స్ చేసిన వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. ధనుంజయ ప్రస్తుతం సీక్వెల్ పుష్ప 2 ది రూల్‌లో నటిస్తుండగా డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ధనుంజయ మరోవైపు సత్యదేవ్‌తో కలిసి నటిస్తోన్న చిత్రం జీబ్రా. ఈ మూవీ నవంబర్ 22న థియేటర్లలో సందడి చేయనుంది. శివ రాజ్ కుమార్‌కు తెలుగులో కూడా మంచి క్రేజ్ ఉందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఈ స్టార్ యాక్టర్ రాంచరణ్ ఆర్‌సీ 16లో, విజయ్ దళపతి 69లో కీ రోల్స్‌లో నటిస్తున్నాడు.

## కృషి మాత్రమే దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తుంది

### ఇన్ఫోసిస్ అధినేత ఎన్ఆర్ నారాయణ మూర్తి



**న్యూఢిల్లీ, నవంబర్ 15( వెలుతురు):**
యువత వారానికి 70 గంటలు పని చేయాలని తాను చేసిన ప్రకటనను ఐటీ రంగ ప్రముఖుడు, ఇన్ఫోసిస్ సహ వ్యవవస్థాపకుడు ఎన్ఆర్ నారాయణ మూర్తి మరోసారి సమర్థించారు. కృషి మాత్రమే భారతదేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తుందన్నారు. సీఎన్‌బీసీ గ్లోబల్ లీడర్‌షిప్ సమ్మిట్‌లో ఆయన ఈ వారానికి 70 గంటల పని గురించి మరోసారి ప్రస్తావించారు. "క్షమించండి, నా అభిప్రాయం మారలేదు. నేను చనిపోయే వరకు ఈ ఆలోచన నాలో ఉంటుంది." అని ఆయన స్పష్టం చేశారు. 1986లో వారానికి 6 రోజుల పని నుంచి 5 రోజులకు మారినప్పుడు.. తాను చాలా బాధపడ్డానన్నారు. దేశాన్ని అభివృద్ధి చేయాలంటే విశ్రాంతి తీసుకోవాల్సిన అవసరం లేదని, కొన్ని త్యాగాలు చేయాల్సి ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీని కూడా ప్రస్తావిస్తూ.. మోడీ వారానికి 100 గంటలు పనిచేస్తున్నారని చెప్పారు. ఆయన అంత కష్టపడగలిగితే మనం ఎందుకు చేయలేమని ప్రశ్నించారు.మనం కూడా పనిచేసి ఈ దేశాన్ని ఎలా ముందుకు తీసుకెళ్లాలో అనే అంశంపై ఆలోచించలన్నారు. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత జర్మనీ, జపాన్‌లు ఎలా అభివృద్ధి చెంది మళ్లీ ధనిక దేశాలుగా మారాయో ఒక్కసారి తెలుసుకోవాలన్నారు. మనం వారిని చూసి నేర్చుకోవాలని అభిప్రాయపడ్డారు. భారతదేశం కూడా ఈ మార్గాన్ని అనుసరించాలని, దాని ద్వారానే దేశ పునర్నిర్మాణం సాధ్యమవుతుందని సూచించారు. జర్మనీ, జపాన్ ప్రజలు చేసిన ప్రయత్నాలే మనం కూడా చేయాలని చెప్పారు. తాను తన జీవితాంతం ఈ ఆలోచనను అనుసరిస్తానని.. ఎల్లప్పుడూ 14 గంటలు పనిచేశాస్తానన్నారు. వారంలో ఆరున్నర రోజులు పని చేస్తూనే ఉన్నానని చెప్పారు. రోజూ ఉదయం 6:30 గంటలకు ఆఫీసుకు చేరుకునేవాడిని, తిరిగి రాత్రి 9 గంటలకు ఇంటికి బయలుదేరేవాడినని చెప్పారు. ఈ జీవనశైలికి తాను గర్వపడుతున్నారు. ప్రపంచంలో విజయానికి ఒకే ఒక్క మార్గమని.. అది కష్టపడి పనిచేయడమేనని 78 ఏళ్ల వ్యాపారవేత్త స్పష్టం చేశారు. సాధారణంగా.. భారత్‌లో రోజుకు 8గంటల పనిగంటలు ఉంటాయి. ప్రైవేట్ సెక్టార్‌లో వారానికి ఒక రోజు సెలవు ఉండగా.. ఐటీ సెక్టార్‌లో మాత్రం శని, ఆదివారాలు సెలవు. ఈ లెక్కన వారానికి ఒక్కో ఉద్యోగి దాదాపు 50 గంటల వరకు పనిచేస్తుంటారు. అయితే.. ఇది సరిపోదని.. వారానికి 70 గంటల పనిచేయాలన్నది ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి వాదన అంటే. రోజుకు సగటును.. 12గంటలు పనిచేయాలని ఆయన చెప్తున్నారు. దేశం కోసం శ్రమిస్తామని యువత ప్రతిబూని పనిచేయాలని ఆయన వాదన. గతంలో కూడా ఆయన ఈ విషయాన్ని నొక్కి చెప్పారు. ప్రస్తుతం మరోసారి గుర్తుచేశారు.

## ప్రధాని సమాజాన్ని విభజిస్తున్నారు

### ఆయన చేస్తున్న ప్రసంగాలే ఉదాహరణ

### ఎన్సీపీ(ఎస్పీ) చీఫ్ శరద్ పవార్ విమర్శలు



**మహారాష్ట్ర, నవంబర్ 15( వెలుతురు):**
ప్రధాని నరేంద్ర మోదీ తన ప్రసంగాలతో సమాజాన్ని విభజిస్తున్నారని ఎన్సీపీ(ఎస్పీ) చీఫ్ శరద్ పవార్ విమర్శించాడు కొద్ది రోజులుగా ఆయన చేస్తున్న ప్రసంగాలు, లేవనెత్తుతున్న అంశాలను చూస్తే ఈ విషయం అర్థమవుతోందన్నారు. ఓ జాతీయ మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చిన పవార్ మహాయుతి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. మహారాష్ట్ర ప్రభుత్వంపై ప్రజల్లో విముఖత ఏర్పడిందన్నారు. ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మతతత్వ రాజకీయాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ప్రజలు 'విడిపోతే చస్తారు' అనే నినాదంతో వారిలో భయాన్ని, అభద్రతను సృష్టిస్తున్నారని విమర్శించారు. ఆయన మాటలను భాజపా నాయకులు, ఎన్డీఏ మిత్రపక్షాలు సైతం వ్యతిరేకించాయన్నారు. ఎన్సీపీలో చీలిక ఏర్పడినా తమ వర్గానిదే గెలుపు అని శరద్ పవార్ ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ప్రజల మద్దతు పొందగలననే నమ్మకం ఉందని తెలిపారు. ప్రభుత్వంపై యువత, రైతులు అసంతృప్తితో ఉన్నారని.. అదే తమకు అనుకూలంగా మారే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రజల్లో తమకు మద్దతు తగ్గుతోందని గుర్తించిన మహాయుతి సర్కారు మహిళలకు డబ్బులు పంచే పథకాలను రూపొందిస్తోందని ఆరోపించారు. కానీ.. మహిళలు డబ్బును చూడరని, అభివృద్ధి, భద్రతను కల్పించే ప్రభుత్వాలను ఆదరిస్తారని పేర్కొన్నారు.గతంలో మహారాష్ట్రలో ఎన్సీపీని కింది స్థాయి నుంచి పటిష్ఠంగా నిర్మించడానికి శరద్ పవార్‌తో కలిసి ఆయన సోదరుడి కుమారుడు అజిత్ పవార్ కృషి చేశారు. అయితే శరద్ పవార్ అజిత్‌ను కాదని తన కుమార్తె సుప్రియ సూలేకు పార్టీ పగ్గాలు ఇవ్వాలని చూడడంతో అజిత్ ఆగ్రహంతో పార్టీ నుంచి విడిపోయారు. ఇలాంటి వ్యక్తిగత కారణాలతోపాటు పలు సైద్ధాంతిక విభేదాలూ ఎన్సీపీ చీలికకు దారి తీశాయి. ఇక ఈ ఎన్నికల్లో ఏ వర్గం అసలుదో ప్రజలు తేల్చనున్నారు.

# రాజకీయాలపై జనసేనాని పట్టు

**విజయవాడ, నవంబర్ 15( వెలుతురు):**
ఒకటి మాత్రం నిజం.. ఏపీ పాలిటిక్స్ ను దగ్గర నుంచి పరిశీలించిన వారికి ఇప్పుడు ఒక విషయం స్పష్టంగా తెలుస్తుంది. అదే జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఉంటేనే పాలిటిక్స్ ఉంటాయి. లేదంటే లేదు అన్నట్లుగా ఏపీ రాజకీయాలు నడుస్తున్నాయి. ఇటు అధికార పక్షం గాని, అటు విపక్షం గాని పవన్ నామస్మరణ లేకుండా మాత్రం పూట గడవటం లేదు. పవన్ కల్యాణ్ ఇప్పుడు ఏపీ పాలిటిక్స్ లో నెంబర్ వన్ గా నిలిచారంటే వినేవాళ్లకు అతిశయోక్తి అనిపించొచ్చు గాని.. ఆయన చేతుల మీదుగానే రాజకీయాలు నడుస్తున్నాయన్నది వాస్తవం. ఆయనతో గొడవలు పెట్టుకుంటే లాస్ అయ్యేది తమదేనన్న భావన మిగిలిన రాజకీయ పార్టీల నేతలకు బలంగా పడిపోయింది. జనసేన అధినేత పవన్ కల్యాణ్ మళ్లీ ఎన్నికలకు ముందు తరహా రాజకీయాలను ప్రారంభించినట్లే కనపడుతుంది. ఫుల్లు ఎఫెన్స్ లో కనపడుతున్నారు. నిన్నటి వరకూ తన పని ఏదో తాను చూసుకుంటూ పవన్ కల్యాణ్ పెద్దగా బయటకు కనిపించలేదు. ఆయన తనకు కేటాయించిన శాఖలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీశాఖలను ఆయన పూర్తిగా అధ్యయనం చేశారు. అధికారులతో సమీక్షలు, ఉత్తర్వులకే పరిమితమైన పవన్ కల్యాణ్ నేడు గ్రౌండ్ లోకి ఎంటర్ అయ్యారు. వచ్చీ రావడంతోనే ఇటు కూటమి ప్రభుత్వంపైనా, అటు విపక్షంపైనా విరుచుకుపడుతూ వెళ్లడం దేనికి సంకేతం అన్న చర్చ జరుగుతుంది.ఏడాది క్రితం వరకూ పవన్ కల్యాణ్ ను ఎవరూ పెద్దగా కేర్ చేసే వారు కాదు. వైసీపీ అప్పట్లో అధికారంలో ఉన్నప్పుడు పవన్ పై ఘటు విమర్శలు చేసేది. వ్యక్తిగత విమర్శలకు కూడా దిగేది. కానీ పవన్ నుంచి మౌనమే సమాధానమయ్యేది. ఇటు టీడీపీ నుంచి కూడా కొందరు నేతలు అడిగిన సీట్లు ఎందుకిస్తాం? బలహీనమైన పార్టీకి అన్ని స్థానాలు అవసరమా? అని వెటకారం చేసిన వాళ్లు కూడా లేకపోలేదు. అన్నింటినీ సహించిన, ఓర్పు వహించిన పవన్ కల్యాణ్ సమయం కోసం వేచిచూశారు. అదే టీడీపీకి తన అవసరమేంటో చెప్పకనే తెలియజెప్పారు. రాజమండ్రి



జైలు ఆవరణ బయట నుంచే పొత్తు ప్రకటన చేసి సంచలనం సృష్టించారు. ఇప్పుడు పవన్ కల్యాణ్ ను తక్కువగా చూసిన పార్టీలు కూడా ఆయనను పొలిటికల్ గాడ్ చూడటం ప్రారంభమయింది. 2019 ఎన్నికల్లో ఒక్క సీటుతో సరిపెట్టుకుని, రెండు స్థానాలలో పోటీ చేసి ఓడిపోయిన పవన్ కల్యాణ్ అదే 2024 ఎన్నికలకు వచ్చేసరికి సీన్ మొత్తం మార్చేశారు. 21 అసెంబ్లీ స్థానాలు, రెండు పార్లమెంటు స్థానాల్లో పోటీ చేసి హండ్రెడ్ పర్సెంట్ స్ట్రయిక్ రేట్ సాధించారు. దీంతో పవన్ ఇమేజ్ అమాంతం పెరిగిపోయింది. పవన్ లేనిదే గెలుపు లేదన్నది మొన్నటి ఎన్నికల్లో స్పష్టంగా తెలిసింది. దీంతో పవన్ కల్యాణ్ తోడు ఉంటే చాలు అన్న సీన్ ను రాజకీయాల్లో క్రియేట్ చేయగలిగారు. దీంతో పవన్ కు పాలిటిక్స్ లో ప్రాధాన్యత పెరిగింది.ఇక పిఠాపురం నియోజకవర్గం పర్యటన తర్వా పల్నాడు ప్రాంతానికి పవన్ కల్యాణ్ చేరుకున్నారు. అక్కడ వైసీపీ అధినేత వైఎస్ జగన్ కు సంబంధించిన సరస్వతీ పవర్ భూములను సందర్శించారు. రైతులతో ముఖాముఖి మాట్లాడారు. అన్యాక్రాంతమైన భూముల విషయాలను పవన్ ప్రస్తావించారు.

పేదల భూములను జగన్ బలంవంతంగా సొంతం చేసుకున్నారంటూ మండిపడ్డారు. జగన్ సీఎం అయిన తర్వాత ఈ కంపెనీకి భూముల లీజును యాభై ఏళ్ల పాటు పొడిగించుకున్నారన్నారు. కోడెల శివప్రసాద్ ను ఫర్నిచర్ కోసం వేధించి నాటి ప్రభుత్వం చంపేసిందంటూ పల్నాడు పర్యటనలో వ్యాఖ్యానించారు. భూములు లాక్కున్న వారికి సరస్వతీ పవర్స్ లో ఉద్యోగాలు ఇవ్వాల్సిందేనంటూ రైతుల వద్ద ఆయన డిమాండ్ చేశారు. డిప్యూటీ చీఫ్ మినస్టర్ గా ఉన్న పవన్ కల్యాణ్ ఇలా ఆవేశంగా మాట్లాడటం.. తన, తరతమ బేధల్లేకుండా మాట్లాడుతుండటం రాజకీయంగా చర్చకు దారితీసింది. అసలు పవన్ కల్యాణ్ మనస్సులో ఏముందన్నది ఎవరికీ అర్థం కావడం లేదు.ఢిల్లీ నుంచి ఏదైనా సిగ్నల్స్ అందాయా? అన్న చర్చకూడా ఏపీ పాలిటిక్స్ లో జరుగుతుంది. పవన్ కల్యాణ్ ఇన్నాళ్లు మౌనంగా ఉండి, చంద్రబాబు నాయుడుపై ప్రశంసలు కురిపించి కొంచెం ఇమేజ్ తగ్గడంతో తిరిగి దానిని పొందేందుకు ప్రయత్నిస్తున్నారా? అన్న అనుమానం కూడా లేకపోలేదు. పవన్ కల్యాణ్ కు కోపమొచ్చినా, ఒక మాట అనినా ఆయనను బుజ్జగించేందుకే అధికార పార్టీ తంటాలు పడుతుంది. ఆయన ఆవేశంతో అన్న మాటలుగా భావించినప్పటికీ, ఆయనను సర్దుబాటు చేసే ప్రయత్నాలను ఎప్పటికప్పుడు చేస్తుంది. అందుకే నలభై ఏళ్ల రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబు సయితం పవన్ కు ఎనలేని ప్రాధాన్యత ఇస్తున్నారు. పవన్ వ్యాఖ్యలను పెద్దగా సీరియస్ గా తీసుకోకుండా ఆయనను పిలిపించుకుని వివరణ ఇస్తున్నారంటే పవన్ కు ఏ రేంజ్ లో ప్రాముఖ్యత పెరిగిందో అర్థం చేసుకోవచ్చు. 2029 ఎన్నికల్లో తిరిగి కలసి పోటీ చేయాలన్న ఉద్దేశ్యం బలంగా ఉండటంతోనే పవన్ కు అంత ప్రాధాన్యత దక్కుతుంది. ఆయన వెనక ఉన్న ఫ్యాన్స్, కాపు సామాజికవర్గం బలం ఆయనకు మరింతగా బలవంతుడిని చేస్తుందనే చెప్పాలి.

# బూమ్ రాంగ్ అవుతున్న నిర్ణయాలు

**విజయవాడ,నవంబర్ 15( వెలుతురు):**
వైసీపీ అధినేత వైఎస్ జగన్ లో ఓటమి తర్వాత కూడా మార్పు కనిపించడం లేదు. జగన్ నేతలను కలుపుకుని వెళ్లడంలో పెద్దగా ఆసక్తి చూపడం లేదు. అధికారంలో ఉన్నప్పుడు ఎలా ఉన్నారో ఓటమి తర్వాత కూడా అలాగే ఉన్నారు. జగన్ ఎక్కువ సమయం ఒంటరిగా ఉండటానికే ఇష్టపడుతున్నారు. ఆయన ఏదీ నేతలతో పార్టీ విషయాలను ముందుగా పంచుకునే ఉద్దేశ్యం లేనట్లే కనిపిస్తుంది. అసలు వైసీపీకి ఒక పార్టీ కార్యవర్గం ఉందా? అన్న అనుమానం కూడా కలుగుతుంది. ఏ పార్టీలోనైనా నాయకుడు పార్టీ నేతలతో చర్చించి ఒక నిర్ణయం తీసుకుంటారు. ప్రాంతీయ పార్టీల్లోనూ పొలిట్ బ్యూరోలు వంటివి ఉంటాయి. జగన్ అనుకున్నది అనుకున్నట్లే జరగాల్సింది. జగన్ రెండు విషయాలను ఆయన సొంతంగా తీసుకున్న నిర్ణయాలను అమలు పర్చి మరొకసారి తాను ఇంతేనని నిరూపించుకున్నారు. పార్టీలో ఇది చర్చనీయాంశంగా మారింది. తలపండిన సీనియర్ నేతలు ఎందరో వైసీపీలో ఉన్నారు. రాజకీయాల్లో డక్కామొక్కీలు తిన్న నేతలు కూడా ఉన్నారు. వారందరినీ సంప్రదించి నిర్ణయాలు తీసుకునే సంప్రదాయం మాత్రం ఫ్యాన్ పార్టీలో లేదు. అదే అనేక మంది నేతలకు రాజకీయంగా ఇబ్బందిగా మారింది. పార్టీలో ఉండకపోవడానికి కూడా అదే ప్రధాన కారణంగా చూపుతున్నారు. ఏకపక్ష ధోరణితో వ్యవహరించడం జగన్ ఇంకా మానుకోవడం లేదు. జగన్ తీసుకున్న రెండు నిర్ణయాలు ఆయనలోని ఏకపక్ష వ్యవహారశైలికి అద్దం పట్టాయి. 1. ఎమ్మెల్సీ ఎన్నికల బరి నుంచి తప్పుకోవడం. 2. అసెంబ్లీ సమావేశాలను బహిష్కరించడం. తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలతో పాటు గుంటూరు, కృష్ణా జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలను వైసీపీ బహిష్కరించింది. ఎందుకు బహిష్కరించిందంటే తమ కార్యకర్తలను అక్రమంగా అరెస్ట్ చేసిందని చెప్పి తప్పుకుంది. కానీ గతంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచిన తర్వాతనే టీడీపీకి ఊపిరి వచ్చిందన్న విషయాన్ని వైసీ?పీ



అధినేత మర్చిపోయినట్లున్నారు. ఎన్నికకు జగన్ సిద్ధంగా లేరన్న సంకేతాలు ఈ నిర్ణయంతో ఇచ్చినట్లయింది.అసెంబ్లీ ఎన్నికల్లో దారుణ పరాజయం ఎదుర్కొంది వైసిపి. దాని నుంచి గుణపాఠాలు నేర్చుకోవడం లేదు. ఇంకా జగన్ తప్పుడు అడుగులు వేస్తూనే ఉన్నారు. తాజాగా అటువంటి రెండు నిర్ణయాలు తీసుకున్నారు. పార్టీ శ్రేణుల్లో ఒక రకమైన ఆందోళన కనిపిస్తోంది వైసీపీ ఆవిర్భావం నుంచి ఎన్నడూ లేనంత క్లిష్ట పరిస్థితులను ఆ పార్టీ ఎదుర్కొంటోంది.2014లో అధికారంలోకి రాకపోయినా బలమైన పార్టీగా పునాదులు వేసుకుంది వైసిపి. ఆ పార్టీ నుంచి 23 మంది

టిడిపిలోకి ఫిరాయించినా లెక్క చేయలేదు.వెన్ను చూపలేదు.అదే దూకుడుతో ముందుకు సాగింది.అధికార పక్షం పై ఫైట్ చేసింది.అంతులేని విశ్వాసంతో 2019 ఎన్నికల్లో రెండోసారి పోటీ చేసి అధికారాన్ని అందుకుంది. కానీ 2024 ఎన్నికల్లో అధికారాన్ని పదిల పరుచుకోవాలని చూసింది. కానీ నిరాశ ఎదురయింది. దారుణ ఓటమిని మూటగట్టుకుంది.అయితే గత అనుభవాల దృష్ట్యా పోరాట బాట పట్టాల్సిన జగన్.. తీసుకుంటున్న నిర్ణయాలు మాత్రం పార్టీ శ్రేణులకు మింగుడు పడటం లేదు.రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను బహిష్కరించారు జగన్.అంతటితో ఆగకుండా శాసనసభ సమావేశాలకు హాజరు కాకూడదని నిర్ణయం తీసుకున్నారు.దీనిపై పార్టీ శ్రేణుల్లో భిన్న స్వరాలు వినిపిస్తున్నాయి.ప్రజలకు తప్పుడు సంకేతాలు వెళ్తున్నాయని ఆందోళన చెందుతున్నాయి.అధినేత తీరు మారకపోతే కష్టమని పెదవి విరుస్తున్నాయ ఇక మరో నిర్ణయం అసెంబ్లీ సమావేశాలకు దూరంగా ఉండటం. పదకొండు మంది సభ్యులున్నప్పటికీ వారితో మాట్లాడి, చర్చించి నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. 2024 శాసనసభ ఎన్నికల్లో పదకొండు మంది మాత్రమే గెలిచారు. అయినా గెలిచిన వారి అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంది. వారితో ఏమాత్రం సంప్రదించకుండా ఒక ప్రెస్ మీట్ పెట్టి తాము అసెంబ్లీ సమావేశాలకు దూరంగా ఉన్నామని ప్రకటించడం పార్టీలో చర్చనీయాంశమైంది. జగన్ ఎస్కేప్ అవుతున్నారని.. శాసనసభలో గత అనుభవాల దృష్ట్యా తనకు అవమానాలు ఎదురవుతాయని భావిస్తున్నారని.. అందుకే బహిష్కరిస్తున్నారని అధికార పార్టీ అనుకూల మీడియా ప్రచారం చేస్తోంది. ప్రజల్లోకి సైతం అది బలంగా వెళ్తోంది. వైసీపీ శ్రేణుల్లో ఆందోళనకు అదే కారణం అవుతోంది. అధినేత తీరుపై సొంత పార్టీలోనే ఆగ్రహం వ్యక్తం అవుతోంది.సిట్టింగ్ వైసీపీ ఎమ్మెల్యేలలో కూడా ఈ నిర్ణయం కొంత అసంతృప్తికి దారి తీసేలా ఉంది. కానీ జగన్ మాత్రం అధికారంలో ఉన్న తరహాలోనే వ్యవహరిస్తున్నారన్న కామెంట్స్ వినపడుతున్నాయి.

# మూడు నెలల ముందే నుంచి ఎన్నికల హడావిడి

**అదిలాబాద్, నవంబర్ 15( వెలుతురు):**
తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాల పదవీకాలం మార్చి 29తో ముగియనుంది. నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, మెదక్ పట్టభద్రుల నియోజకవర్గంలో నుంచి ఎమ్మెల్సీగా ఎంపికైన కాంగ్రెస్ సీనియర్ నేత టి జీవన్ రెడ్డి పదవీకాలం పూర్తి కానుంది. ఆ స్థానంలో కొత్తవారిని ఎన్నుకునేందుకు వీలుగా ఎన్నికలు నిర్వహించనుంది. ఎన్నికల కసరత్తును ఎలక్షన్ కమిషన్ ఇప్పటికే ప్రారంభించింది. ఓటర్ల జాబితా కోసం ఎన్నికల సంఘం షెడ్యూలు ప్రకటించింది. డిసెంబర్ 12న ఓటర్ల తుది జాబితా ప్రచురించనున్నారు.నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, మెదక్ ఎమ్మెల్సీ నియోజకవర్గాలలో ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉన్న జీవన్ రెడ్డి 2025 మార్చి నెలలో ఎమ్మెల్సీ పదవి కాలం ముగుస్తున్న నేపథ్యంలో ఇప్పటినుంచే తమ ప్రచారాలు ప్రారంభించారు. అయితే ఈసారి జరగబోయే పట్టభద్రుల ఎన్నికలు గతంలో కంటే అధిక పోటీ ఇచ్చేందుకు అన్ని రంగాల వారు సిద్ధమవుతున్నారు. ముందస్తు కసరత్తు ప్రారంభించారు.
ప్రముఖ వ్యాపారవేత్త ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వుట్కూరి నరేందర్ రెడ్డి, ప్రొఫెసర్ ప్రసన్న హరికృష్ణ, ప్రముఖ వైద్యుడు మాజీ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బి.ఎన్.రావు, కరీంనగర్ మాజీ మేయర్ సివిల్ సప్లై చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్, డాక్టర్ చంద్రశేఖర్, కిసాన్ మోర్చా జాతీయ అధ్యక్షుడు కొలసాని సుగుణాకర్ రావు, ట్రస్మ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి శేఖర్ రావు పట్టభద్రుల ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆసక్తికరంగా ఉన్నట్టు తెలుస్తుంది. అయితే రాబోయే పట్టభద్రుల ఎన్నికల్లో ఈసారి గట్టి పోటీ ఇచ్చేందుకు ఎవరికి వారు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే ప్రచారాలను ప్రారంభించారు.ప్రధాన పార్టీల విషయాలకు వస్తే బిఆర్ఎస్ పార్టీ నుంచి మాజీ సివిల్ సప్లై చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ బీజేపీ నుంచి జాతీయ కిసాన్ మోర్చా అధ్యక్షుడు సుగుణాకర్‌రావుకు ఛాన్స్ ఉందని తెలుస్తోంది. పార్టీ నుంచి కూడా వారికి గ్రీన్ సిగ్నల్ వచ్చిందని అంటున్నారు. కాంగ్రెస్‌లో మాత్రం ఇంకా స్పష్టత రాలేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సన్నిహితుడైన ప్రొఫెసర్ ప్రసన్న హరి కిషోర్‌కి లేక సొంత సామాజిక వర్గానికి చెందిన ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డికి కాంగ్రెస్ టికెట్ ఇస్తుందా? లేదా ఇంకా వేరే వాళ్లకు ఛాన్స్ ఇస్తారా అన్నది ప్రస్తుతానికి ప్రశ్నార్థకం. అయితే జరగబోయే పట్టభద్రుల ఎన్నికల్లో ఇద్దరు బిసి సామాజిక వర్గానికి చెందిన వారు మరో ఇద్దరు ఓసి సామాజిక వర్గానికి చెందినవారు పోటీల్లో నిలవడం ఆసక్తికరంగా మారింది.గతంలో పట్టబదుల పక్షాన నాయకులు పోరాడిన న్యాయం జరగలేదని ఒక అసంతృప్తి పట్టభద్రుల్లో నెలకొంది. అయితే ఈసారి అలా కాకుండా పట్టభద్రుల పక్షాన ఉండి తమ సమస్యలపై పోరాడే వాళ్లను ఎన్నుకోవాలని పట్టభద్రులు ఆలోచిస్తున్నారు. కానీ ఈసారి



జరగబోయే పట్టభద్రుల ఎన్నికల్లో ఓటర్లకు పెద్ద చిక్కు వచ్చి పడింది. ఎవరికి ఓటు వేయాలి అనే ఒక ప్రశ్న ఓటర్లలో చిన్న ఆందోళన తీసుకువచ్చింది.ప్రముఖ అపరవేత్త ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత ఉత్కూరి నరేందర్ రెడ్డికి ఓటు వేయాల లేక మాజీ ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ బి.ఎన్.రావుకు గెలిపిద్దామా లేక బీసీ సామాజిక వర్గానికి చెందిన ప్రొఫెసర్ ప్రసన్న హరికృష్ణను ఎన్నుకుందామా అనే అనే సందిగ్ధంలో ఓటర్లు ఉన్నట్లు తెలుస్తుంది.ఆల్ఫోర్స్ విద్య సంస్థల అధినేత నరేందర్ రెడ్డికి కొంతవరకు వ్యతిరేకత ఉన్నట్టు తెలుస్తుంది. ఇక మాజీ ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ బి.ఎన్.రావు తన సామాజిక సేవ భావంతో ప్రజల మన్ననలు పొందేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ప్రొఫెసర్‌గా అనుభవం కలిగిన ప్రసన్న హరికృష్ణ విద్యార్థుల్లో మంచి పేరున్న వ్యక్తిగా తెలుస్తుంది. బిఆర్ఎస్ పార్టీ నాయకుడు సర్దార్ రవీందర్ సింగ్ న్యాయవాదిగా అనుభవంతోపాటు కరీంనగర్ మేయర్‌గా అనుభవం కలిగిన వారు.వైద్యరంగంలో రాణిస్తున్న డాక్టర్ బి.ఎన్.రావు, న్యాయవాదిగా అనుభవం కలిగిన సర్దార్ రవీందర్ సింగ్, విద్యారంగంలో అనుభవం కలిగిన ప్రొఫెసర్ ప్రసన్న హరి కిషోర్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి ప్రచారాలు జోరుగా చేస్తున్నారు. వీరిలో ఎవరికి టికెట్ వస్తుంది పట్టభద్రుడి అభిమానాన్ని ఎవరు గెలుచుకుంటారనేది మాత్రం ఆసక్తిగా మారింది.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com